నవతెలంగాణ
1
వరంగల్-ములుగు
బుధవారం ఆగస్టు 21, 2024 www.navatelangana.com

సఖి వన్ స్టాప్ కేంద్రాల సేవలపై..

మహిళలకు అవగాహన కల్పించాలి

జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా

నవతెలంగాణ-వరంగల్

సఖి వన్ స్టాప్ కేంద్రాల ద్వారా అందించే సేవలపై విస్తతంగా మహిళలకు అవగాహన కల్పించా లని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారదా అన్నారు. జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న సఖి, వన్‌స్టాప్ సెంటర్ నిర్వహణపై మంగళవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, జిల్లా సంక్షేమ అధికారి హైమవతితో కలిసి సఖి సెంటర్ సిబ్బందితో జిల్లా కలెక్టరేట్ కలెక్టర్ వీడియో



కాన్ఫరెన్స్ హాల్ నుంచి సమీక్షించారు. ఈ సందర్భంగా సఖి సెంటర్ ద్వారా బాధిత మహిళలకు, పిల్లలకు అందుతున్న సేవలు, మహిళలు హింసకు గురవుతున్నారనే అంశాలపై చర్చించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో మహిళలు, బాలికలు ఎదుర్కొంటున్న వివిధ వేధింపులు, హింసల నుంచి రక్షణ కల్పించడానికి వారికి అవసరమైన అన్ని రకాల సహాయాన్ని సఖివన్ స్టాప్ సెంటర్ ద్వారా అందించాలన్నారు. సామాజిక మాధ్యమాల ద్వారా సఖి కేంద్రం ద్వారా అందిస్తున్న సేవలకు ప్రచారం కల్పించి, ప్రతి మహిళకు సఖి కేంద్రం పట్ల అవగాహన కలిగే విధంగా కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు. సఖివన్ స్టాప్ కేంద్రం ద్వారా బాధిత మహిళకు తక్షణ సహాయంగా కౌన్సిలింగ్, వైద్య సహాయం, తాత్కాలిక వసతి, న్యాయ సహాయం, పోలీస్ సహాయం అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. వద్ధాప్యం మహిళలపై ప్రత్యేక శ్రద్ధ వహించాల్సి అవసరం ఉందని, వారు కుటుంబం నుండి ఎలాంటి హింసకి గురికాకుండా ఉండేలా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సఖి సెంటర్ అడ్మిని స్ట్రేటర్ వల్లే శ్రీలత, అడ్వకేట్ శోభారాణి, అపర్ణ, రజిత, సునీత, తిరుమల, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

నగరవాసులు ఎల్ఆర్ఎస్ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి

నగర మేయర్ గుండు సుధారాణి

నవతెలంగాణ-వరంగల్

ఎల్ఆర్ఎస్ (ల్యాండ్ రెగ్యులేషన్ స్కీమ్) అవకాశాన్ని నగరవాసులు సద్వినియోగం చేసుకోవాలని నగర మేయర్ గుండు సుధారాణి కోరారు. మంగళవారం ప్రధాన కార్యాలయంలో టౌన్ ప్లానింగ్ అధికారులతో జరిగిన సమావేశంలో మేయర్ పాల్గొని సమర్థవంతంగా నిర్వహించేందుకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ 26 ఆగస్టు 2020లోగా రిజిస్టర్ అయి ఎల్ఆర్ఎస్ కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న వారికే ఈ



పథకం వర్తిస్తుందని, కట్ ఆఫ్ డేట్ 26 ఆగస్టు 2020 తర్వాత అనధికార లేఅవుట్‌లకు, ప్లాట్‌లకు ప్రభుత్వ ఉత్త ర్వులలో ఎలాంటి వెసులుబాటు కల్పించబడలేదన్నారు. క్రమబద్దీకరణ పరిగణలోకి తీసుకోవడం జరగదని, ఈ విషయాన్ని నగరవాసులు గమనించాలని మేయర్ అన్నారు. 26.ఆగష్టు 2020 కంటే ముందు రిజిస్ట్రేషన్ చేసుకొని ఎల్ ఆర్ ఎస్ ఆన్లైన్లో దరకాస్తూ చేసుకొన్న డాకుమెంట్స్ దరఖాస్తుల స్క్రుటీని ప్రక్రియ జరుగుతున్నదని, అసంపూర్తిగా దరకాస్తు చేసుకొన్నవారు సంబంధిత ధ్రువ పత్రాలు, లింక్ డాకుమెంట్స్ పూర్తి స్థాయిలో సమర్పించుటకు అవకాశం కల్పించడం జరిగిందన్నారు. గ్రేటర్ వరంగల్ నగర పరిధిలో 85వేలకు పైగా ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిష్కారానికి, క్షేత్రస్థాయిలో పరిశీలనకు 12బందాలను బందానికి ముగ్గురు చొప్పున నియమించడం జరిగిందని తెలిపారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల స్క్రూటీని కట్టుదిట్టంగా సకాలంలో పూర్తి చేయాలని అన్నారు. అనుమానాల నివత్తి కోసం బల్దియా ప్రధాన కార్యాలయంలో హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేయడం జరుగుతుందని మేయర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి సిపి రవీంద్ర రేడెకర్, డిప్యూటీ కమిషనర్లు కష్ణా రెడ్డి, రవీందర్, లీగల్ ఆఫీసర్ శ్రీనివాస్, ఎసిపి శ్రీనివాస్ రెడ్డి, ఖాళీలుద్దీన్, ఇంచార్జి ఏసీపీ లు ఈర్షద్, రజిత పాల్గొన్నారు.

విద్యుత్ భవన్ ముందు సీఎం, డిప్యూటీ సీఎం ఫ్లెక్సీకి క్షీరాభిషేకం

నవతెంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

ఏడేండ్ల నుండి పెండింగ్‌లో వున్న పదోన్నతులను ఉద్యోగులకు కల్పించినందుకు మంగళవారం టిజాక్ ఆధ్వర్యంలో హన్మకొండలోని విద్యుత్ భవన్ ముందు విద్యుత్ ఉద్యోగులు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి, విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్క ఛాయా చిత్రాలకు క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా టిజి ఎన్పీ డిసిఎల్ సిఎండి కర్నాటి వరుణ్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా టి జాక్ ఉద్యోగల




సంఘాల నేతలు మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క ఏడేండ్ల నుండి పెండింగ్‌లో వున్న విద్యుత్ ఉద్యోగుల పదోన్నతులను పరిష్కరించడం సంతోషదాయకమన్నారు. ఎన్పీడిసిఎల్ పరిధిలో వివిధ క్యాడర్లలో 2,318 పదోన్నతులు కల్పించడం జరిగిందన్నారు. 2,318 పదోన్నతులు పొందిన వారు, వారి కుటుంబసభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఇదే ఉత్సాహంతో మరింత కష్టపడి పనిచేసి సంస్థ అభివృద్ధికి తోడ్పాటు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఇంజనీర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గంగుల మహేందర్‌రెడ్డి, ఉపాధ్యక్షులు ఎస్. మల్లికార్జున్, రాష్ట్ర అదనపు కార్యదర్శి కె. వెంకటేశ్వర్లు, వరంగల్ జిల్లా కార్యదర్శి ఎస్. చంద్రశేఖర్, టిఆర్‌వికెఎస్ డిస్కం సెక్రటరీ బండారు ప్రభాకర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు జి. నరేంద్రపాల్, వరంగల్ జిల్లా అధ్యక్షులు కె. రాజనరేందర్, వరంగల్ జిల్లా సెక్రటరీ ఎన్. రమేష్‌బాబు, భూపాలపల్లి సెక్రటరీ ఎ. హరిప్రసాద్, భూపాలపల్లి అధ్యక్షులు పి. కోటేశ్వర్, విఏఒఏటి డివిజన్ సెక్రటరీ సుదర్శన్‌రావు, ఫైనాన్స్ సెక్రటరీ బి. దేవేందర్, మహిళా కార్యదర్శి ఎం. సునీత, కార్యనిర్వాహక కార్యదర్శి రేష్మ, ముస్లిం మైనార్టీస్ అసోసియేషన్ ముంతాజ్ హుస్సేన్, యాకూబ్ పాషా తదితరులు పాల్గొన్నారు.

జిల్లా అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలి

సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు తక్కెళ్లపల్లి

నవతెలంగాణ కాశిబుగ్గ

వరంగల్ జిల్లా అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం శివనగర్‌లోని ఆ పార్టీ కార్యాలయంలో కందిక చెన్నకేశవులు అధ్యక్షతన జరిగిన సీపీఐ జిల్లా కమిటీ సమావేశానికి శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ప్రస్తుత రాజకీయ పరిస్థితులలో వామపక్షాలు బలోపేతం కావాల్సిన అవసర ముందన్నారు.



కుల, మతాల పేరుతో రాజకీయ లబ్ది పొందాలని చూసే పార్టీలకు కాలం చెల్లిందన్నారు. లౌకిక దేశమైన భారతదేశంలో ఎప్పటికైనా మత రాజకీయాలు అంతరించిపోకతప్పదని హెచ్చరించారు. పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీని మెజార్టీ ప్రజలు వ్యతిరేకించారని, అయినా మోడీ వైఖరిలో మార్పు రాలేదన్నారు. కమ్యూనిస్టు శక్తులతోనే ప్రజాస్వామ్య రాజ్యాంగ రక్షణ సాధ్యమ వుతుందన్నారు. రానున్న రోజులలో పార్టీ బలోపేతానికి సిపిఐ నాయకులు, ప్రజాసంఘాలు కృషి చేయాలని కోరారు. ఈనెల 22, 23, 24వ తేదీలలో హనుమకొండలోని హరిత కాకతీయ హోటల్ లో సిపిఐ రాష్ట్ర నిర్మాణ కౌన్సిల్ సమావేశాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి మేకల రవి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు పంజాల రమేష్ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.కె. భాష్మియా, నాయకులు పనాస ప్రసాద్ దండు లక్ష్మణ్, బుస్సా రవీందర్, గన్నారపు రమేష్, గుండె బద్రి, వీరగోని శంకరయ్య, మునీశ్వర్, సంఘీ ఎలేందర్, తాళ్లపల్లి రహేలా, జన్ను రవి, ఆరెల్లి రవి, జాన్‌పాల్ పాల్గొన్నారు.

వర్కర్స్ కమిటీ జిల్లా కోఆర్డినేటర్‌గా అభిలాష్

నవతెలంగాణ-కాశిబుగ్గ

నేషనల్ కాంగ్రెస్ వర్కర్స్ కమిటీ వరంగల్ జిల్లా కోఆర్డినేటర్‌గా గ్రేటర్ వరంగల్ 14వ డివిజన్ ఏనుమాముల ప్రాంతానికి చెందిన సౌరం అభిలాష్ నియమితులయ్యారు. ఈమేరకు మంగళవారం వర్కర్స్ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు సయ్యద్ షబ్బీర్ అలీ మదాని అభిలాష్‌కు నియామక ఉత్తర్వులు అందించారు.

పెండింగ్ వేతనాలు చెల్లించాలని విధుల బహిష్కరణ

నవతెలంగాణ-ఏటూరునాగారం (ఐటీడీఏ)

ఏటూరు నాగారం మేజర్ గ్రామపంచాయతీ సిబ్బంది పెండింగ్ వేతనాలు చెల్లించాలంటూ డిమాండ్ చేస్తూ మంగళవారం విధులను బహిష్కరించారు. గ్రామ పంచాయతీ కార్యాలయం ముందు బైఠాయించి గంట పాటు నిరసన వ్యక్తం చేశారు .సందర్భంగా సఫాయి కార్మికులు మాట్లాడుతూ ఐదు నెలలుగా జీతాలు ఇవ్వకపోగా పగలనక రాత్రనక మాతో పనులను చేయించు కుంటున్నారని అన్నారు. జీతాలు అడిగితే రేపు మాపు అంటూ కాలంఎల్ల తీస్తున్నారే తప్ప మా గురించి



కార్యదర్శిగానీ, స్పెషల్ ఆఫీసర్ గానీ పట్టించుకోవడం లేదన్నారు. జీతాలు రాక నానా అవస్థలు పడుతున్నామని ఆరోపించారు. తమకు జీతాలు చెల్లించేంతవరకు విధులు చేపట్టేది లేదని సిబ్బంది వెల్లడించారు.

ఆర్టీసి వరంగల్ రీజియన్‌లో రాఖీ ఆదాయం రూ.3.20కోట్లు

గత ఏడాది కంటే అదనంగా..

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

రాఖీ పండుగ సందర్భంగా వరంగల్ ఆర్టీసి రీజియన్‌కు రూ.3.20 కోట్ల ఆదాయం వచ్చినట్లు ఆర్టీసి ఆర్ఎం డి విజయభాను తెలిపారు. పండుగ సందర్భంగా ఈ నెల 19వ తేదీన రాఖీ పండుగ సందర్భంగా ఆర్టీసి బస్సులు మహిళలతో కిటకిటలా డాయి. గత ఏడాది రాఖీ పండుగనాడు రూ.2.57 కోట్ల ఆదాయం రాగా, ఈసారి ఆదాయం రూ.3.20 కోట్లకు పెరిగింది. పండుగ రోజు 4.23 లక్షల కిలోమీటర్ల మేరకు బస్సులు తిరిగాయి. గత ఏడాది 4.19 లక్షల కిలోమీటర్ల మేరకు బస్సులు తిరిగాయి. గత ఏడాది కిలోమీటర్‌కు రూ.61.43 ఆదాయం రాగా, ఈసారి రూ.75.72 మేరకు ఆదాయం వచ్చింది. ఆక్యుపెన్సీ రేషియా గత ఏడాది 98 శాతం కాగా, ఈ ఏడాది 119 శాతం రావడం గమనార్హం. రాఖీ పర్వదినం సందర్భంగా



వరంగల్ రీజియన్‌లో ఆర్టీసి బస్సులలో 5 లక్షల 58 వేల 244 మంది ప్రయాణించారు. ఇందులో 3 లక్షల 84 వేల 633 (69 శాతం) మహిళలు కాగా, 1 లక్షా 73 వేల 611 (31 శాతం) ఛార్జీలు చెల్లించిన ప్రయాణీకులు ఆర్టీసి బస్సులలో ప్రయాణించినట్లు అధికారులు తెలిపారు.

డిపో	ఆదాయం (లక్షల్లో)	ఇపికె (రూ.)	ఓఆర్
హన్మకొండ	38.55	72.52	105
జనగామ	38.40	74.52	128
వరంగల్ 1	50.96	71.67	100
వరంగల్ 2	42.23	69.71	110
మహబూబాబాద్	20.00	75.94	133
నర్సంపేట	3.49	74.04	122
పరకాల	26.53	82.11	136
తొర్రూరు	38.86	86.53	142
భూపాలపల్లి	33.12	81.69	131

ఉద్యోగాలు ఇప్పిస్తామని మోసగించిన నిందితులు అరెస్టు..

రూ.7.35లక్షలు నగదు స్వాధీనం..

నవతెలంగాణ-నర్సంపేట

మెడికల్ కాలేజీలో అవుట్సోర్సింగ్ ఉద్యోగాలు ఇప్పిస్తామని మోసగించిన ముగ్గురు నిందితులను అరెస్టు పోలీసులు అరెస్టు చేశారు. మంగళవారం పోలీసు స్టేషన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఏసిపీ వీ.కిరణ్ కుమార్ మాట్లాడుతూ నవోదయ ఏజెన్సీ నిర్వాహకులు పిండి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని విచారణ చేపట్టామని తెలిపారు. పరకాల పట్టణానికి చెందిన పోరండ్ల శివ అలియాస్ శివశంకర్, నర్సంపేట మండలం ఇప్పల్‌తండాకు చెందిన దరావత్ శరత్, సంగెం మండలం గవిచర్ల గ్రామానికి చెందిన శ్రీసాయి కోస్టల్ మాన్ పవర్ సప్లయర్ ఏజెన్సీ



నిర్వాహకులు ఖాజా మొహియుద్దీన్, దేశాయిపేటకు అక్కనపెల్లి కవిత అనే నలుగురు నవోదయ ఏజెన్సీ పేరు మీద డబ్బులు వసూలు చేస్తూ ఉద్యోగాలు ఇప్పిస్తామని డబ్బులు బాగా వసూలు చేస్తున్నారని వారికి తెలియగా, ఈ నెల 16న న నాంచారి కుమారస్వామి అనే వ్యక్తి ద్వారా ఉద్యోగం గురించి రూ.10వేలు తీసుకొని ముగ్గురు వ్యక్తులు పారి పోయినారన్నారు. నూతన గవర్నమెంట్ హాస్పిటల్ దగ్గర ఒక కారులో, ముగ్గురు అనుమానాస్పదంగా ఉన్నారని సమాచారం రాగా మంగళవారం సాయంత్రం 4గంటల ప్రాంతాన అదుపులోకి తీసుకొని వారి దగ్గరి నుండి రూ.7.35లక్షలు నగదు, సెల్‌ఫోన్లు వస్తువులు స్వాధీనపరుచున్నట్లు తెలిపారు. వీరితో పాటు దాదాపు 17మంది వద్ద వసూలు చేసినట్లు చెప్పారు. ముగ్గురిని అరెస్టు చేశామని, అకినెపెల్లి కవిత పారారులో ఉన్నట్లు తెలిపారు. కేవలం నాలుగు రోజుల్లోనే కేసును చేదించి నిందితులను అరెస్ట్ చేసిన నర్సంపేట ఇన్స్పెక్టర్ డీ.రమణ మూర్తి, సిబ్బంది బాబు, వీ.రాఘవులు, పీసీ రవీ, కష్ణ, తానేషా, మాన్ సింగ్ లను ఏసీపీ అబినందిచారు.

లక్నవరంలో పర్యాటకుల సౌకర్యాలు ఏర్పాటుకు కృషి

పర్యాటక సాంస్కతిగా ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు

నవతెలంగాణ-ములుగు/ గోవిందరావుపేట

గోవిందరావుపేట మండలం బస్సాపూర్ గ్రామంలోని లక్నవరం చెరువును రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కతిక శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, నీటి సరఫరా శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్కతో కలసి మంగళవారం సందర్శించి, బోటింగ్ చేశారు. లక్నవరం ఐర్లాండ్ లోని ఉడెన్ కారేజీలను పరిశీలించారు. పర్యాటకుల వసతుల గురించి అధికారులు మంత్రికి వివరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పర్యాటకులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పనకు



చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో పర్యాటక శాఖ అభివద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, పర్యాటక శాఖ అభివద్ధి సంస్థ ఎండీ ప్రకాష్ రెడ్డి, జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్., ఎస్పి షభరిష్, డి ఎఫ్ ఓ రాహూల్ కిషన్ జాదవ్, ఆర్డీఓ కే. సత్య పాల్ రెడ్డి, కేంద్ర, రాష్ట్ర పురావస్తు శాఖ అధికారులు, అధికారులు పాల్గొన్నారు.

రామలింగేశ్వరస్వామికి మంత్రుల ప్రత్యేక పూజలు

వెంకటపూర్ మండలం పాలంపేట గ్రామంలోని రామప్ప దేవాలయాన్ని మంగళవారం మంత్రులు జూపల్లి కృష్ణారావు, సీతక్క సందర్శించి రామలింగేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు చేశారు. ముందుగా ఆలయ అర్చకులు మంత్రులకు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అర్చకులు వేద ఆశీర్వచనం చేశారు. ఆలయ అధికారులు తీర్థ ప్రసా దాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పర్యాటక శాఖ అభివద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, భూపాలపల్లి, వర్ధన్నపేట, ఎమ్మెల్యేలు సత్యనారాయణరావు, నాగరాజు, పర్యాటక శాఖ అభివద్ధి సంస్థ ఎండీ ప్రకాష్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, ఎస్పి షభరిష్, డీఎఫ్ఓ రాహూల్ కిషన్ జాదవ్, ఆర్డీఓ కే. సత్య పాల్ రెడ్డి, కేంద్ర, రాష్ట్ర పురావస్తు శాఖ అధికారులు, జిల్లా, మండల అధికారులు పాల్గొన్నారు.

వరంగల్ జిల్లాలో రుణమాఫీలో..

59వేల640 మంది రైతులకు లబ్ది

సాంకేతిక సమస్యలతో ఆందోళన

హెల్ప్ డెస్క్‌లతో సమస్యల గుర్తింపు

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

వరంగల్ జిల్లాలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రుణమాఫీ పథకంతో మూడు విడతల్లో 59 వేల 640 మంది రైతులకు రూ.474.75 కోట్ల లబ్ది జరిగింది. తొలి దశలో రూ.1లక్ష లోపు రుణమాఫీతో 27,900 మంది రైతులకు రూ.151.47 కోట్ల లబ్ది జరగ్గా, రెండో విడతలో రూ.1.50 లక్షలలోపు రుణ మాఫీతో 19,675మంది రైతులకు రూ.175.84 కోట్ల రుణమాఫీ జరిగింది. మూడో విడతలో 12,063 మంది రైతులకు రూ.147.43 కోట్ల రుణమాఫీ జరిగింది. అర్హులైనప్పటికీ రుణమాఫీ వర్తించకపోవడం పట్ల రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్‌లతో కొంత మేరకు సాంకేతిక లోపాలను గుర్తిస్తున్నారు. ఇదే క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన రైతులు ఎవరికైతే రుణమాఫీ వర్తించలేదో వారికి నిర్ణీత నమూనా రూపొందించిన అర్జీ పత్రాల్లో వారి వివరాలను సేకరించి రుణమాఫీ వర్తింపచేసే ప్రయత్నం జరుగుతుంది. దీంతో క్రమక్రమంగా ముందు ప్రకటించిన సంఖ్యకనుగుణంగా రుణమాఫీలో సమస్యలు పరిష్కారమైన కొద్ది రైతుల సంఖ్య పెరుగుతూ వస్తుంది.

రుణమాఫీపై ఆందోళన

రుణమాఫీ పథకం వర్తించలేదన్న ఆందోళన పలువురు రైతుల్లో ఆందోళన వ్యక్తమవుతుంది. ఈ



క్రమంలో అర్హులైన రైతులను గుర్తించి సాంకేతిక సమస్యలను పరిష్కరించి అర్హులకు రుణమాఫీ వర్తింపచేయడానికి ప్రభుత్వం ప్రత్యేకంగా హెల్ప్ డెస్క్‌లను ఏర్పాటు చేసి రైతుల నుండి ప్రత్యేకంగా రూపొందించిన అర్జీలో వారి వివరాలను పొందుపరిచి స్వీకరిస్తుంది. ఈ సమస్యలను పరిష్కరించడానికి కొంత సమయం పట్టినా ఎట్టకేలకు రుణ మాఫీ వర్తింపచేయడానికి అధికారులు కృషి చేస్తున్నారు. వరంగల్ జిల్లాలో తొలి విడతలో 27,900 మంది రైతుల ఖాతాలకు రూ.151.47 కోట్లు విడుదల చేశారు. ఇందులో 27,322 మంది రైతులకు రూ.138.34 కోట్లు మాత్రమే వెళ్లాయి. మరో 570మంది రైతులకు రూ.3.12 కోట్ల నిధులు జమ కాలేదు. ఇందులో రైతులకు సంబంధించి బ్యాంకు ఖాతాల నెంబర్లు తప్పుపడడం, ఆధార్ నెంబర్‌లు తప్పుగా నమోదు చేయడం తదితర కారణాలతో రైతుల ఖాతాల్లో రుణమాఫీ నిధులు జమ కాలేదు. దీంతో రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రెండో విడతలో 19,675 మంది రైతుల ఖాతాల్లో రూ.175.84 కోట్లు వేశారు. ఇందులో 19,597 మంది రైతులకు రూ.175.05 కోట్లు మాత్రమే జమయ్యాయి. మరో 85 మంది రైతులకు రూ.79 లక్షలు జమ కాలేదు. ఈ నిధులు జమ కాకపోవడంపై అధికారులు అర్హులైన రైతులను గుర్తించి సాంకేతిక సమస్యలను పరిష్కరించి రుణమాఫీ వర్తింపచేయడానికి కసరత్తు చేస్తున్నారు.

హెల్ప్ డెస్క్‌లతో సమస్యల గుర్తింపు

గత మూడు, నాలుగు రోజులుగా జిల్లాలో రుణమాఫీపై ఆందోళన వ్యక్తం చేస్తున్న రైతుల సౌకర్యార్థం రాష్ట్ర ప్రభుత్వం ఒక నిర్ణీత నమూన అర్జీ పత్రాన్ని విడుదల చేసింది. ఈ నమూన అర్జీ పత్రాన్ని పూరించి వ్యవసాయ శాఖాధికారులకు అర్హులైన రైతులు సమర్పిస్తున్నారు. సాధ్యమైనంత మేరకు అర్హులైన రైతులకు రుణ మాఫీ వర్తింపచేయాలని జిల్లా కలెక్టర్లు ఆయా జిల్లాల్లో సమావేశాలను ఏర్పాటు చేసి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. నిత్యం ఈ కార్యక్రమం కొనసాగుతుంది. పరిష్కారం లభిస్తుండడంతో లబ్దిపొందుతున్న రైతుల సంఖ్య సైతం పెరుగుతున్నట్లు జిల్లా వ్యవసాయాధికారులు చెబుతున్నారు.

సమస్యలను పరిష్కరిస్తున్నాం : ఉషా దయాళ్, జిల్లా వ్యవసాయాధికారి, వరంగల్

రుణమాఫీకి సంబంధించిన సాంకేతిక సమస్యలను క్రమక్రమంగా పరిష్కరిస్తున్నాం. అర్హులైన రైతులు ఇచ్చిన అర్జీల పరిష్కారానికి మండల వ్యవసాయాధికారుల ఆధ్వర్యంలో విచారణ చేసి నివేదికను ఉన్నతాధికారులకు సమర్పిస్తున్నాం. తద్వారా క్రమక్రమంగా అర్జీలు పరిష్కారమవుతున్నాయి.

ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ

నవతెలంగాణ-ములుగు

కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడు కుంటామని మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోవింద్ నాయక్ అన్నారు. మంగళవారం వెంకటాపూర్ మండల అడవి రంగాపూర్ గ్రామానికి చెందిన బాధిత కుటుంబాలకు బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు లింగాల రమణారెడ్డి ఆధ్వర్యంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేశారు. గ్రామానికి



చెందిన ఎస్ శంకర్‌కు 12500,జి లింగయ్యకు 37, 500,లబ్దిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు మంజూరైనాయిన వాటిని గ్రామంలో వారి స్వగృహమునకు వెళ్లి అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ కార్యకర్తలను కంటికి రెప్పలాగా కాపాడుకుంటామని, ఏ ఒక్క కార్యకర్త బాధ పడకూడదని, పార్టీ ఎప్పటికీ అండగా ఉంటుందని తెలిపారు. రాబోయే రోజుల్లో బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు ఉడుగుల వెంకటేష్, సీనియర్ నాయకులు మాజీ మండల అధ్యక్షులు అర్జి నాయక్, అడవి రంగాపూర్ మాజీ ఉప సర్పంచ్ లు సామర్ల రాజ మౌళి, మేకల మహేందర్, పార్టీ నాయకులు బల్ల సమ్మయ్య, దాసు వెంకటస్వామి, తదితరులు లబ్దిదారులు పాల్గొన్నారు.

ఎండుతున్న పంటలకు సాగునీరు అందించాలి

లక్నవరం చెరువు ప్రధాన కాలువల షిల్ట్ తీయాలి

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకట్ రెడ్డి

నవతెలంగాణ-గోవిందరావుపేట

లక్నవరం చెరువు ప్రధాన కాలువలను పూడికతీత పనులను వెంటనే చేపట్టి ఎండుతున్న పంటలకు నీరందించాలని సీపీఐ(ఎం) ములుగు జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని లక్నవరం చెరువు ప్రధాన కాలువలను, నీరు లేక ఎండిపోతున్న పంటలను సీపీఐ(ఎం) మండల కార్యదర్శి తీగల ఆగిరెడ్డి ఆధ్వర్యంలో బృందం సభ్యులు పరిశీలించారు. ఈ సంద



ర్భంగా వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ మండలంలోని లక్నవరం చెరువు కింద ప్రధాన కాలువలు నర్సింహుల, రంగాపూర్, శ్రీరామ్ పతి, కోట కాలువ షిల్ట్ తీయకపోవడం వల్ల చెరువులో నీళ్లు ఉండి పంటలు ఎండిపోయే పరిస్థితి ఏర్పడిందన్నరు. లక్నవరం చెరువు కింద 8700ఎకరాలు అధికంగా సాగవుతుండగా అనధికారికంగా మరో రెండు వేల ఎకరాలు సాగుతున్నది, గత ప్రభుత్వంలో పదేళ్లలో కాలువలు ఏనాడు ప్రభుత్వం పట్టించుకోలేదని, రైతులే ఎకరాకు రూ.200 నుండి వెయ్యి రూపాయల వరకు జమ వేసుకొని కాలువలు బాగు చేసుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ప్రభుత్వం కూడా కాలువల అభివృద్ధికి నిధులు కేటాయించకుండా పట్టించుకోవడంలేదని వాపోయారు. వెంటనే మంత్రి జోక్యం చేసుకుని పంట కాల్వలను అభివృద్ధి చేయించాలని డిమాండ్ చేశారు. అధికారుల అనాలోచితిన నిర్ణయం వల్ల పంట పొలాలు దెబ్బ తింటున్నాయని, వెంటనే అధికారులు పొలాలు పరిశీలించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే కాలువలు షిల్ట్ తీసి నిర్వహించాలని డిమాండ్ చేశారు. లేని యెడల రైతులను సమీకరించి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు పొదిలి చిట్టిబాబు, జిల్లా కమిటీ సభ్యులు తీగల ఆదిరెడ్డి, గొంది రాజేష్ మండల కమిటీ సభ్యులు కడారి నాగరాజు, సోమ మల్లారెడ్డి, కొట్టే కృష్ణారావు, సప్పిడి ఆదిరెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ ఇతరులు పాల్గొన్నారు.

సీతక్క ఫౌండేషన్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం

ప్రజాసేవలో భాగస్వామిని అవుతా : సూర్య

నవతెలంగాణ-మంగపేట

మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద మంగళవారం సీతక్క ఫౌండేషన్ సీతక్క ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరానికి మంత్రి సీతక్క తనయుడు తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ సెక్రటరీ దనసరి సూర్య ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించాడు. ఈ వైద్య శిబిరంలో ఫాదర్ కొలంబో ఇన్స్టిట్యూట్ ఆఫ్



మెడికల్ సైన్సెస్, మెడికల్ జనరల్ హాస్పిటల్ డైరెక్టర్ చిన్నప్పరెడ్డి ఆధ్వర్యంలో వైద్య బందం అందిస్తున్న సేవలను సూర్య పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన తల్లి సీతక్కలాగే ప్రజాసేవలో తాను కూడా భాగస్వామ్యం అవుతానని అన్నారు. ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లి ఖర్చుల పాలయ్యే పేదల ఇబ్బందులను తొలగించేందుకు సీతక్క ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు వెల్లడించాడు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు ఈ ప్రాంత ప్రజలకు సీతక్క ఫౌండేషన్ ద్వారా అందించనున్నట్లు తెలిపారు. మంగళవారం నిర్వహించిన ఈ వైద్య శిబిరంలో మంగపేట కమలాపురం బోరు నరసాపురం కొత్తపేట కోమటిపల్లి గ్రామాల నుండి హాజరైన సుమారు 800 మంది ప్రజలకు డెంగ్యూ మలేరియా టైఫాయిడ్ లివర్ గుండె కిడ్నీ వ్యాధులకు సంబంధించిన పరీక్షలను ఉచితంగా చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై టివిఆర్ సూరి కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు మహిళా జయరాం రెడ్డి జిల్లా ప్రచార కమిటీ చైర్మన్ పూజారి సురేందర్ బాబు యూత్ కాంగ్రెస్ అధ్యక్ష అభ్యర్థి ఇస్సర్ ఖాన్ ఖాన్ నాయకులు హిదాయతుల్లా, పగిడిపల్లి వెంకటేశ్వర్లు, ముత్తినేని ఆదినారాయణ, అయ్యోరి యానయ్య, చాల మల్లయ్య, కారుపోతుల నరసయ్య గౌడ్, మురుకుట్ల నరేందర్, కర్రీ నాగేంద్రబాబు పాల్గొన్నారు.

హర్షిని విద్యాలయాన్ని సీజ్ చేయాలి

ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి హర్ష

నవతెలంగాణ-వాజేడు

హర్షిని విద్యాలయం ప్రైవేట్ పాఠశాలలో కనీసం వసతులు లేక విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే ఆ పాఠశాలను సీజ్ చేయాలని ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి గుగ్గిళ్ల హర్ష డిమాండ్ చేశారు. మండలంలోని చెరుకూరు గ్రామంలో గల హర్షిని ప్రైవేట్ పాఠశాలను ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల గ్రౌండ్లో నీరు నిల్వ



ఉండటం వలన విద్యార్థులు కింద పడే అవకాశాలు ఉన్నాయన్నారు, పాఠశాలలో బాత్రూంలో, ఫ్యాన్లు లేవు,కాంపౌండ్ వాల్ లేక ప్రైవేట్ పాఠశాలల్లోకి విష పురుగులు వచ్చే అవకాశం ఉందన్నారు. రేకుల షెడ్డు ఉండటం వలన వర్షాలకు, గాలి దుమారాలకు రేకులు ఏ సమయంలో పడిపోతాయో అని ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాలలో విద్యను బోధించే ఉపాధ్యాయులు సరైన అర్హత లేదని వెంటనే పాఠశాలను సీజ్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనియెడల ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు సాయి, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యేను కలిసిన బీజేపీ నాయకులు

నవతెలంగాణ-పర్వతగిరి

పర్వతగిరి మండలంలోని వడ్ల కొండ గ్రామానికి చెందిన పట్టాపురం ఏకాంతం వరంగల్ జిల్లా బీజేపీఉపాధ్యక్షులుగా నియమితులైన సందర్భంగా మంగళవారం వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్‌ను మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

అసత్య ఆరోపణలు చేస్తున్న ప్రతిపక్షాలు

బీసీ సంక్షేమం, రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్



నవతెలంగాణ-భీమదేవరపల్లి

బీఆర్ఎస్ బిజెపి నాయకులు కూడగట్టుకొని కాంగ్రెస్ ప్రభుత్వం పై నిందలు వేస్తున్నారని బీసీ సంక్షేమం, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. మండలంలోని కొత్తకొండ వీరభద్ర స్వామి దేవాలయంలో మంత్రి మంగళవారం పూజలు చేశారు అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఏకకాలంలో రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేసి నిరూపించిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమేనని అన్నారు గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో రుణమాఫీ ఎన్నిదఫాలుగా చేసిందో రైతులకు తెలుసు అని అన్నారు గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో చాలా మంది రైతులు రుణమాఫీకాక బాధపడ్డారని తెలిపారు 49 లక్షల రైతులకు గాను 70శాతం రుణమాఫీ అందిందని తెలిపారు రుణమాఫీ కాని వారు ఆందోళన చెందవద్దని మంత్రి తెలిపారు సంబంధిత వ్యవసాయ అధికారులను సంప్రదించి సరైన పత్రాలు ఇవ్వాలని సూచించారు బి ఆర్ ఎస్ నాయకులు కేటీఆర్, హరీష్‌రావులు అబద్ధాలు మాట్లాడుతూ ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. కేంద్రమంత్రి బండి సంజయ్ బిజెపి ప్రభుత్వం ఎన్నిసార్లు రైతులకు రుణమాఫీ చేసిందో చెప్పాలని డిమాండ్ చేశారు. 2018 డిసెంబర్ 12 నుండి 2023 డిసెంబర్ 9వ తేదీ వరకు రైతులు తీసుకున్న రుణాల పైననే రుణమాఫీ వర్తించినట్లు వివరించారు. రుణాలు తీసుకొని రైతులను కూడా చేర్చి రుణమాఫీ రావడం లేదంటూ బీఆర్ఎస్, బీజేపీ నాయకులు ఆరోపణలు చేయడం వారి అవివేకానికి నిదర్శనమని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల శాఖ అధ్యక్షులు చిట్టంపల్లి ఐలయ్య మాజీ ఎంపీపీ అశోక్, ముఖర్జీ, సీనియర్ నాయకులు కొలుగూరి రాజు, ఆదరి రవీందర్, పిడిశెట్టి కనకయ్య, కంకల సమ్మయ్య, డబ్బాశంకర్ పాల్గొన్నారు.

26 నుంచి కృష్ణాష్టమి వేడుకలు



నవతెలంగాణ-ఎల్కతుర్తి

మండలంలోని వల్లభాపూర్ లో ఈ నెల26 నుంచి 27 వరకు శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసినట్లు ప్రబోధా సేవా సమితి ఇందు జ్ఞాన వేదిక ఎల్కతుర్తి కమిటీ అధ్యక్షులు సదానిరంజన్ సిద్ధాంతి తెలిపారు. ఈ మేరకు మంగళవారం రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలసి ఆహ్వానం పత్రిక కరపత్రం అందించారు. వల్బాపూర్ పశుపతినాథ్ స్వామి దేవస్థానంలో శ్రీకృష్ణుని ప్రతిమ నెలకొల్పి 27న పురవీధులనుండి పల్లకి సేవలో అంగరంగ వైభవంగా వేడుకలను ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు. మండల కేంద్రంతో పాటు శ్రీ కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించుచున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ ఈ ఉత్సవాల్లో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సదానిరంజన్ సిద్ధాంతి, శివ, నారాయణ సింగ్, వెంకట్, రాకేష్, సుమన్, సాకేత్, కీర్తన్, క్షేత్రజ్ఞ, రాణి, రేవతి, కల్పన, కళ్యాణి, స్రవంతి, ఋషి, దీపు ఉన్నారు.

మహిళ ఆత్మహత్యాయత్నం



నవతెలంగాణ-కమలాపూర్

మండలంలోని శనిగరం గ్రామానికి చెందిన వక్కల పద్మ తన భర్త కిరణ్ మద్యానికి బానిసై రోజు గొడవ చేస్తుంటే భరించలేక తన కుమారుడు నాగచైతన్యతో కలిసి మంగళవారం ఉప్పల్ రైల్వేపట్టాలపై ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించగా గమనించిన రైల్వే సిబ్బంది పోలీసులకు సమాచారం అందించడంతో సిఐ హరికృష్ణ మహిళను, బాబును కాపాడి కమలాపూర్ పోలీస్ స్టేషన్ కు తీసుకువచ్చి కౌన్సిలింగ్ ఇచ్చారు. అనంతరం పద్మ సోదరుడు కోమిటిపల్లి గ్రామానికి చెందిన బొడిగె అజయ్‌ని పిలిపించి సదరు మహిళ, కుమారుని కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు తెలిపారు.

రాజ్ కుమార్ గెలుపు చారిత్రాత్మకం

నవతెలంగాణ-శాయంపేట

తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్ష ఎన్నికలలో వల్లకటి రాజ్‌కుమార్ అత్యధిక మెజార్టీతో గెలిచారని, ఆయన గెలుపు చారిత్రాత్మకమని మాజీ ఎంపీపీ, చేనేత సొసైటీ మాజీ చైర్మన్ బాసాని చంద్రప్రకాష్ అన్నారు. మండల కేంద్రంలోని చేనేత సొసైటీలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూమండల పరిధిలోని గ్రామాలలో పద్మశాలి కులస్తులు అత్యధికంగా రాజ్ కుమార్ కు ఓట్లు వేసి గెలిపించినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సమావేశంలో మాజీ సర్పంచ్ కందగట్ల రవి, నాయకులు బాసాని లక్ష్మీనారాయణ, వెంకటేశ్వర్లు, చంద్రమౌళి, సదాశివుడు, సామల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

నూతన ఏఈవోకు సన్మానం



నవతెలంగాణ-ఆత్మకూరు

ఆత్మకూర్ మండలంలోని నీరుకుళ్ళ క్లస్టర్‌లో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన వ్యవసాయ క్షేత్ర అధికారి సాధనను పిఎసిఎస్ డైరెక్టర్, కాంగ్రెస్ సోషల్ మీడియా మండల ఇంచార్జి ఉడుత రాజేందర్ శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు మానగాని రవి, ఉడుత మాధవ్, అర్షం పరమయ్య ప్రేమ్, అశోక్ ప్రవళిక పాల్గొన్నారు.

ఇసుక తరలిస్తున్న నాలుగు ట్రాక్టర్లు సీజ్

నవతెలంగాణ-కమలాపూర్

అక్రమంగా ఇసుక తరలిస్తున్న నాలుగు ట్రాక్టర్లను పట్టుకొని సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు సిఐ హరికృష్ణ తెలిపారు. మంగళవారం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సిఐ హరికృష్ణ ఆధ్వర్యంలో అంబాల క్రాస్ వద్ద పెట్రోలింగ్ చేస్తుండగా మర్రిపల్లిగూడెం, జమ్మికుంట నుండి అక్రమంగా హనుమకొండకు తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్లను పట్టుకొని సీజ్ చేసి వారిపై కేసు నమోదు చేసినట్లు సిఐ హరికృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేసినట్లయితే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

లక్కాకులమ్మ జాతర పోస్టర్ విడుదల చేసిన మంత్రి పొన్నం



నవతెలంగాణ-భీమదేవరపల్లి

మండలంలోని గట్ల నర్సింగాపూర్ లక్కాకులమ్మ జాతర బ్రహ్మోత్సవాల వాల్ పోస్టర్ ను మంత్రి పొన్నం ప్రభాకర్ కొత్తకొండ వీరభద్ర స్వామి ఆలయం ఎదుట మంగళవారం విడుదల చేశారు. ఈనెల 28 29 30 తేదీల్లో జరిగే జాతర బ్రహ్మోత్సవాల్లో సందర్శకులకు ఇబ్బందులు జరగకుండా అన్నిచర్యలు తీసుకుంటున్నామని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతర వ్యవస్థాపక అధ్యక్షులు కుక్క ముడి ప్రభుదాస్ నిర్వహణ కమిటీ సభ్యులు చల్లూరి రవీందర్ జనగాం సుధాకర్ రాంపల్లి రాజా వీరాచారి ఆకుల రంగయ్య గడల రాజయ్య భావండ్లపల్లి ప్రభాకర్ మంద శ్రీధర్ గుర్రపు కొమురయ్య రాచర్ల శివ సట్ల శ్రీనివాస్ ఏనుగుల మధు నీలికొండ వీరస్వామి మంత్రి కుమారస్వామి భావండ్లపల్లి కనకయ్య పాల్గొన్నారు.

ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తుల స్క్రూటిని కట్టుదిట్టంగా నిర్వహించాలి



నవతెలంగాణ-సుబేదారి

రాష్ట్ర రెవెన్యూ శాఖ,సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తుల స్క్రుటిని కట్టుదిట్టంగా నిర్వహించాలని, జిల్లాలో అవసరమైతే అదనపు సిబ్బందిని తాత్కాలికంగా నియమించాలని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి, సమాచార శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం రాష్ట్ర రెవెన్యూ, సమాచార శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఖమ్మం సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి, హైదరాబాద్ సచివాలయం నుంచి రాష్ట్ర సిఎస్ శాంతికుమారి, ఇతర ఉన్నతాధికారులతో కలిసి ఎల్‌ఆర్‌ఎస్, భారీవర్షాలు, ధరణి, ఆర్ఓఆర్ చట్టం పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్సు లో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ హనుమకొండ జిల్లాలో 91వేల ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయని, అట్టి దరఖాస్తులు జిడబ్ల్యూఎంసి, కుడా పరిధిలో ఉన్నాయని, వీటి సత్వర పరిష్కారానికి టీములను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

ఈ ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తుల్లో ప్రభుత్వ భూములు ఏమైనా ఉన్నాయేమో అని తనిఖీలు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్‌తెలిపారు. పరకాల కు సంబంధించినవి మ్యాపింగ్‌లో వరంగల్ జిల్లా పరిధిలో లాగిన్ అవుతున్నట్లు గమనించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. దీనికి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి స్పందించి సరిచేస్తామని తెలిపారు. ఈ వీసీలో అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి, రెవెన్యూ డివిజనల్ అధికారులు వెంకటేశ్వర్లు, నారాయణ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వైద్య విద్యార్థినిపై దాడికి పాల్పడిన దుండగులను శిక్షించాలి



- సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి కాసు మాధవి

నవతెలంగాణ-నయీంనగర్

కోల్‌కతా ఆర్‌జికార్ గవర్నమెంట్ మెడికల్ కాలేజీ, హాస్పటల్లో సీనియర్ పోస్ట్ గ్రాడ్యుయేట్ మెడికల్ స్టూడెంట్‌ను అమానుషంగా అత్యాచారం చేసి, హత్య చేసిన హంతకులను వెంటనే కఠినంగా శిక్షించాలని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి కాసు మాధవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హనుమకొండ జిల్లా సీఐటీయూ, శ్రామిక మహిళజిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద మున్సిపల్ మహిళా కార్మికులతో ధర్నా నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి కాసు మాధవి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం మాట్లాడు తూ 36 గంటలపాటు నిర్విరామంగా రోగులకు వైద్యంచేసి విశ్రాంతి కోసం వెళ్లిన వైద్య విద్యార్థినిపై అమానుషంగా అత్యాచారం చేసి హత్య చేశారని విమర్శించారు. ప్రాణాలు పోసే డాక్టర్ పై అత్యాచారం, క్రూరమైన హత్యగా పోస్ట్ మార్టం రిపోర్టులో వెల్లడైనా ప్రభుత్వం నిందితులను కఠినంగా శిక్షించకుండా చోద్యం చూస్తున్నారన్నారు.

పెద్ద హాస్పిటల్స్‌లో కూడా డాక్టర్లకు అవసరమైన విశ్రాంతి గదులు ఉండవు, తగిన రక్షణ ఉండదు, పేషెంట్లకు తగినట్లుగా డాక్టర్లను, పారామెడికల్ సిబ్బందిని ప్రభుత్వం నియమించదు. దీని వలన జూనియర్ డాక్టర్లు 24గంటలు 36గంటల వరకు పనిచేయాల్సివస్తుందని, ప్రభుత్వం మహిళా డాక్టర్లు, మహిళా ఉద్యోగుల రక్షణ కోసం ప్రత్యేకమైన రక్షణ చర్యలు ఏమి తీసుకోకపోవడం వలన ఇలాంటి దుర్ఘటనలు జరుగుతున్నాయని విమర్శించారు. ఘటనలు జరిగినప్పుడు మాత్రమే కాకుండా మహిళలపై అనునిత్యం జరుగుతున్న వేధింపులు, హింస, లైంగిక దాడులు, హత్యలకు కారణమవుతున్న నేర వ్యవస్థను అరికట్టడానికి ప్రభుత్వం పకడ్బందీగా చర్యలు చేపట్టాలని, ఇట్లాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమానికి మున్సిపల్ యూనియన్ శ్రామిక మహిళ సబ్ కమిటీ కన్వీనర్ మాతంగి నవనీత అధ్యక్షత వహించగా సీఐటీయూ మున్సిపల్ యూనియన్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు, కార్యదర్శి టి ఉప్పలయ్య, రాష్ట్ర కమిటీ సభ్యుడు యాస బాబు, జిల్లా కమిటీ సభ్యురాలు రేణుక, రజిత, శ్రీనివాస్, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

ఈనెల 31 నుంచి కాజీపేట దర్గా ఉర్సుఉత్సవాలు

- వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు రాజేందర్ రెడ్డి



నవతెలంగాణ-సుబేదారి

కాజీపేట దర్గా ఉరుసు ఉత్సవాలు ఈనెల 31 నుంచి సెప్టెంబర్ 3 వరకు నిర్వహిస్తున్నట్లు వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు రాజేందర్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో కాజీపేట దర్గా ఉరుసు ఉత్సవాలపై వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి నగర మేయర్ గుండు సుధారాణి, కలెక్టర్ ప్రావిణ్య, వరంగల్ నగర కమిషనర్ అశ్విని తానాజీవాకడే, కుడా చైర్మన్ వెంకటరామిరెడ్డి లతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ ఉత్సవాలను చాలా సీరియస్ గా తీసుకొని ప్రత్యేక శ్రద్ధ పెట్టి సమయాన్ని కేటాయించి నిర్వహించాలని అన్నారు. అందరూ ఒక టీం గా ఏర్పడి ఎలాంటి పొరపాట్లు జరగకుండా పనులన్నీ త్వరగా పూర్తిచేయాలని అన్నారు. ప్రతి సంవత్సరం భక్తుల సంఖ్య పెరుగుతుందని ఈ దర్గాకి దేశంలోని అన్ని ప్రాంతాల నుంచి భక్తులు వస్తారని అన్నారు. మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ ఉరుసు ఉత్సవాల విజయవంతానికి మున్సిపల్ కార్పొరేషన్ సిబ్బంది ఎల్లవేళలా అందుబాటులో ఉంటారని అన్నారు. సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ఏమైనా శాశ్వత నిర్మాణాలు చేపట్టవలసి వస్తే వెంటనే పనులు చేపట్టి పూర్తి చేస్తామన్నారు. ఉత్సవాల సందర్భంగా శానిటేషన్ మరియు ఇతర పనుల కొరకు ఒక అధికారిని ప్రత్యేకంగా నియమిస్తామని తెలిపారు.

హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ 25వ తేదీ కల్లా పనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. హనుమకొండ ఆర్ డి ఓ, ఏసిపి, జిడబ్ల్యు ఎం సి అధికారులు కలిసి పరిశీలించి ఇంకేమైనా అదనపు వసతులు కల్పించాల్సి వస్తే మున్సిపల్ కమిషనర్ కి తెలియజేయాలని అన్నారు. ఎన్పీడీసీఎల్ వారు ఎలాంటి ఆటంకం లేకుండా విద్యుత్ సరఫరా చేయాలని అన్నారు. జిడబ్ల్యూఎంసీ అధికారులు డ్రైనేజీ శుభ్రపరచడం ఎప్పటికప్పుడు చెత్తను తరలించేలా చర్యలు చేపట్టాలని, పారిశుద్ధ్య పలను వెంటవెంటనే చేపడుతుండాలని, వాటర్ ట్యాంకుల ద్వారా నీటి సరఫరా చేయాలని అన్నారు. హైమాస్ లైట్స్ ఏర్పాటు చేయాలని అన్నారు. పోలీస్ అధికారులు ఉరుసు ఉత్సవాలలో ఎలాంటి అవాంతరాలు తలెత్తకుండా బందోబస్తు చర్యలు చేపట్టాలని, రైల్వే గేట్ వద్ద ట్రాఫిక్ ను నియంత్రించాలని అన్నారు. వైద్య ఆరోగ్య శాఖ అధికారులు తగినన్ని మందులతో 24 గంటలు వైద్య బందాలను ఏర్పాటు చేయాలని తెలిపారు. ఆర్టీసీ ఉరుసు ఉత్సవాలు జరిగే ప్రాంతానికి రైల్వే స్టేషన్ ,వరంగల్ నుండి బస్సులను ఏర్పాటు చేయాలని సూచించారు. రైల్వే క్రాసింగ్ వద్ద టెక్నికల్ సిబ్బందిని నియమించి ఎలాంటి సంఘటనలు జరగకుండా చూడాలని అన్నారు. రోడ్లు భవనాల శాఖ అధికారులు ఉర్స్ ఉత్సవాల ప్రాంతంలో సరియైన బారికేడ్ల ను ఏర్పాటు చేయాలని, అగ్నిమాపక శాఖ వారు ఫైర్ ఇంజన్ ఎప్పుడు అందుబాటులో ఉండే విధంగా చర్యలు చేపట్టాలన్నారు.

హనుమకొండ రెవెన్యూ డివిజనల్ అధికారి ఉత్సవాలు జరిగే సమయంలో అన్ని శాఖల అధికారులతో సమన్వయంతో పనిచేయాలని, కాజీపేట రైల్వే స్టేషన్ మాస్టర్ తో సంప్రదించి రైళ్ల వేగాన్ని నియంత్రించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు, ప్రమాదాలు జరగకుండా చూడాలన్నారు.ఈ సమావేశంలో కాజీపేట దర్గా షరీఫ్ ఖుస్రు పాషా, డిప్యూటీ మేయర్ రిజ్వాన్ షమీం, మైనారిటీ కమిషన్ మెంబర్ దర్శన్ సింగ్, అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి, ఆర్డీవో వెంకటేశ్వర్లు, జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి శ్రీను, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ఫోటోగ్రాఫర్లను సన్మానించిన టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు



నవతెలంగాణ-నయీంనగర్

ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఫోటోగ్రఫీ పోటీలలో ఉమ్మడి వరంగల్ కు చెందిన వివిధ దినపత్రికల్లో పనిచేస్తున్న ఫోటో జర్నలిస్టులు అయిన గోకరపు శ్యాం కుమార్,వీరగొని హరీష్,కుడుతాల రమేష్,చేతి శ్రీనివాస్,మెరుగు ప్రతాప్ లకు అవార్డులు వచ్చిన సందర్భంగా వారిని మెమెంటో అందజేసి శాలువాతో తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేనీ రవీందర్ రావు సత్కరించారు.ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ సముద్రాల మధు,పాక్స్ చైర్మన్లు మనోజ్ గౌడ్,కుమారస్వామి, పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన టీఎన్‌జీఓస్ నాయకులు



నవతెలంగాణ-సుబేదారి

టీ ఎన్ జీ ఓస్ యూనియన్ అధ్యక్షులు ఆకుల రాజేందర్ ఆధ్వర్యంలో ఉద్యోగ సంఘాల నేతలు కలెక్టర్ పి.ప్రావీణ్యను కలెక్టర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి రాఖీపండుగ శుభాకాంక్షలు తెలియచేసారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహిళా ఉద్యోగులకు ఎలాంటి సమస్యా వచ్చిన తన దష్టికి తీసుకురావాలని వాటి పరిష్కారం కొరకు కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బైరి సోమయ్య, అసోసియేట్ అధ్యక్షులు పుల్లూరు వేణు గోపాల్, కోశాధికారి పనికెల రాజేష్, ఉమెన్స్‌వింగ్ కన్వీనర్ రాజ్యలక్ష్మి, కేంద్ర సంఘం నేతలు శ్యామ్ సుందర్, సారంగపాణి, లక్ష్మి ప్రసాద్,జిల్లా నేతలు రాజేష్ ఖన్నా,ఎర్రగడ, పృథ్వి, ప్రణయ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఇన్‌స్పెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన పుల్యాల కిషన్



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

మడికొండ పోలీస్ స్టేషన్ నూతన ఇన్స్పెక్టర్ గా మంగళవారం రోజున పుల్యాల కిషన్ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా సబ్ ఇన్స్పెక్టర్లు స్టేషన్ సిబ్బంది వారికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వరంగల్ పోలీస్ కమిషనర్‌ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు.

సార్వత్రిక విద్య ఎంతో సులభమైనది



నవతెలంగాణ-ఆత్మకూరు

సార్వత్రిక విద్య ఎంతో సులభమైనదని ఓపెన్ స్కూల్ వరంగల్ ఉమ్మడి జిల్లా కో ఆర్డినేటర్ మురాల శంకర్ రావు అన్నారు. ఓపెన్ స్కూల్ ప్రాధాన్యత పై అవగాహనలో భాగంగా మంగళవారం మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్‌లో తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఓపెన్‌టెన్త్, ఇంటర్లో ప్రవేశాలకు సంబంధించిన పోస్టర్,బ్రోచర్, ప్రాస్పెక్టస్ హెచ్‌ఎం పుల్ల నిర్మలకుమారితో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శంకర్‌రావు మాట్లాడుతూ సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడినవర్గాలు, మహిళలు, వృత్తిపనుల వారు తమకు ఇష్టమైన సబ్జెక్టులను ఎంపిక చేసుకొని ఆదివారాలు, సెలవుదినాల్లో తరగతులకు హాజరై కోర్సు పూర్తి చేయవచ్చన్నారు. ఓపెన్ టెన్త్,ఇంటర్‌లో ప్రవేశాలు పొందగోరే అభ్యర్థులు ఆత్మకూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కోఆర్డినేటర్ బొమ్మెర సోమయ్యను 9394019001 సెల్ నంబర్ లో సంప్రదించి ఆన్‌లైన్‌లో రుసుం చెల్లించి ప్రవేశాలు పొందాలన్నారు .ప్రవేశాలకు చివరి తేదీ సెప్టెంబర్ 10 సమయం ఉందన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వేమారెడ్డి, సమత, శ్రీదేవి, రాజు, గ్రేస్మా, వసంత, రజిత, భాగ్యమ్మఆఫీస్ సబర్డినేట్ రవి పాల్గొన్నారు.

రాజీవ్‌గాంధీ సేవలు నేటి యువతరానికి స్ఫూర్తిదాయకం









నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

భారత దేశ మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాజీవ్‌గాంధీ చిత్రపటానికి,వరంగల్ కూడలి వద్ద ఉన్న రాజీవ్ గాంధీ విగ్రహానికి తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్ ,పర్యటనశాఖ మంత్ర జూపల్లి కృష్ణారావు, ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కడియం శ్రీహరి, నాగరాజు, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య , కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రాంరెడ్డి, వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, కాంగ్రెస్‌పార్టీ రాష్ట్ర, జిల్లా నాయకులు, కార్పొరేటర్లు,మాజీ కార్పొరేటర్లు పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ రాజీవ్‌గాంధీ 21వ శతాబ్దిలో దేశాన్ని కొత్తదిశగా నడిపించి దిశానిర్దేశం చేశారన్నారు. దేశ ప్రధానిగా, ప్రతిపక్ష నేతగా యువతరంలో శక్తిమంతమైన మార్పును రాజీవ్‌గాంధీకాంక్షించి ప్రపంచంతో దేశం పోటీపడేలా అడుగులు వేశారని పేర్కొన్నారు. ఆచరణలో నేటి తరానికి మార్గదర్శిగా నిలిచారని చెప్పారు. మానవత్వంతో అభివృద్ధి, ఐక్యతకు కృషి చేయడమే మనం ఆయనకు ఇచ్చే నిజమైన అని అన్నారు.ప్రపంచ దేశాధినేతల ప్రశంసలు అణుబాంబుల ద్వారా మానవాభివృద్ధి సాధించలే మని, శాంతి, స్వేచ్ఛ, సమానత్వం ద్వారా మానవాభివృద్ధి సాధించవచ్చని ఆనాడు యెమెన్లో జరిగిన ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీలో సందేశం ఇచ్చారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కూచన రవళి, మలిదశ తెలంగాణ ఉద్యమకారులు రహీమున్నీసా బేగం, టిపిసీసీ కార్యదర్శి ఈవి.శ్రీనివాస్‌రావు, ఎంపి ఆనంద్, టీపిసిసి కార్యదర్శి కమలాకర్‌రెడ్డి, కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు, కార్పొరేటర్లు జక్కుల రవీందర్ యాదవ్, పోతుల శ్రీమాన్, ఎలకంటి రాములు, విజయశ్రీ రజాలీ, చీకటి శారద ఆనంద్, మామిండ్ల రాజు, తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌జీవోస్ కాలనీ : భారతరత్న, మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి కార్యక్రమం డిజిల్‌కాలనీ చౌరస్తానందు కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి పసునూరి మనోహర్ హాజరై రాజీవ్ చిత్రపటానికి పూలమాలలు వేసి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రాజారపు యాదగిరి, కంకణాల సురేందర్, కొండ్ర తిరుపతి, బొబ్బిలి రవి, పడకండి రాజేంద్రప్రసాద్, మోడం రాజేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మడికొండ చౌరస్తాలో 64వ డివిజన్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు బైరి లింగమూర్తి ఆధ్వర్యంలో మంగళవారం మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్‌గాంధీ జయంతి ఘనంగా నిర్వహించారు. మాజీ కార్పొరేటర్ తొట్ల రాజుయాదవ్, నాయకులు పెండ్లి కృష్ణమూర్తి, బైరి కొమురయ్య, కాంచనపెల్లి వెంకటయ్య చేతుల మీదుగా కేక్ కటింగ్, పండ్ల పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో నాయకులు వస్కుల శంకర్, 46వ డివిజన్ అధ్యక్షులు వస్కుల నాగరాజు, 64 డివిజన్ అధ్యక్షులు కుర్ల మోహన్, మెట్టుగుట్ట చైర్మన్ పైడిపాల రఘు చందర్, మాజీ వైస్ ఎంపీపీ బిల్ల రవీందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి గుర్రం జ్యోతి అమర్నాథ్, ఎడబోయిన ప్రభాకర్, నగర అధ్యక్షుడు వస్కుల శ్రీను పల్లపు అర్జున్, కొప్పుల నవీన్,పెనుకుల వినయ్,గడుసు రాజు, నిగ్గులాప్రసాద్, బొజ్జ శ్రీనివాస్, కొత్త కష్ణ రెడ్డి, హెచ్ మల్లికార్జున్, వస్కుల భాస్కర్, నమిండ్ల రాజు, వస్కుల రాజు , తదితరులు పాల్గొన్నారు.

ఎల్కతుర్తి : స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను కూడలి వద్ద మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఇంద్రసేనా రెడ్డి, మాజీ అధ్యక్షులు సుక్కిన సంతాజీ, యాదగిరి గౌడ్, ఎండి అక్తర్, శ్రీకాంత్, గోలి రాజేశ్వరరావు, కొమురయ్య, తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

ఉపకార వేతనాలకు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-భూపాలపల్లిటౌన్:
దివ్యాంగుల విద్యార్థుల కొరకు 2024-25 విద్యా సంవత్సరానికి గాను ప్రీ మెట్రిక్ స్కాలర్షిప్, పోస్ట్ మెట్రిక్ స్కాలర్షిప్‌లకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా సంక్షేమాధికారి కె.చిన్నయ్య మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. టాప్ క్లాస్ ఎడ్యుకేషన్ పథకంలో భాగంగా నేషనల్ స్కాలర్షిప్ కోసం www.depwd.gov.in, https://schoolarahip gov.in, లో దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు. సంబంధిత దరఖాస్తులను ఆన్ లైన్ పోర్టల్ మాత్రమే దరఖాస్తు చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు మొబైల్ 8886339996 నెంబర్‌లో సంప్రదించాలన్నారు.

నేటి భారత్‌బంద్‌కు అన్ని వర్గాల వారు సహకరించాలి

మాలమహానాడు మండల యూత్ అధ్యక్షులు మాదరి రాజు పిలుపు

నవతెలంగాణ-మహదేవ్‌పూర్



వర్గీకరణకు వ్యతిరేకంగా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు నిరసిస్తూ మాల మహానాడు ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షులు ఆదేశాల మేరకు మాల మహానాడు, ఇతర సంఘాలు కలుపుకొని బుధవారం(నేడు) భారత్‌బంద్‌కు మాల మహానాడు మండల యూత్ అధ్యక్షులు మాదరి రాజు మంగళవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మాల సోదరులు, ఉద్యోగులు, మేధావులు, విద్యార్థులు నాయకులు మన హక్కుల కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. ఈసందర్భంగా మాట్లాడుతూ వర్గీకరణ వద్దు.. కలిసి ఉంటే ముద్దు అని నినాదంతో దళితులంతా ఏకమై వర్గీకరణకు వ్యతిరేకంగా పోరాటం చేసి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వంద వైఖరి ఎండగట్టాలని, వర్గీకరణ పేరుతో రిజర్వేషన్లు ఎత్తేయాలని కేంద్రం కుటిల రాజకీయాలు చేస్తుందని, వాటిలో భాగంగానే దళితులను విభజించి పాలించాలని చూస్తుందని, ఎట్టి పరిస్థితుల్లోనూ దళితులంతా ఏకతాటిపై ఉండాలని 21వ తేదీన జరిగే భారత్ బంద్‌కు అన్ని వర్గాల వారు, వ్యాపారాలు, విద్యాసంస్థలు ప్రతి ఒక్కరూ సహకరించాలని మాల మహానాడు ఆఫ్ ఇండియా జయశంకర్ భూపాలపల్లి మహదేవ్‌పూర్ మండల యూత్ అధ్యక్షులు మాదరి రాజు పిలుపునిచ్చారు ఈకార్యక్రమంలో రాజేందర్, శశివర్ధన్, సాయిసిద్దార్థ , రవి చందు, తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల రుణం...విద్యార్థులకు ప్రోత్సాహం..

పూర్వ విద్యార్థి ఉదయ్ భాస్కర్‌రావుకు ఘన సన్మానం

నవతెలంగాణ-మల్హర్‌రావు



మండల కేంద్రమైన తాడిచెర్లలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో 1980-81వ బ్యాచ్ 7వ తరగతి విద్యాభ్యాసం చేపట్టిన ఇదే గ్రామానికి చెందిన పూర్వ విద్యార్థి ఉదయ్ భాస్కర్ రావు ఉన్న ఉరు కన్నతల్లిలా తాను చదువుకున్న పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు అందిస్తున్న ప్రోత్సాహనికి మంగళవారం పాఠశాలలో తాజా మాజీ ఎంపీపీ చింతలపల్లి మలహల్ రావు, హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు మల్కా భాస్కర్‌రావు, ఫర్టిలైజర్ అసోసియేషన్ అధ్యక్షుడు పమ్మిడి సాగర్‌రావు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ, హెడ్ మాస్టర్ భాస్కర్ రావు మాట్లాడారు. ఉదయ్ భాస్కర్ రావు గత నాలుగు సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం పాఠశాలలో పదవతరగతి చదువుతున్నవారు 10/10జీపీఏ సాధించిన విద్యార్థులకు రూ.5వేలు, సెకండ్ సాధించిన విద్యార్థులకు ఒక్కొక్కరి రూ.2500 చొప్పున నగదు అందజేస్తూ విద్యార్థులను ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. అలాగే పాఠశాలలో రూ.60 వేలు ఖర్చు పెట్టి పాఠశాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం, రూ.లక్ష ఖర్చు పెట్టి జనవరి నెలలో విద్యార్థులకు ప్రోగ్రామ్స్ చేసుకోవడానికి స్టేజీ నిర్మాణం చేపట్టడం జరిగిందని ఇందుకు ఉదయ్ భాస్కర్ రావు కు మనస్ఫూర్తిగా అభినందించి ఘనంగా సత్కారం చేయడం జరిగిందని తెలిపారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు లక్ష్మీనారాయణ, విద్యార్థులు పాల్గొన్నారు.

అతిధులను సాధరంగా ఆహ్వానించిన గాజర్ల అశోక్

నవతెలంగాణ-భూపాలపల్లిటౌన్



వరంగల్ భూపాలపల్లి పర్యటనకు విచ్చేస్తున్న తెలంగాణ రాష్ట్ర టూరిజం, ఎక్సైజ్ శాఖా మంత్రి జూపల్లి కృష్ణారావు, తెలం గాణ టూరిజం కార్పొరేషన్ చై ర్మన్ పటేల్ రమేష్‌రెడ్డి లను మంగళవారం హన్మకొండలోని కాక తీయ హరిత హోటల్ వద్ద పీసీసీ అధికార ప్రతినిధి గాజర్ల అశోక్ సాధరంగా ఆహ్వానించారు.

ఘనంగా మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

నవతెలంగాణ-మల్హర్‌రావు
మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వ ర్యంలో మంగళవారం భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 80వ జయంతి వేడుకలు ఘ నంగా నిర్వహించారు.ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం పలువురు మాట్లాడారు. తన చివరి ఊపిరి ఉన్నంతవరకు దేశం కోసం ప్రాణాలు అర్పించిన, అవిశ్రాంతి ధీరుడు, నిరుపేదలకు అండగా నిలిచిన ఆపద్భాంధవుడు, గాంధీ వారసత్వాన్ని పెంచుకొని దేశాన్ని ప్రగతి బాటలో నడిపిన నాయకుడు, సాంకేతిక విప్లవం ద్వారా భారతదేశాన్ని ప్రపంచ దేశాలతో పోటీపడే విధంగా పునాదులు వేసిన మేధావి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలోకాంగ్రెస్ పార్టీ మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, యూత్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

టేకుమట్ల:



మండల కేంద్రంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్ ఆధ్వర్యంలో భారతదేశ మాజీ ప్రధానమంత్రి కాంగ్రెస్ దివంగత నేత రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు ర్పించారు. అనంతరం సతీష్ మాట్లాడుతూ భారతదేశానికి రాజీవ్ గాంధీ ఎనలేని సేవలను అందించారని రాజీవ్ గాంధీ ఆశయాలను కొనసాగేలా మనమందరం పనిచేయాలన్నారు.. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి దాసరపు సదానందం, ఉపాధ్యక్షుడు మాదం కొమురయ్య , యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బండ శ్రీకాంత్, మాజీ వైస్ ఎంపీపీ సట్ల కొమురయ్య, మండల నాయకులు చిరంజీవి, రాజేందర్,వంగ నరేష్, దాసరి కుమారస్వామి, మచ్చ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

భూపాలపల్లి టౌన్:
మహిళా కాంగ్రెస్ విభాగం ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా రాష్ట్ర మహిళా కాంగ్రెస్ కార్యదర్శి ఆంగోతి సుగుణ ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా కేంద్రంలోని గణేష్ చౌక్ లోని రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు గుమ్మడి శ్రీదేవి, ఉపాధ్యక్షురాలు పింగిలి జ్యోతి, జిల్లా ప్రధాన కార్యదర్శి వావిళ్ళ కొమ్మల, పట్టణ అధ్యక్షురాలు కడారి మాలతి, సేవాలాల్ జిల్లా అధ్యక్షురాలు వరావత్ శారద, కార్యదర్శులు గజ్జల స్వరూప, సాంబలక్ష్మి, ఎద్దు పుష్ప, లత, తదితరులు పాల్గొన్నారు.



కార్మికుల సమస్యలు పరిష్కరించి పదోన్నతులు కల్పించాలి

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



ఆర్టిజన్ కార్మికులకు పై గ్రేడ్ ప్రమోషన్, కన్వర్షన్ ఇవ్వాలని సూపరింటెండెంట్ కార్యాలయం ఎదుట మంగళవారం యునైటెడ్ ఎలక్ట్రికల్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు నిరసన తెలిపారు. అనంతరం సూపరింటెండెంట్ మల్చూర్ నాయక్ జేఓ హరికృష్ణకు మెమోరండం ఇచ్చారు. అనంతరం పత్రిక సమావేశంలో యూఈఈయూ జిల్లా అధ్యక్షుడు మోత్కూరి కోటి మాట్లాడుతూ ఆర్టిజన్ కార్మికులకు స్టాండింగ్ ఆర్డర్ ప్రకారం ఐదు సంవత్సరాలు పూర్తయిన వారికి పై గ్రేడ్ ప్రమోషన్ ఇస్తూ ఆదేశాలు ఇవ్వాలని, ఆరు సంవత్సరాలు పూర్తయినా ఇప్పటివరకు పై గ్రేడ్ ప్రమోషన్స్ ఇవ్వకపోవడం చాలా అన్యాయమని ఎన్నో సంవత్సరాల నుంచి ఆర్టిజన్స్ టీజీ ట్రాన్స్కో జెన్కో ఎస్పీడీసీఎల్, ఎంపీడీసీఎల్ యాజమాన్యాలకు విజ్ఞప్తి చేస్తూ ఉన్నా ఇంతవరకు స్పందన లేదన్నారు. శాశ్వత ఉద్యోగులతో సమానంగా పనిచేస్తున్న కార్మికులకు శాశ్వత ఉద్యోగులతో సమానంగా పై గ్రేడ్‌కి ప్రమోట్ చేయటంలో గాని, కన్వర్షన్ ఇవ్వటంలో యాజమాన్యం నిర్లక్ష్యాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, కార్మికుల కన్వర్షన్ సమస్యను వెంటనే పరిష్కరించాలని లేనిఎడల మరిన్ని పోరాటాలకు సిద్ధపడతామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో ఎండీ.అ ంకుశావళి, యాళ్ల సురేందర్‌రెడ్డి, సాగ వేణు, పదితల విజేందర్, ధార రామయ్య, తులసిగిరి సమ్మయ్య, బొడ్డుపల్లి భాస్కర్, మచ్చిక వెంకటేశ్వర్లు, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

కొడవటంచ ఆలయ పునరుద్ధరణ పనులకు శంకుస్థాపన



ఆలయ పరిసరాలలో వసతిగృహాలు, హరిత హోటల్ ఏర్పాటుకు కృషి చేస్తా..
రూ.12 కోట్ల 15 లక్షలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన
మంత్రి జూపల్లి కృష్ణారావు

నవతెలంగాణ-రేగొండ
మండలంలోని సుప్రసిద్ధ శ్రీలక్ష్మి నరసింహస్వామి కొడవటంచ ఆలయ పునరుద్ధరణ పనులకు మంగళవారం రాష్ట్ర పర్యాటక, ఎక్సైజ్ శాఖామంత్రి జూపల్లి కృష్ణారావు ముఖ్యఅతిథిగా హాజరై పనులకు శంకుస్థాపన చేశారు. అంతకుముందు మంత్రి జూపల్లి కృష్ణారావు లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి చేరుకోగానే ఆలయ అర్చకులు మంత్రికి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం లక్ష్మీ నరసింహ స్వామికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయానికి రూ.12 కోట్ల 15 లక్షలతో ఆలయంలో వివిధ రకాల పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే గండ్ర అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ ఆలయానికి వచ్చే భక్తులకు సౌకర్యార్థం ఆలయ పరిసరాలలో వసతిగృహాలతో పాటు, హరిత హోటల్ ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం అక్కడి నుండి తిరుమలగిరి శివారు బుగులోని వెంకటేశ్వరస్వామిని దర్శించుకుని అనంతరం వెంకటేశ్వరస్వామి గుట్టపైకి అభివృద్ధి చేస్తానన్నారు. అనంతరం పాండవుల గుట్టకు చేరుకొని గుట్టలను పరిశీలించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని జిల్లాల కంటే వరంగల్ జిల్లాలో దేవాలయాలు, కట్టడాలు జలాశయాలు, అభయారణ్యాలు ఎక్కువగా ఉన్నాయన్నారు. గొప్ప చరిత్ర గల స్థలం పాండవుల గుట్ట అని దానిని టూరిస్టులు భారతదేశం నుండి అన్ని దేశాల నుండి వచ్చే విధంగా టూరిజం పాయింట్‌ను ఏర్పాటు చేస్తామన్నారు. టూరిస్టుల సౌకర్యం కొరకు రూఫ్ వే ద్వారా టెక్కింగ్ ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామన్నారు. పంచాయతీరాజ్ ఆర్అండ్‌బి అటవీశాఖ అధికారులతో మాట్లాడి పాండవులగుట్ట అభివృద్ధికి ప్రతిపాదనలు తయారు చేస్తామన్నారు.

పాండవుల గుట్టల అందాలను తిలకించిన మంత్రి..

ఫారెస్ట్ అధికారులు ఏర్పాటు చేసిన ప్రొజెక్టర్ ద్వారా పాండవుల గుట్టల ఫోటోలను మంత్రి జూపల్లి కష్ణారావు, గిరిజన స్త్రీ, శిశు సంక్షేమ శాఖా మంత్రి సీతక్క, ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యే సత్యనారాయణరావు, వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు, కలెక్టర్ రాహుల్ శర్మ, ఫారెస్ట్ అధికారులు ఏర్పాటు చేసిన పాండవులు గుట్టల ఫోటోలను ప్రొజెక్టర్ రూపంలో పాండవులు గుట్టల ఫోటోలు అందాలను తిలకించారు. ఈకార్యక్రమంలో టూరిజం అభివృద్ధి శాఖ చైర్మన్ పటేల్ రమేష్, ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ ప్రకాష్‌రెడ్డి, అడిషనల్ కలెక్టర్ వెంకటేశ్వర్లు, సీసీఎఫ్ ప్రభాకర్, డీఎఫ్ఓ వసంత, పిసిసి అధికార ప్రతినిధి గాజర్ల అశోక్ గౌడ్, జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుటోజు కిష్టయ్య, పిఎస్ఎ చైర్మన్ నడిపల్లి విద్యాన్‌రావు, తహసిల్దార్ శ్వేత ఎంపీడీవో వెంకటేశ్వరరావు, ఆలయ ఈవో మహేష్, ఉత్సవ కమిటీ చైర్మన్ ముల్కనూరు భిక్షపతి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు నరసయ్య నాయకులు ఉమేష్ గౌడ్, పున్నం రవి, కొలెపాక సాంబయ్య, మేకల భిక్షపతి, రాజేశ్వరరావు, మైస భిక్షపతి, ఓడ్డాల రాజు, రవి తదితరులు పాల్గొన్నారు.

గణపేశ్వరాలయాన్ని పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తా..



గణప సముద్రం చెరువులో బోటింగ్ హరిత రెస్టారెంట్ నిర్మిస్తా
మంత్రి జూపల్లి కృష్ణారెడ్డి



నవతెలంగాణ-గణపురం
మండల కేంద్రంలోని గణపేశ్వరాలయాన్ని పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తానని, గణపసముద్రం చెరువులో బోటింగ్ ఏర్పాటు చేసి చెరువు కట్టపై హరిత రెస్టారెంట్ ను ఏర్పాటుచేసి పర్యటకులను ఆకర్షించే విధంగా అభివృద్ధి చేస్తానని రాష్ట్ర పర్యాటక, ఎక్సైజ్, సాంస్కృతిక శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. మంగళవారం రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల. మంత్రి ధనసరి అనసూయ సీతక్క, పార్లమెంటు సభ్యులు డాక్టర్ కడియం, భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, వర్ధన్న పేట శాసనసభ్యులు నాగరాజుతో కలిసి పరిశీలించారు. గణప సముద్రం చెరువును పరిశీలించి గణపేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు చేశారు ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ గణపసముద్రం చెరువు కట్టపై సీసీ రోడ్డు తో పాటు బోటింగ్ హరిత రెస్టారెంట్ ఏర్పాటు చేస్తానన్నారు. కాకతీయులు నిర్మించిన గణపేశ్వరాలయం గతంలో అభివృద్ధికి నోచుకోలేదన్నారు. తాను ఆశాఖ మంత్రిగా ఉన్నందున గణపేశ్వరాలయాన్ని ఎంతో అభివృద్ధి చేసి పర్యాటకులను ఆకర్షించే విధంగా అభివృద్ధి చేస్తానన్నారు. అనంతరం గణపేశ్వరాలయంలో మొక్కలు నాటారు. ఈకార్యక్రమంలో పర్యాటక సంస్థ చైర్మన్ రమేష్‌రెడ్డి, కార్పొరేషన్ చైర్మన్, అయిత ప్రకాష్ రెడ్డి. పర్యాటక శాఖ ఎండి.ప్రకాష్ రెడ్డి, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఐబిఈ వెంకటేశ్వర్లు, డీఈఈ ప్రసాద్‌గౌడ్ మండల స్పెషల్ ఆఫీసర్ నరేష్, ఎంపీడీవో భాస్కర్, తహసిల్దార్ మురళీధర్‌రావు నాయకులు పాల్గొన్నారు.

కోటగుళ్ల అభివృద్ధికి ప్రభుత్వం నిధులు కేటాయించాలి
ఆలయ పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో వినతి
మంత్రులకు, ఎంపీ ఎమ్మెల్యేలకు ఘన సన్మానం

గణపసముద్రం సరస్సుతోపాటు గణపేశ్వరాలయం కోటగుళ్ల అభివృద్ధికి నిధులు కేటాయించాలని మంత్రులు జూపల్లి కష్ణారావు, మంత్రి సీతక్కలతో పాటు ఎంపీ కడియం కావ్య, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజులకు మంగళవారం వినతిపత్రం అందజేశారు. అదేవిధంగా కోటగుళ్ళ పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆలయ చిత్రపటాలను వారికి బహుకరించారు. ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం నిధులు కేటాయించాలని వారికి విజ్ఞప్తి చేశారు. కోటగుళ్ల పరిరక్షణ కమిటీ వినతికి వారు సానుకూలంగా స్పందించి త్వరలో ఆలయ పునర్నిర్మాణానికి, గణపసముద్రం సరస్సు అభివృద్ధికి నిధులు కేటాయించేందుకు జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు ఆధ్వర్యంలో సమీక్ష నిర్వహిస్తామని హామీ ఇచ్చారు.

రాజీవ్ గాంధీ ఆశయ సాధన కొరకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్
రాజీవ్ గాంధీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలో రాజీవ్ గాంధీ 80వ జయంతి సందర్భంగా భూపాలపల్లి పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు దేవన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ముఖ్యఅ తిథులుగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు, రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్



అయిత ప్రకాష్ రెడ్డితో కలిసి పాల్గొన్నారు. అనంతరం రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కంప్యూటర్లు, సెల్ ఫోన్లు, టెలికాం, ఐటీ రంగాలల్లో మన దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన నేత, దేశం కోసం ప్రాణాన్ని త్యాగం చేసిన గొప్ప నాయకుడన్నారు. ఆశయాల సాధన కొరకు ప్రతి ఒక్కరూ పాటు పడాలని ఈ సందర్భంగా సూచించారు. ఈకార్యక్రమంలో పీసీసీ సభ్యులు చల్లూరి మధు, కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ పిప్పాల రాజేందర్, కౌన్సిలర్‌లు ముంజాల రవీందర్, దాట్ల శ్రీనివాస్, శిరుప అనిల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బుర్ర కొమురయ్య, కో-ఆప్షన్ సభ్యులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పల్లె పోరుపై.. చర్చల జోరు..

నవతెలంగాణ-మల్హర్ రావు



స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై ప్రభుత్వం, ఎన్నికల కమిషన్ ఏ క్షణమైనా ప్రకటన చేయనుందన్న వార్తల నేపథ్యంలో మండలంలోని పలు గ్రామాల్లో ఎన్నికల్లో పోటీ చేయడంపై జోరుగా చర్చలు సాగుతున్నాయి. ఇప్పటికే తాజా మాజీ సర్పంచ్‌లు పోటీచేసేందుకు అనాసక్తిని ప్రదర్శి స్తుండగా, ఆశావహులు మాత్రం తాము పోటీచే యనున్నామంటూ గ్రామంలో ప్రచారం చేసుకునేందుకు ఉవ్విళ్లూ రుతున్నారు.మండలంలో 15 గ్రామపంచాయతీలు, 128 వార్డు సభ్యులు ఉన్నాయి.

ప్రధాన నాయకుల కళ్లెం..

తాము పోటీ చేసేందుకు పార్టీ పెద్దల అనుమతి ఉండాలంటూ ఆశావహులు వారిని కలిసి విన్నవిం చుకుంటున్నారు. తమ బలం నిరూపి ంచుకునే యత్నాల్లో పోటీ పడుతున్నారు. తమ వద్దకు వచ్చే కార్యకర్తలను పార్టీల ముఖ్యనాయకులు మాత్రం సముదాయిస్తూ ఆశావహుల జోరుకు కళ్లెం వేసేందుకు పలు విధాలా ప్రయత్నాలు చేస్తున్నారు. గత స్థానిక ఎన్నికల సమయంలో రిజర్వేషన్లు ప్రకటించిన సమయంలో వచ్చేసారి కూడా ఇవే రిజర్వేషన్లు ఉంటాయన్న విషయం ప్రకటించిన విషయం తెలిసిందే. మారిన పరిస్థితుల నేపథ్యంలో రిజర్వేషన్లు మారవచ్చని, కేటగిరీల వారీగా రిజర్వేషన్లు స్వల్పంగా మారే అవకాశాలు కని పిస్తున్నాయని పంచాయతీ స్థాయి నాయ కులకు విన్నవిస్తున్నారు.

జోరుగా విందు సమావేశాలు..

సర్పంచ్‌గా, వార్డు సభ్యుడిగా పోటీచే సేందుకు సిద్ధమవుతున్న ఆశావహులు తమ బలాబలాల అంచనాల్లో నిమగ్నమయ్యారు. ఇందుకు సాయంత్రం వేళల్లో మద్యం పార్టీలు ఏర్పాటు చేస్తున్నారు. వీటివల్ల మనోడెవరు, పరాయివాడెవరో తెలుసుకునే ప్రయత్నం చేస్తున్నట్లుగా ఆశావహులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.తమ గ్రామంలో ఆరునెలల క్రితమే ఎన్నికల హడావిడి ప్రారం భమైందని, ప్రతి రోజూ పార్టీలు గుట్టుగా నడుస్తు న్నాయని మరికొ ందరు ఆశావాహువులతోపాటు గ్రామస్తులు చెబు తున్నారు.

ఆత్మహత్య చేసుకున్న వసీంఖాన్‌కు ఘన నివాళులు..

నవతెలంగాణ-చిట్యాల:



తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ కాంట్రాక్టు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులుగా విధులు నిర్వహి స్తున్న వసీంఖాన్ ఆర్థిక ఇబ్బం దులతో ఆత్మహత్య చేసుకు న్నాడని ఆయన మృతికి నిరస నగా రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు చిట్యాల సామాజిక ఆసుపత్రిలో నిరసన వ్యక్తం చేశారు. సూర్యాపేట ప్రభుత్వ హాస్పిటల్ లో కం ప్యూటర్ ఆపరేటర్‌గా విధులు నిర్వహిస్తున్న వసీంఖాన్ అనే ఉద్యోగి ఆదివారం ఆత్మహత్య చేసుకోవడంతో వారికి నివాళులర్పించారు. గత 3 మూడు నెలలుగా జీతాలు రాకపోవడంతో కుటుంబ పోషణ భారమై ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్య చేసుకున్నాడని తెలిపారు. ఈసందర్భంగా తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ కట్కూరి నరేందర్ మాట్లాడుతూ ప్రభుత్వం కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్‌లో పనిచేస్తున్న చిరు ఉద్యోగులకు ప్రతి నెల ఐదో తారీకు లోపు జీతాలు ఇచ్చే విధంగా ఏజెన్సీ వ్యవస్థను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఇలాంటి చావులకు తావివ్వకుండా ఉద్యోగుల జీతాలు ప్రతినెల ఇవ్వాలని, సమస్యలు పరిష్కరించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వివేక్. హెడ్‌నర్సు విజయకుమారి. రాష్ట్ర కార్యదర్శి కిషోర్, కవిత, రాజమౌళి, కృష్ణ. స్వామి, రమణ, కోమల, .రాజేష్, రాజన్న, స్టాఫ్‌నర్స్‌లు హాస్పటల్ సిబ్బంది పాల్గొన్నారు.

షేక్ వసీం కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

నవతెలంగాణ-భూపాలపల్లిటౌన్



ఆత్మహత్య చేసుకున్న షేక్ వసీం కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ ఔట్‌సోర్సింగ్ కాంటాక్ట్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు భిక్షపతి గౌడ్ అన్నారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మంగళవారం భూపాలపల్లి ప్రభుత్వ హాస్పిటల్స్ లో నిరసన తెలిపారు. అనంతరం సూపర్ ఇండెంటెంట్‌కు సకాలంలో జీతాలు చెల్లించాలని వినతిపత్రం ఇచ్చారు. ఈసందర్భంగా విలేకరులతో భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు భిక్షపతి గౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని హాస్పిటల్స్ మెడికల్ కాలేజీలలో ఉదయం ఒక గంటసేపు విధులు బహిష్కరించి సూర్యాపేట ఆసుపత్రిలో పనిచేస్తున్న షేక్ వసీమ్ కుటుం బ సభ్యులను ప్రభుత్వం ఆదుకోవాలని, ఔట్ సోర్సింగ్ కాంట్రాక్టు ఉద్యోగుల పెండింగ్ జీతాలు తక్షణమే విడుదల చేయాలని, శాంతియుతంగా నిరసన తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా కమిటీ ప్రధాన కార్యదర్శి ఎస్.వెంకట్, కోశాధికారి స్వప్నకుమారి, ప్రదీప్, కార్యవర్గ సభ్యులు రాజేంద్రప్రసాద్, తిలక్ సాయి, ప్రవీణ్, సుప్రియ, తదితరులు పాల్గొన్నారు.

నేడు జయశంకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో.. కంటి ఆపరేషన్లు

నవతెలంగాణ-మహదేవ్‌పూర్
జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని మహాముత్తారం మహదేవ్‌పూర్, కాటారం మండల ప్రజలకు తెలియజేయునది ఏమనగా ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం(నేడు) కంటి ఆపరేషన్ కి తీసుకు వెళ్లడం జరుగుతుందని, ఎవరైనా కంటి ఆపరేషన్ చేసుకోవాలనుకునే వారు 9391075767 మొబైల్‌నెంబర్‌లో సంప్రదించాలని జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ ఆయిల్ రమేష్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

ప్రభుత్వ పాఠశాలలో వైద్యశిబిరం.. మందుల పంపిణీ

నవతెలంగాణ-మహదేవ్‌పూర్/పలిమెల



అంబటిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ రఘురామన్ వైద్యాధికారి ఆధ్వర్యంలో మంగళవారం పలిమెల మండల పరిధిలోని నీలంపల్లి ఆరోగ్య ఉప కేంద్రం, ముకునూరు గ్రామంలో ఉన్న ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలను సందర్శించి. ఆశ్రమ పాఠశాల ఆవరణలో ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేసి, ఆశ్రమ పాఠశాలలో చదువుకుంటున్న పిల్లలను పరిశీలించి పరీక్షించి వారి రుగ్మతలను తెలుసుకొని ఉచిత మందులను పంపిణీచేశారు. అదేవిధంగా నేడు (ప్రపంచ దోమల నివారణ దినోత్సవం) పురస్కరించుకొని దోమలు పుట్టకుండా కుట్టకుండా చూసుకోవాలని, దోమలు చిన్నదే కదా అని అశ్రద్ధ చేస్తే వాటి అభివృద్ధి ఎక్కువై వాటి ఆహారం కొరకు మనలను కుట్టి రక్తం త్రాగి బ్రతుకుతుంది, దోమలు కుట్టి ప్రాణాలకు హాని కలిగిస్తాయని, దోమల ద్వారా డెంగ్యూ మలేరియా, చికెన్ గున్యా ఫైలేరియా లాంటి వ్యాధులు సంభవిస్తాయని, కావున ఇంటి పరిసరాలలో, గ్రామ పరిధిలో కాని నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని, ప్రతి మంగళవారం, శుక్రవారాల్లో డ్రై డే అనగా పొడి దినంగా పాటించాలని అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో హెచ్ఈఓ. సోనాలి, హెల్త్ విజిటర్ లక్ష్మి, హెల్త్ అసిస్టెంట్ సత్యనారాయణ, ఏఎన్ఎం ఆశావర్కర్లు పాల్గొన్నారు.

వృద్ధులకు వైద్యశిబిరం.. మందులు పంపిణీ..

నవతెలంగాణ-మహదేవ్‌పూర్



మహాదేవ్‌పూర్ గ్రామపంచాయతీ ఆవరణంలో ఆయుష్ శాఖ వారిచే మంగళవారం యునాని వద్ధాప్య వైద్య శిబిరం నిర్వహి ంచారు. ఈ కార్యక్రమం లో డీపీఎం చంద్ర, కార్యదర్శి కల్పన డాక్టర్ నూరిన గౌహర్, ఫార్మసిస్ట్ సునీత, ఎంఎన్ఓ శ్రీనివాస్, పీటీఎస్ మధుకర్‌లు పాల్గొనగా 50 సంవ త్సరాల పైబడిన వారికి ఉచితంగా పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు

మృతురాలి కుటుంబానికి ఆర్థికసాయం

నవతెలంగాణ-మహదేవ్‌పూర్
మహాదేవపూర్ మండలం చంద్రుపల్లి గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యురాలైన సోదరి దుర్గమ్మ క్యాన్సర్ వ్యాధితో మతి చెందారు. వారి కుటుంబాన్ని మహదేవ్‌పూర్ తాజా మాజీ జడ్పీటీసీ భర్త ప్రజా సేవకుడు గుడాల శ్రీనివాస్ పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఆయన వెంట స్థానిక కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
4
జనగామ
బుధవారం ఆగస్టు 21, 2024 www.navatelangana.com

తాగునీటి సరఫరాకు ఇబ్బందులు లేకుండా చూడాలి

- జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



నవతెలంగాణ-జనగామ

పట్టణ సమీపంలోని చీటాకోడూర్ రిజర్వాయర్ ను జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషాషేక్ మంగళవారం సందర్శించి, పరిశీలించారు. ఈ సందర్భంగా రిజర్వాయర్‌లోని నీటిమట్టం (ఇన్ ఫ్లో) పెరుగుదల వివరాలను సంబంధిత నీటిపారుదల అధికారులను అడిగి తెలుసుకున్నారు. అశ్వరావుపల్లి రిజర్వాయర్ నుంచి చీటాకోడూర్ రిజర్వాయర్‌కు సరైనవిధంగా నీటిపంపిణీ జరుగుతుందని, రోజుకు 5సెంటీమీటర్ల చొప్పున నీటిమట్టం పెరుగుతోందని, పట్టణ ప్రజలకు తాగునీటికి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన జాగ్రత్త చర్యలు చేపట్టాలని సూచించారు. తాగునీటి సరఫరా ట్యాంకులను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని సిబ్బందికి ఆదేశించారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట మునిసిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, నీటిపారుదల ఈఈ మంగీలాల్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నేటి నిరాహార దీక్షను జయప్రదం చేయండి

- టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్‌రావు

నవతెలంగాణ-జనగామ

ఆదర్శ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికై నేడు హైదరాబాద్‌లో నిర్వహించు నిరాహార దీక్షా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టీఎస్ యూటీఎఫ్ జనగామ జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ రావు కోరారు. మంగళవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన టీఎస్‌యూటీఎఫ్ ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మోడల్ స్కూల్ టీచర్ల బదిలీలు గత 13ఏళ్లుగా నిర్వహించకపోవడం చాలా ఇబ్బందికరంగా మారిందన్నారు. మోడల్‌స్కూల్‌లో పనిచేస్తున్న టీచర్లకి జీవో 317 అమలులో జాప్యం జరుగుతున్నదని, కనీసం ప్రతీనెలా జీతానికి నోచుకోవడం లేదని ఆవేదన వ్యక్తపరిచారు. అందుకని మోడల్ స్కూల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం ఆగస్టు 21న ఇందిరాపార్క్ హైదరాబాద్ వద్ద ఒకరోజు నిరాహార దీక్ష ఉద్యమ కార్యాచరణ చేపట్టినట్లు తెలిపారు. మోడల్ స్కూల్‌లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు బదిలీలు చేపట్టాలని, 010హెడ్ కింద జీతాలు ప్రతినెల 1వ తేదీన ఇవ్వాలని, హెల్త్ కార్డ్స్ ఇచ్చి ఉచిత వైద్యం కల్పించాలని, నోషనల్ సీనియారిటీ వర్తింపజేయాలని, కారుణ్య నియామకాలు ఇవ్వాలని తదితర డిమాండ్లతో దీక్షను చేపడుతున్నట్లు తెలిపారు.

ఈ దీక్షలకు అధిక సంఖ్యలో మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

కార్మికులకు ఉచిత వైద్య పరీక్షలు



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

లేబర్ కార్డు కలిగి ఉన్న భవన నిర్మాణ రంగ కార్మికులకు మంగళవారం మేజర్ గ్రామ పంచాయితీ కార్యాలయంలో ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు తాటికొండ మధు మాట్లాడుతూ రాష్ట్ర కార్మిక శాఖ సౌజన్యంతో కార్మికులకు నిర్వహిస్తున్న ఉచిత వైద్య పరీక్షలను కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. భవన నిర్మాణ కార్మిక సంఘం నుండి లేబర్ కార్డు పొందిన కార్మికులందరూ ఉచితంగా పరీక్షలుచేసుకోవచ్చన్నారు. ఈకార్యక్రమంలో వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన మోడల్ కాలనీవాసులు



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

మండల కేంద్రంలో మోడల్ కాలనీవాసులు మంగళవారం ఎమ్మెల్యే కడియం శ్రీహరిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కాలనీలో 211మందికి గతంలో కడియం హయాంలో 130మందికి ఇండ్లను మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం ప్రభుత్వ సహకారంతో మిగిలిన ఇండ్లు పూర్తి చేసుకునేలా సహకారం అందించాలని ఎమ్మెల్యే కడియంనుకోరగా సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అక్కనపల్లి అంజయ్య, యాకుబ్ పాషా, రాజు, విజయ్, సింగ్, ఆంజనేయులు, గట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

మురుగు కాలువలను పరిశీలించిన డీపీఓ



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

డివిజన్ కేంద్రంలో 16వ వార్డులో ఇటీవల నిర్మించిన మురుగు కాలువ దెబ్బతింది. ఈమేరకు మంగళవారం డీపీఓ స్వరూప పరిశీలించారు. గతం నుంచి ఈ వార్డులో సమస్య పేరుకుపోయిందని, త్వరలోనే పరిష్కరించనున్నట్లు పేర్కొన్నారు.టెక్నికల్ పరంగా సంబంధిత అధికారులతో చర్చించి, వర్షంతో నిలిచిన మురుగునీటిని తొలగించి, సైడ్‌కాలువను కూడా పునర్నిర్మాణం చేసి, కాలనీ వాసులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తామని అన్నారు. ప్రతీఒక్కరూ ఇంటి నుంచి వెలువడే నిరుపయోగమైన నీటి కోసం ఇంకుడుగుంతలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఈఓ సత్యనారాయణ, సిబ్బంది శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఫోటోగ్రాఫర్లు సమాజానికి ఆదర్శంగా ఉండాలి



నవతెలంగాణ-పాలకుర్తి

ఫోటోగ్రాఫర్లు సమాజానికి ఆదర్శంగా అందమైన సన్నివేశాలను కెమెరాలు బంధించాలని ఎస్సై ఎం లింగారెడ్డి సూచించారు. 185వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం మండల కేంద్రంలో గల సోమేశ్వరఫంక్షన్ హాల్లో ఫోటోగ్రాఫర్ల సంఘం మండల అధ్యక్షుడు రాపోలు రాంబాబు అధ్యక్షతన ఫోటోగ్రఫీ వేడుకల దినోత్సవాన్నిఘనంగా నిర్వహించారు. అనంతరం సీనియర్ ఫోటోగ్రాఫర్ ప్రదీప్‌గౌడ్‌ను జిల్లా ఫోటోగ్రాఫర్ల సంఘం ఉపాధ్యక్షుడు కలిసి ఘనంగా సన్మానించి మెమొంటోను అందజేశారు. ఈ సందర్భంగా ఎస్సై లింగారెడ్డి మాట్లాడుతూ నైపుణ్యతతో కూడుకున్నదని అన్నారు. అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నప్పటికీ నైపుణ్యతతో ఫోటోగ్రాఫర్ వృత్తిని కొనసాగించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల గౌరవ అధ్యక్షుడు ఎడవెల్లి వెంకన్న, గజ్జి రాజు, గుడికందుల నరేష్, చిలిముల్ల బాబు, ఇల్లందుల అశోక్, చిన్నబోయిన అశోక్, రాపోలు లక్ష్మణ్, మాధురి శ్రీనివాస్, మహేష్, వాసు, స్వామి, శేఖర్, సోమేశ్ బాబు, మధు, సతీష్, శ్రీకాంత్, రమేష్ పాల్గొన్నారు.

దేవాదుల కాలువ ద్వారా సాగునీటి విడుదల

పాలకుర్తి, దేవరుప్పుల మండలాలకు అందిన గోదావరి జలాలు



నవతెలంగాణ-పాలకుర్తి

రైతులకు అండగా పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి నిలిచారని రైతులు వేసిన పంటలు ఎండిపోకుండా వాటిని కాపాడేందుకు యుద్ధ ప్రాతిపదికన దేవాదుల కాలువ ద్వారా గోదావరి జలాలను విడుదలకు చర్యలు చేపట్టడంతో పాలకుర్తి, దేవరుప్పుల మండలాలకు గోదావరి జలాలు అందాయని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో గల కాంగ్రెస్ పార్టీ కార్యాల యంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి గౌడ్, కొడకండ్ల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు లతో కలిసి ఆయన మాట్లాడుతూ గత 15 రోజులుగా వర్షాలు లేకపోవడంతో పంటలు ఎండిపోయే ప్రమాదం ఉందని రైతులు ఆవేదన చెందడంతో పాటు దేవాదుల వరద కాలువ ద్వారా గోదావరి జలాలు అందించాలని రైతులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వెళ్లగా స్పందించిన ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డితో పాటు కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డిలు గోదావరి జలాలను విడుదల చేయాలని సాగునీటి శాఖ అధికారులను ఆదేశించడంతో అధికారులు నీటిని విడుదల చేశారని తెలిపారు.

అధికారులు సాగునీటిని విడుదల చేయడంతో గోదావరి జలాలు పాలకుర్తి, దేవరపుల మండలాలకు చేరాయని తెలిపారు.

అర్హులైన రైతులందరికీ రుణమాఫీ ....

అర్హులైన రైతులందరికీ రుణమాఫీ చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ స్పష్టంచేశారు. ప్రతి కుటుంబానికి రుణమాఫీ చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు. రుణమాఫీచేసి రైతులను ఆదుకోవడం కాంగ్రెస్ పార్టీకే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బైరు భార్గవ్, ఆలయ కమిటీ మాజీ చైర్మన్ చిలువేరు కష్ణమూర్తి, మాజీ ఎంపీపీలు గడ్డం యాకసోమయ్య, కారుబోతుల శ్రీనివాస్, జలగం కుమార్, గుగ్గిళ్ళ ఆదినారాయణ, గోనే మహేందర్ రెడ్డి, బండిపెల్లి మనమ్మ లావుడియా భాస్కర్ నాయక్, గాదపాక భాస్కర్, మాదాసు హరీష్, బైకానీ బలేష్ యాదవ్, జిల్లా నాయకులు నలమాస రమేష్ గౌడ్, బొమ్మగాని భాస్కర్ గౌడ్, ఏలూరి యాకన్న, బానోతు కిషన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

వర్షాలపట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలి

- పెండింగ్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి
- జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్‌బాషా షేక్



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

భారీ, అతిభారీవర్షాలు, ధరణిపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హైదరాబాద్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయం నుంచి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి మంగళవారం జిల్లాల కలెక్టర్లతో సమీక్ష సమావే శం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనగామ కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరం నుంచి అదనపు కలెక్టర్లు పింకేష్ కుమార్, రోహిత్ సింగ్, సంబంధిత అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్‌బాషా షేక్ పాల్గొన్నారు.

ఈ వీడి యో కాన్ఫరెన్స్ అనంతరం సంబంధిత అధికారులతో కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సమావేశం నిర్వహించి, దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వచ్చే ఐదు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రాణనష్టం, ఆస్తి నష్టం జరగకుండా అధికార యంత్రాంగమంతా తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఎల్ఆర్ఎస్ పై ఆర్‌ఐలు, ఎంపీఓలకు శిక్షణ కార్యక్రమాలను నిర్వహించాలని, ఈనెల 23న మేధావులు, తహసీల్దార్లు, ఆర్డీఓలు, సీనియర్ అధికారులతో రెవెన్యూ యాక్ట్‌పై కన్సల్టేషన్ వర్క్‌షాప్‌ను ఏర్పాటు చేయాలని సూచించారు. ధరణిదరఖాస్తుల్లో వివిధ మాడ్యూల్స్ (డేటాకరెక్షన్స్, సక్సెషన్,మ్యుటేషన్, టీఎం 33)లలో పెండింగ్‌లో ఉన్నవాటిని వెంటనే పరి ష్కరించాలని తెలిపారు. ఈ వీసీలో ఆర్డీఓ వెంకన్న, డీపీఓ స్వరూప, జెడ్పీ సీఈవో సరిత, డీఆర్డీఓ వసంత, మునిసిపల్‌కమిషనర్ వెంకటేశ్వర్లు,అధికారులు పాల్గొన్నారు.

రుణమాఫీ చేసి రైతులకు కొత్త రుణాలు ఇవ్వాలి

- రైతుసంఘం ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా



నవతెలంగాణ-జనగామ

2014-2023 ఏళ్ల మధ్య రుణంపొందిన రైతుల రుణాలను మాఫీ చేసి కొత్త రుణాలివ్వాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర రాష్ట్ర కమిటీ సభ్యులు మోకు కనకారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా చందునాయక్‌లు డిమాండ్ చేశారు. తెలంగాణ రైతుసంఘం ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక జిల్లా కలెక్టరేట్ ఎదుట రైతులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు రాపర్తి సోమయ్య అధ్యక్షత వహించగా మోకు కనకారెడ్డి, చందునాయక్‌లు మాట్లాడుతూ ఎలాంటి షరతులు లేకుండా రూ.2 లక్షల రుణమాఫీ చేసి వారిని రుణముక్తి చేయాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కేరళ తరహా రుణ విమోచన చట్టం తీసుకురావాలి అని డిమాండ్ చేశారు. రైతులు పండించిన అన్నిరకాల పంటలకు ప్రతి క్వింటాల్‌కు రూ.1000లు బోనస్ ఇవ్వాలన్నారు. రైతుభరోసా నిధులను విడుదల చేసి రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయాలని డిమాండ్ చేశారు. చిన్నచిన్న సాంకేతిక కారణాలను సాకుగా చూపి ప్రభుత్వం రుణమాఫీ నుండి తప్పించుకోవాలని చూస్తుందని విమర్శించారు. ప్రధానంగా ఆధార్ నెంబరు, బ్యాంక్ ఖాతాల్లో కొంతమేరకు తప్పులు, సాంకేతిక సమస్యలు ఉన్నా యని పరిష్కారం చేస్తామని పేరుతో రైతులు ఖాతాల్లో రుణమాఫీ డబ్బులు జమ చేయకుండా కాలయాపన చేస్తుందన్నారు. ప్రభుత్వం ఇప్పటికే మూడు విడతలుగా రుణమాఫీ చేసి నాలుగో విడత కూడా చేస్తామని చెప్పి కాలయాపన చేయడం సిగ్గుచేటన్నారు.

రైతులు కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహిస్తున్నారని కాబట్టి మండలానికి ఒక అధికారిని కేటాయించినట్లు ప్రకటించారని వాస్తవానికి క్లస్టర్ల వారిగా గ్రామాల వారిగా ఎంతమందికి రుణమాఫీ సమస్యలు ఉన్నాయి అని గ్రామసభల ద్వారా పరిష్కారం చేసుకునే అవకాశం ఉందన్నారు. కాబట్టి తక్షణమే జిల్లా కలెక్టర్ స్పందించి జిల్లాలోని అన్ని గ్రామాలలో గ్రామసభలు నిర్వహించి సమస్యను పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మంగ వీరయ్య, జిల్లా సహాయ కార్యదర్శి రామావత్ మీట్యా నాయక్, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సింగారపు రమేష్, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు తోటి దేవదానం, తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అజ్మీర సురేష్ నాయక్, సంఘం జిల్లా కమిటీ సభ్యులు కాసాని పుల్లయ్య, రైతులు కరే రాములు, కర్రే బీరయ్య, వెంకటేష్, రాజకుమార్, అపరాధపురాజు రైతులు తదితరులు పాల్గొన్నారు.

తరతరాల అణచివేతను బీసీలు ఎదిరించి పోరాడాలి



నవతెలంగాణ-జనగామ

సమాజ హితం కోసం తరతరాలుగా సేవ చేస్తున్న బీసీలను ఈ దేశ పాలకులు అన్నిరంగాల్లో అణచివేస్తున్నారని దీనిని ఎదిరించాలని ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్ అసోసియేషన్ రాష్ట్రనాయకులు సాయినిసరేందర్ అన్నారు. మంగళవారం జనగామ జిల్లా కేంద్రంలోని కోర్టు బార్ అసోసియేషన్ లో జనగామ బార్ అధ్యక్షులు ఎలగందుల చంద్రరుషి అధ్యక్షతన బీసీ సమస్యలపై ఈ నెల 25న హైదరాబాద్‌లోని జవహర్‌లాల్ నెహ్రూ ఫైన్‌ఆర్ట్స్ ఆడిటోరియంలో జరుగు ఓబిసి న్యాయవాదుల రాష్ట్ర సదస్సు వాల్‌పోస్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాదులో నిర్వహించి ఈ సదస్సులో న్యాయవాదులు పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ కోసం తెలంగాణ న్యాయవాదులు పోరాటం చేసినట్లుగా బీసీల విముక్తి కోసం బీసీ న్యాయవాదులు పోరాడాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో ఐఎల్‌పిఎ రాష్ట్ర నాయకులు మాధవ కృష్ణ, సిక్కుల్ల బిక్షమయ్య, పూస మల్లేష్, జనగామ బార్ అసోసియేషన్ అధ్యక్షులు చంద్ర రుషి, ప్రధాన కార్యదర్శి నక్క సిద్దులు యాదవ్, ఉపాధ్యక్షులు బాలకిషన్ గౌడ్, కోశాధికారి చెరుకు చంద్రశేఖర్, క్రీడాకార్యదర్శి పసునూరిమురళీ, ఈసి మెంబర్ మధుసూదన్ న్యాయవాదులు మంచాల రవీందర్, గాజుల రవీందర్, సిద్ధిరాములు, హరీష్, స్వప్న, జ్యోత్స్న,ఉమాదేవి, నరసింహ, రవి కుమార్, ముజీబ్, పానుగంటి శ్రీనివాస్, కోట శంకర్, రాజశేఖర్, బాలరాజు, నరసింహ, రవి, స్వామి, సుదర్శన్, కవిత, రేణుక, రాధిక, రేఖ తదితరులు పాల్గొన్నారు.

చేనేత, టెక్స్ టైల్ టెక్నాలజీ డిప్లొమాకు దరఖాస్తుల స్వీకరణ

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

చేనేత, టెక్స్ టైల్ టెక్నాలజీ మూడేళ్ల డిప్లొమా కోర్సులో ప్రవేశం కొరకు అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్‌బాషా షేక్ మంగళవారం తెలిపారు. పదవ తరగతి, తత్సమానమైన పరీక్షలో ఉత్తీర్ణులైన వారు అర్హులని, ఈనెల 31 వరకు పూర్తి చేసిన దరఖాస్తులు వ్యక్తిగతంగా గాని, రిజిస్టర్ పోస్టు ద్వారా గాని, హైదరాబాద్ లోని నాంపల్లిలో చేనేత భవనం, 3వ అంతస్తులో ఉన్న చేనేత, జౌళిశాఖ, కమిషనర్ కార్యాలయములో లేదా జిల్లాలోని కలెక్టర్ కార్యాలయంలో ఉన్న సహాయ సంచాలకులు, చేనేత జౌళిశాఖ, జనగామ వారి కార్యాలయంలో అందచేయాలన్నారు. దరఖాస్తు పొందుటకు హిమజ కుమార్, ఓఎస్‌డీ నెంబర్ 9030079242లో పూర్తి వివరాలకు tsht.telangana.gov.in వెబ్‌సైట్‌లో సంప్రదించాలన్నారు.

అర్హులైన రైతులందరికీ రుణమాఫీ వర్తింపజేయాలి

- బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రైతు వేదిక ముందు ధర్నా



నవతెలంగాణ-పాలకుర్తి

అర్హులైన రైతులందరికీ ఎలాంటి షరతులు లేకుండా రుణమాఫీ వర్తింపచేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు పసునూరి నవీన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అర్హులైన రైతులందరికీ రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం మండల కేంద్రంలో గల రైతువేదిక ముందు మాజీఎంపీపీ నల్లనాగిరెడ్డి, మాజీ జెడ్పీటిసి పుస్కూరి శ్రీనివాసరావు, పాలకుర్తి సొసైటీ చైర్మన్ బొబ్బల అశోక్ రెడ్డి, రైతుబంధు సమితి జిల్లా మాజీ డైరెక్టర్ జరుపుల బాలు నాయక్, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి మాచర్ల ఎల్లయ్యలతో కలిసి బిఆర్ఎస్ శ్రేణులు ధర్నా ధర్నా నిర్వహించారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని వ్యవసాయశాఖ ఉపసంచాలకులు అజ్మీర పరశురాం నాయక్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ధర్నా కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల నాయకులు పాము శ్రీనివాస్, లావుడియా దేవా నాయక్, ధారావత్ దేవా నాయక్, బానోతు యాకునాయక్, లావుడియా దేవేందర్ నాయక్, నీరటి సోమయ్య, కర్ర రవీందర్, దిండిగాల వెంకన్న, గాదపాక శ్రీనివాస్, వీరమనేని తిమ్మారావు, ఒంటెల మహేందర్రెడ్డి, ఎడవల్లి రమేష్, బెల్లి సోమయ్య, కృష్ణమూర్తి పాల్గొన్నారు.

రజకులను బహిష్కరించిన వారిని అరెస్టు చేయాలి



నవతెలంగాణ-పాలకుర్తి రూరల్

ఇటీవల నిజామబాద్ రూరల్ జక్రాన్ పల్లి మండల కేంద్రంలో 8 నెలల నుంచి రజకులపై జరుగుతున్న సాంఘిక బహిష్కరణ వెంటనే ఎత్తివేసి సంబందిత కమిటి సభ్యులను అరెస్ట్ చేసి చట్టపరంగా శిక్షించాల జనగామ జిల్లా రజక వృత్తిదారులసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఏదునూరి మదార్ డిమాండ్ చేశారు. మంగళవారం పాలకుర్తిలో సంఘం ఆధ్వర్యంలో వీరనారి రైతాంగ సాయుధ పోరాటయోధురాలు చాకలి ఐలమ్మ కాంస్య విగ్రహం దగ్గర సాంఘిక బహిష్కరణ విధించిన అగ్రకుల నాయకులను వెంటనే అరెస్టు చేయాలని ఫ్లెకార్డులతో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు లొంక ఐలయ్య, మండల ఉపాధ్యక్షులు జ్యోతి యాదగిరి, పాలకుర్తి టౌన్ నాయకులు చిట్యాల వెంకన్న, మండల నాయకులు పోలాస వేణు ,చిట్యాల నాగన్న, రాచూరి రాజు, పరశురాములు, ఎల్లయ్య, రాములు పాల్గొన్నారు.

దివ్యాంగులకు సదరం స్లాట్ బుకింగ్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

దివ్యాంగుల రెన్యువల్ కొరకు సదరం క్యాంపులో స్లాట్ బుకింగ్ చేసుకోవాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎన్.వసంత మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రెన్యువల్ ఆర్థోపెడిక్ 10, మానసిక వికలాంగుల రెన్యువల్ 3, (ఎంఆర్) రెన్యువల్ 4, కొత్తవారు 8 ఖాళీలు ఉన్నట్లు పేర్కొన్నారు. వికలాంగులు కొత్తవారికి మీ- సేవలో స్లాట్ బుకింగ్ నిరంతర ప్రక్రియ అని అందుబాటులో ఉన్న మీ-సేవ కేంద్రాలలో స్లాట్ బుకింగ్ ప్రతిరోజు ఉంటుందన్నారు. అర్హులైన వికలాంగులు సమీపంలోని మీ-సేవ కేంద్రాలలో స్లాట్ బుక్ చేసుకోగలరని ఆమె కోరారు.

పాలకుర్తి పోలీస్‌సర్కిల్‌కు సిబ్బంది కొరత !

- బదిలీలే తప్ప భర్తీలు లేవు
- పాలకుర్తి సర్కిల్ పరిధిలో ఖాకీల ఖాళీలే ఎక్కువ
- సిబ్బంది లేక సీఐ కార్యాలయం వెలవెల
- ఎస్సై లేని కొడకండ్ల పోలీస్ స్టేషన్ !
- చాలీచాలని సిబ్బందితో విధులు
- పని భారంలో పోలీసు సిబ్బంది

నవతెలంగాణ-పాలకుర్తి

శాంతి భద్రతలను అరికట్టడంతో పాటు అసాంఘిక కార్యక్రమాలను అరికట్టేందుకు, దొంగతనాలను నివారించేందుకు, చైన్ స్నాచింగ్ లను చేదించేందుకు, ప్రజలకు మనోధైర్యాన్ని కల్పించేందుకు అందుబాటులో ఉండాల్సిన రక్షకభటలు అందుబాటులో లేకపోవడంతో ప్రజలు భయభ్రాంతులకు గురవుచున్నారు. పాలకుర్తి పోలీస్ సర్కిల్ పరిధిలో పాలకుర్తి, కొడకండ్ల, దేవరుప్పుల మండలాలు ఉండగా సర్కిల్ పరిధిలో సిబ్బంది కొరత ఎక్కువగా ఉండడం గమన హారం. మూడు పోలీస్ స్టేషన్లకు సిబ్బంది పూర్తిస్థాయిలో లేకపోవడంతో చాలీచాలని సిబ్బంది విధులు నిర్వహించడంతో పోలీసులకు పని భారంగా మారింది. సెలవులను సద్వినియోగం చేసుకునే పరిస్థితి లేదు. సరిపడా పోలీస్ సిబ్బంది లేకపోవడంతో విరామం లేకుండా విధులు నిర్వహించే పరిస్థితి దాపురించింది. సిబ్బంది లేక ఫిర్యాదులు అందిన పరిష్కారానికి నోచుకోవడం లేదు. సరిపడా సిబ్బంది లేకపోవడంతో దొంగతనాలు ఎక్కువగా జరుగుచున్నాయని సమాచారం. పాలకుర్తి సర్కిల్ పరిధిలో ఉన్న మూడు పోలీస్‌స్టేషన్లలో బదిలీలే తప్ప భర్తీలు కానీ పరిస్థితి. పాలకుర్తి సీఐ ఇటీవలే రోడ్డు ప్రమాదంలో గాయపడడంతో పాటు సిఐ కార్యాలయంలో పనిచేస్తున్న సిబ్బంది బదిలీపై వెళ్లడంతో సీఐ కార్యాలయం వెలవెల పోతుంది. వరంగల్ కమిషనరేట్ పరిధిలోగల అర్బన్ పోలీస్ స్టేషన్లకు వైపు సిబ్బంది చూస్తున్నారు తప్ప రూరల్ పోలీస్ స్టేషన్లకు వచ్చేందుకు ఇష్టపడడం లేదని తెలిసింది. ప్రతి పోలీస్ స్టేషన్లో పదుల సంఖ్యలో కానిస్టేబుల్‌లు ఉండాల్సి ఉండగా కేవలం 4 గురు లేదా 5 గురు సిబ్బందితో పోలీస్ స్టేషన్లో పనిచేయడం భారంగా మారిందని సమాచారం. పోలీస్ స్టేషన్లకు సరిపడా



సిబ్బంది ఉంటేనే నేరాలను నివారించేందుకు సాధ్యపడుతుంది.

పాలకుర్తి సర్కిల్ ....

పాలకుర్తి, కొడకండ్ల, దేవరుప్పుల మండలాలతో పాలకుర్తి సర్కిల్ కార్యాలయం పాలకుర్తిలో ఏర్పాటు చేశారు. పాలకుర్తి సిఐగా పనిచేస్తున్న గట్ల మహేందర్ రెడ్డి ఇటీవలే జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడడంతో సెలవులో ఉన్నారు. మూడు పోలీస్ స్టేషన్లో సమాచారాన్ని ఎప్పటికప్పుడు తీసుకునేందుకు పనిచేస్తున్న ఇద్దరు పోలీస్ కానిస్టేబుల్ లతో పాటు ఇద్దరు గన్మెన్లు, ఒక డ్రైవరు బదిలీ కావడంతో సీఐ కార్యాలయంలో అన్ని ఖాళీలే ఉన్నాయి. సీఐ కార్యాలయం పని భారం అంతా పాలకుర్తి పోలీస్ స్టేషన్ సిబ్బంది చేస్తున్నారు.

పాలకుర్తి పీఎస్‌లో19 పోలీస్ కానిస్టేబుల్ పోస్టులు ఖాళీలే

జనగామ జిల్లాలోనే పాలకుర్తి 36 గ్రామపంచాయతీలతో అతిపెద్ద పోలీస్ స్టేషన్ ఉంది. పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంతోపాటు పాలకుర్తి సర్కిల్ కార్యాలయం పాలకుర్తి లోనే ఉంది. పాలకుర్తిలో నిత్యం అనేక కార్యక్రమాలు జరుగుచుంటాయి. పాలకుర్తి మండలంలో ఇటీవలే కాలంలో సైబర్ నేరాలు ఎక్కువగా జరుగుతున్నాయి. పాలకుర్తి పోలీస్ స్టేషన్ లో ఎస్సై తో పాటు 29 మంది పోలీస్ కానిస్టేబుళ్లు విధుల్లో ఉండాల్సి ఉండగా 16 పోలీస్ కానిస్టేబుల్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. హెడ్ కానిస్టేబుల్ పోస్టులు 3, కానిస్టేబుల్ 16 పోస్టులు ఖాళీగా ఉండటంతో కేవలం పోలీస్ స్టేషన్లో 9 మంది మాత్రమే అందుబాటులో ఉన్నారని తెలిసింది. 9 మందిలో ఇద్దరు పోలీస్ కానిస్టేబుళ్ల వర్ధన్నపేట ఏసీపీకి అటాచ్, ఒక కానిస్టేబుల్ రఘునాథ్ పల్లి పోలీస్ స్టేషన్ అటాచ్, ఒక కానిస్టేబుల్ కోర్టు డ్యూటీ, ఒక కానిస్టేబుల్ మహిళ ఉండగా కేవలం ఐదుగురు పోలీసు సిబ్బందితో మాత్రమే పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్నారని విశ్వసనీయ వర్గాల సమాచారం. మండలంలో గస్తీ నిర్వహించేందుకు సరిపడా సిబ్బంది లేకపోవడంతో ఇదే అదునుగా గుర్తు తెలియని ముఠా దొంగతనాలకు పాల్పడుచున్నారని తెలిసింది. పాలకుర్తి పోలీస్ స్టేషన్లో రెండవ ఎస్సైగా పనిచేస్తున్న ఓ ఎస్ ఐ కి ఆరోగ్యం సహకరించకపోవడంతో త్వరలో సెలవుల్లో వెళుతున్నట్లు సమాచారం.

ఎస్సై లేని కొడకండ్ల పోలీస్ స్టేషన్ ...

పాలకుర్తి సర్కిల్ పరిధిలోగల కొడకండ్ల పోలీస్ స్టేషన్ ఎస్ఐగా పనిచేసిన బండి శ్రావణ్ కుమార్ బదిలీపై జనగామ జిల్లాలోని లింగాల ఘనపురం ఎస్సైగా బదిలీ కావడంతో కొడకండ్ల పోలీస్ స్టేషన్ కు ఎస్సై లేకపోవడంతో ఇంచార్జి పాలన కొనసాగుతుంది. కొడకండ్ల పోలీస్ స్టేషన్లో ఎస్ఐ పోస్టు ఒకటి ఖాళీగా ఉండటంతో పాటు హెడ్ కానిస్టేబుల్ పోస్టు ఒకటి, కానిస్టేబుల్ పోస్టులు 14 ఖాళీగా ఉన్నాయని తెలిసింది. కేవలం ఏడుగురు పోలీస్ సిబ్బంది మాత్రమే పోలీస్ స్టేషన్లో ఉన్నారని సమాచారం. ఏడుగురు కానిస్టేబుల్ లలో ఒకరు కే యూ సి డిప్యూటేషన్, మరొకరు కోర్టు డ్యూటీలో, మరో ఇద్దరు కానిస్టేబుళ్ల వర్ధన్నపేట ఏసీబీకి అటాచ్గా వెళ్లారని సమాచారం.

దేవరుప్పుల పోలీస్ స్టేషన్‌లో ....

దేవరుప్పుల మండలంలో ప్రధాన జాతీయ రహదారి ఉండడం, నిత్యం రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుచుంటాయి. ప్రమాదాల నివారణలో పోలీసులు ప్రజలను చైతన్యం చేస్తూ నివారించేందుకు కృషి చేయాల్సి ఉండగా సరిపడా పోలీస్ సిబ్బంది లేకపోవడంతో ప్రమాదాలు ఎక్కువగా జరుగుచున్నాయని సమాచారం. దేవరుప్పుల పోలీస్ స్టేషన్ లో ఇద్దరు ఏఎస్ఐలకు బదులు ఒక్కరే ఉన్నారని సమాచారం. ఇద్దరూ హెడ్ కానిస్టేబుల్, 13 మంది కానిస్టేబుళ్ల పోస్టులు ఖాళీగా ఉన్నాయని తెలిసింది. దేవరుప్పుల పోలీస్ స్టేషన్లో 8 మంది మాత్రమే కానిస్టేబుళ్ల విధులు నిర్వహిస్తుండగా ఇద్దరూ వర్ధన్నపేట ఏసీబీ కి అటాచ్ వెళ్లగా, ఒక్కరు కోర్టు డ్యూటీలో ఉండడంతో కేవలం ఐదుగురు పోలీస్ సిబ్బంది మాత్రమే పోలీస్ స్టేషన్ లో పనిచేస్తున్నారని విశ్వాసనీయ వర్గాల సమాచారం. ప్రమాదాలను నివారించడంతోపాటు శాంతిభద్రతలను అదుపులోకి తీసుకురావడానికి పాలకుర్తి సర్కిల్ పరిధిలో గల పోలీస్ స్టేషన్ కు సరిపడా సిబ్బందిని నియమించేందుకు పోలీస్ ఉన్నతాధికారులు చర్యలు చేపట్టాలని సర్కిల్ ప్రజలు కోరుచున్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబాబాద్
బుధవారం ఆగస్టు 21, 2024 www.navatelangana.com

బాధ్యతలు స్వీకరించిన ఏఈవోలు

నవతెలంగాణ-పెద్దవంగర:

మండలంలోని అవుతాపురం క్లస్టర్ ఏఈవో గా విశ్వశాంతి, చిట్యాల క్లస్టర్ ఏఈవో గా గడల రాజు పెద్దవంగర రైతు వేదిక లో మంగళవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. గతంలో విశ్వశాంతి నర్సంపేట, రాజు గూడూరు ఏఈవో లు గా పని చేస్తూ, బదిలీ పై పెద్దవంగర కు వచ్చారు. అనంతరం వీరు మండల వ్యవసాయ అధికారి గుగులోత్ స్వామి ని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఏవో స్వామి మాట్లాడుతూ.. ఏఈవో నిత్యం రైతులకు అందుబాటులో ఉంటూ, వారి సందేహాలను నివృత్తి చేయాలన్నారు. రుణమాఫీ కాని రైతులు పెద్దవంగర ఏఈవో 7288891726, అవుతాపురం ఏఈవో 7288891725, చిట్యాల ఏఈవో 7288891724 లను సంప్రదించాలని సూచించారు.

మున్సిపాలిటీలో వెంచర్లు లేఅవుట్లు గ్రీన్ ల్యాండ్ వివరాలు తెలుపాలి

కమిషనర్‌కు వినతి

నవతెలంగాణ-తొర్రూరు



కొత్తగా మున్సిపాలిటీ ఏర్పడిన నాటినుండి నేటి వరకు తొరూరు పట్టణ కేంద్రంలో వెలసిన వెంచర్లు, లేఅవుట్లు, మునిసి పాలిటీకి అందజేసిన గ్రీన్ ల్యాండ్ వివరాలను తెలియ జేయాలని సేవాలాల్ సేన తొర్రూరు మండల ఇన్చార్జి జాటోత్ సురేష్ నాయక్ అన్నారు. మంగళవారం జాటోత్ సురేష్ నాయక్ మున్సిపా లిటీలోని వెంచర్లు లేఅవుట్లు మున్సిపాలిటీకి అందజేసిన గ్రీన్ ల్యాండ్ వివరాలు రాతపూర్వకంగా అందజేయాలని మున్సిపల్ కమిషనర్ శాంతి కుమార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సురేష్ నాయక్ మాట్లాడుతూ 2018 నుండి నేటి వరకు తొర్రూరు పట్టణ పరిధిలో వ్యవసాయ ఆధారిత భూములు గా ఉన్న వాటిని వెంచర్లు చేసి సొమ్ము చేసుకుంటున్నారు తప్ప మునిసిపాలిటీకి గ్రీన్ ల్యాండ్ ఇచ్చిన దాఖలాలు లేవని... ఈ విషయంపై ఇప్పటికి వరకు ముగ్గురు కమిషనర్లు మారారని ఆ ముగ్గురికి పలుమార్లు విన్నవించిన ఎలాంటి సమాచారం అందించక పోగా వెంచర్లపై చర్యలు తీసుకున్న దాఖలాలు కూడా లేవని అన్నారు. ఇప్పటికైనా నూతనంగా వచ్చిన కమిషనర్ ఇలాంటి అక్రమ వెంచర్లపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరారు. వెంచర్లు లేఅవుట్ల విషయంలో మునిసిపాలిటీకి గ్రీన్ ల్యాండ్ వచ్చే విధంగా కృషిచేసి ప్రభుత్వానికి ఆదాయం చేకూర్చాలని కోరారు.

రూ.రెండు లక్షల లోపు రైతులకు రుణమాఫీ పూర్తి

ఇప్పటివరకు మాఫీ చేసిన సొమ్ము 29 కోట్లు

మండల వ్యవసాయ అధికారి: పి. వాహిని

నవతెలంగాణ-దంతాలపల్లి

రాష్ట్ర ప్రభుత్వం రెండు లక్షల వరకు రుణమాఫీ ప్రక్రియను పూర్తి చేసింది. తొలి విడతలో లక్ష వరకు, రెండో విడతలో లక్షన్నర వరకు, మూడవ విడుతల రెండు లక్షల వరకున్న బకాయిలను మాఫీ చేసింది. అయితే ఈ కేటగిరీలో ఇంకా కొందరు రైతులు మిగిలిపోయారు. రేషన్ కార్డు లేని, సాంకేతిక సమస్యలతో అనర్హుల జాబితాలో చేరిన రైతులకు ఇంకా రుణమాఫీ చేయాల్సి ఉంది. ఈ మూడు కేటగిరిలో కలిపి ఇప్పటివరకు 2620 మంది రైతులకు 29 కోట్ల రూపాయలు మాఫీ చేశారు, రెండు లక్షల కంటే ఎక్కువ అప్పు ఉన్న రైతులతో పాటు మొదటి మూడు స్లాబుల్లో మిగిలిపోయిన రైతులకు నాలుగో విడతల్లో రుణమాఫీ చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. కాగా... నెల రోజుల క్రితం ప్రభుత్వం రుణమాఫీ ప్రక్రియను ప్రారంభించింది. జూలై 15న మార్గదర్శకాలతో కూడిన జీవోను విడుదల చేసింది. జూలై 18న మొదటి విడత, 30న రెండవ విడత, ఆగస్టు 15న మూడో విడత రుణమాఫీ చేసింది.

వాగు పై బ్రిడ్జి లేక రైతుల అవస్థలు

ప్రభుత్వం స్పందించి బ్రిడ్జి నిర్మించాలి

నవతెలంగాణ-బయ్యారం:



రైతులు తమ పొలాల్లో పంట సాగు చేయాలి అంటే వాగు దాటాల్సిందే. ప్రతి సంవత్సరం ప్రమాదకరంగా వాగు దాటుతూ రైతులు తమ వ్యవసాయాన్ని కొనసా గిస్తున్నారు. ఎన్నిసార్లు ప్రజాప్రతి నిధులకు, అధికారులకు విన్నవించుకున్న పట్టించుకున్న పాపాన పోలేదు. బ్రతుకు దేవుడా అంటూ వ్యవసాయం చేయాలంటే వాగు దాటుతూ ప్రాణాపాయ స్థితిలో ప్రయాణించి వ్యవసాయం కొనసాగిస్తున్నారు. ఈ సంఘటన మండలంలోని కాచినపల్లిలో ప్రతి ఏటా కొనసాగుతున్న వైనం. మండలంలోని కాచినపల్లిలో ఉన్న రైతులకు తమ భూములు కొత్తగూడెంలో ఉన్నాయి. ఈ రెండు గ్రామాల మధ్యలో వాగు ఉంటుంది. పొలాల్లోని మొక్కజొన్న చేను దగ్గరికి వెళ్లాలంటే కర్రల సహాయంతో వాగు దాటుతారు. గత ఎమ్మెల్యేకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్న పట్టించుకో లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి బ్రిడ్జిని నిర్మించాలని రైతులు కోరుతున్నారు.

దోమల నివారణ చర్యలు చేపట్టాలి..

జెడ్పి సీఈవో పి.నర్మద

నవతెలంగాణ-మరిపెడ



పారిశుద్ధ్య పనులు వేగవంతం చేసి దోమల నివారణ చర్యలు చేపట్టాలని జెడ్పి సీఈవో పి నర్మద అధికారులను ఆదే శించారు. మంగళవారం మరిపెడ మండలంలోని ఆనేపురం ఉమ్మడి గ్రామ పంచా యతీ పరిధిలో ఆమె పర్యటించారు. శానిటేషన్ పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. సైడ్ కాల్వల పూడికతీత తీయించాలని, పిచ్చి మొక్కలు తొలగించి, దోమల నివారణ కోసం ఫాగింగ్ నిర్వహించాలన్నారు. గ్రామంలోని వీధిలైట్లు వెలిగేటట్లు చూడాలని స్థానిక కార్యదర్శులకు ఆమె సూచించారు. జిల్లావ్యాప్తంగా వైరల్ జ్వరాలు వస్తున్న నేపథ్యంలో గ్రామపంచాయతీ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. మెడికల్ అండ్ హెల్త్ సిబ్బంది గ్రామపంచాయతీ సిబ్బంది కలిసి తండాలు వివిధ కాలనీలు తిరగాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పి విజయ, పంచాయతీ కార్యదర్శులు రామోజీ, మాజీ సర్పంచులు దామర్ల వీరన్న, గుగులోత్ సురా నాయక్, గ్రామపంచాయతీ కారో బార్లు మల్టీ పర్పస్ వర్కర్లు ఉన్నారు.

ఓటర్ లిస్ట్ సిద్ధం చేయాలి

జిల్లాలో వివిధ గ్రామ పంచాయతీలలో ఉన్న ఓటర్ లిస్టును ఒక్కసారి పరిశీలించాలని. అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులకు లిస్టు తనిఖీ చేసి సరిచేసుకోవాలని జెడ్పి సీఈవో పి నర్మద అన్నారు. మంగళవారం మరిపెడ ఎంపీడీవో కార్యాలయం కు వచ్చిన సందర్భంగా స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఆవరణంలో పంచాయతీ కార్యదర్శులతో అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఈఓ నర్మదా మాట్లాడారు గత పార్లమెంటు, అసెంబ్లీ ఎన్నికల్లో ఉన్న ఓటర్ లిస్టుకు ఇప్పుడు వచ్చే ఓటర్ లిస్ట్ కు తేడా ఉంటుందన్నారు. ఓటర్ లిస్ట్ మొత్తాన్ని ఓడపోయాలని ,తప్పు ఒప్పులు ఉంటే సరి చేసుకోవాలని స్థానిక బి ఎల్ వో ల సహకారంతో వార్డుల వారిగా లిస్ట్ ఉండే విధంగా పంచాయతీ కార్యదర్శులు ఓటర్ లిస్టును తయారు చేయాలని కార్యాలయ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో ఎంపీడీవో పి విజయ, కార్యాలయ సూపరింటెంట్ నాగుల యాకూబ్ పాషా, జూనియర్ అసిస్టెంట్ రమేష్ బాబు, ఆపరేటర్లు ఉన్నారు.

నేటి భారత్ బంద్‌కు సహకరించాలి

నవతెలంగాణ-తొర్రూరు

నేడు 21 బుధవారం జరుగు భారత్ బంద్ కు అన్ని వర్గాలు సహకరించాలి అని తెలంగాణ మాల మహానాడు జాతీయ కార్యదర్శి అశోద భాస్కర్, బి ఎస్ పి జిల్లా కార్యదర్శి గుగులోతు నరేష్ నాయక్ అన్నారు. మంగళవారం స్థానికంగా జరిగిన జేఎంఎం, బీఎస్పీ కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడారు. సుప్రీంకోర్టు ప్రకటించిన ఎస్సీ ఎస్టీ వర్గీకరణకు వ్యతిరేకంగా భారత్ బంద్కు పిలుపునిచ్చినట్టు వారు తెలిపారు. ఈ బంద్కు ప్రభుత్వ, ప్రైవేటు, విద్యా వ్యాపార, వాణిజ్య వర్గాలు సహకరించాలని అయన కోరారు. ఈ కార్యక్రమంలో జేఎంఎం నాయకులు దారా కుమార్, నాయిని భరత్, బీఎస్పీ నాయకులు ఎం శ్రీను, డి ఆదర్శ్ తదితరులు పాల్గొన్నారు.

రుణమాఫీ కాలేదని రైతుల ఆందోళన

నవతెలంగాణ-బయ్యారం:



మండలంలో రైతు రుణమాఫీ కాలేదని మంగళవారం మండల కేంద్రంలోని ప్రధాన రహదారి పై రైతులు ఆందోళన చేసి రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బ్యాంక్ అధికారులు రైతుల పేర్లు పంపించే విషయంలో అవకతవకలు జరిగి టెక్నికల్ సమస్య వల్ల మండల రైతుల రుణమాఫీ విషయంలో అన్యాయం జరిగిందని తెలిపారు. అదే విధంగా రేషన్ కార్డు ప్రకారం రైతు కుటుంబానికి రెండు లక్షల కంటే పైన ఉన్న రుణమును కట్టమని షరతులు కాకుండా రెండు లక్షల రుణమాఫీ చేసి, రైతులకు న్యాయం చేయాలని కోరారు. విషయం తెలుసుకున్న స్థానిక ఎస్సై తిరుపతి సంఘటన స్థలానికి చేరుకొని ఆందోళన చేస్తున్న రైతులతో మాట్లాడి రాస్తారోకోను విరమించారు.

రూ.రెండు లక్షల రుణమాఫీ సక్రమంగా అమలు చేయాలి



సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సాధుల శ్రీనివాస్ డిమాండ్

నవతెలంగాణ-మహబూబాబాద్

రైతులందరికీ రూ.రెండు లక్షల రుణమాఫీ సక్రమంగా అమలయేటట్టు చర్యలు తీసుకోవాలని సీపీఐ(ఎం)జిల్లా కార్యదర్శి సాధుల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. మంగళవారం కొరివి మండల కార్యాలయంలో సీనియర్ నాయకులు ఆమెడ నాగయ్య అధ్యక్షతన జరిగిన సీపీఐ(ఎం) మండల స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో 2 లక్షల రుణమాఫీ సక్రమంగా అమలు కావడం లేదని కేవలం 50శాతం కంటే లోపే రుణమాఫీ జరిగిందని తక్షణం అధికారులు స్పందించి అర్హులైన అందరికీ రెండు లక్షల రుణమాఫీ అమలు అయ్యేటట్లు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ ప్రకారం ఏలాంటి షరతులు లేకుండా రైతులకు రూ.రెండు లక్షల రుణమాఫీని చేయాలని, అలాగే కొత్త రుణాలను వెంటనే మంజూరు చేయడానికి చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఇప్పటికే జిల్లాలో రైతులు నాట్లు వేసి పెట్టుబడుల కోసం ఎదురుచూస్తున్నారని, ప్రభుత్వం రుణాలు ఇవ్వకపోతే ప్రైవేట్ వడ్డీ వ్యాపారం ద్వారా మోసపోవాల్సిన పరిస్థితి వస్తుందని, తక్షణం ప్రభుత్వం స్పందించి రైతులను ఆదుకోవాలని ఆయన కోరారు. అలాగే ప్రభుత్వం పెంచిన ఆసరా పెన్షన్లను వెంటనే విడుదల చేయాలని కోరారు. కొత్త రేషన్ కార్డుల విషయంలో ప్రభుత్వం మీనమేషాలు లెక్కపెట్టకుండా తక్షణం కొత్త కార్డులు ఇవ్వాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆకుల రాజు, మండల కార్యదర్శి మలేడి కోటయ్య, సీపీఐ(ఎం) మండల నాయకులు జంగం ఉప్పలయ్య, ఎస్కే మల్సూర్, కట్ల కృష్ణయ్య, మాలోత్ కిషన్, పోతుగంటి మల్లయ్య, తగరం తిరుపతి, కొర్ని రాములు, చల్లగుల్ల మల్లయ్య, గంధసిరి శ్రీనివాస్ జ్యోతిబసు, వీరేందర్ తదితరులు పాల్గొన్నారు.

బాధితుల సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు కృషి చేయాలి

స్థానిక పోలీస్‌స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎస్పీ

నవతెలంగాణ-గార్ల:



పోలీస్ స్టేషను కు వచ్చే పిర్యాదు దారల పట్ల మర్యాద గా ప్రవర్తిస్తూ పిర్యాదు దారుల సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు కృషి చేయాలని జిల్లా ఎస్పీ సుధీర్ రాం నాథ్ కేకన్ సూచించారు. స్థానిక రక్షకభట నిలయాన్ని జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేసి సిబ్బంది విధులను పరిశీలించారు. మొదటగా స్టేషన్ పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించి పరిశుభ్రతపై సిబ్బంది మరింత శ్రద్ధను వహించాలని సూచించారు.వివిధ కేసులలో సీజ్ చేయబడిన వాహనాలు, ఇతర ప్రాపర్టీ ని వీలైనంత త్వరగా తొలగించి పోలీస్ స్టేషన్ ఆవరణం, పరిసరాలను ఆహ్లాదకరంగా మార్చాలని అన్నారు.పోలీస్ స్టేషన్ లో ఉన్న రిసెప్షన్ సెంటర్ ను, పెండింగ్ కేసుల వివరాలను, సిబ్బంది విధుల వివరాలను పరిశీలించారు. ప్రతి ఒక్కరూ 24 గంటలు అప్రమత్తంగా ఉంటూ విధులను నిర్వర్తించాలని, రికార్డులను కేసులను ఎప్పటికప్పుడు నవీకరిస్తూ పెండింగ్‌లో లేకుండా చూడాలని సూచించారు.సిబ్బంది డయల్ 100 పై ప్రత్యేక దృష్టి సారిస్తూ సంఘటన స్థలాలకు వీలైనంత త్వరగా చేరుకుని సమస్యను పరిష్కరించాలని స్పష్టం చేశారు. యువత చెడు వ్యసనాలకు బానిస లు కాకుండా గ్రామాలను సందర్శిస్తూ అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, సైబర్ క్రైమ్ పై ప్రత్యేక దృష్టిసారిస్తూ బాధితుల నష్ట పరిహారాన్ని త్వరగా వచ్చే విధంగా కృషి చేయాలని సూచించారు.ఈ సందర్భంగా సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఎస్పీ వెంట డిఎస్పీ తిరుపతి రావు, గార్ల- బయ్యారం సీఐ రవికుమార్, డి.సి.ఆర్.బి సీఐ సత్యనారాయణ,ఎస్.ఐ జీనత్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

దేశంలో మహిళలకు రక్షణ కల్పించాలి



ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మథర్ దేరిస్సా సెంటర్ లో మానవాహారం

నవతెలంగాణ-మహబూబాబాద్

దేశంలో ఉన్న మహిళలకు,విద్యార్థులకు రక్షణ కల్పించడంలో కేంద్రములో ఉన్న బీజేపీ ప్రభుత్వం విఫలమైంది అని ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనర్ పట్ల మధు విమర్శించారు మంగళవారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మథర్ దేరిస్సా సెంటర్లో విద్యార్థులతో కలిసి మానవాహారం నిర్వహించారు...ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో మహిళలకు రక్షణ లేకుండా పోయింది రక్షణ కల్పించడంలో పాలకులు అధికారులు పూర్తి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, పసిపిల్లలు మొదలుకొని వద్ధ మహిళల వరకు వయసుతో సంబంధం లేకుండా అత్యాచారాలు, హత్యలు పెరిగిపోతున్నాయని అన్నారు ఈ దేశంలో ఆగడం లేదని తోటి స్త్రీని గౌరవించే పరిస్థితి సమాజంలో లేదు కాబట్టి స్త్రీలపై జరుగుతున్న హత్యాచారాలను అరికట్టేందుకు తగు చర్యలు తీసుకోవాలని అన్నారు, అత్యాచార నిందితులపై కఠినమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. నిర్భయ లాంటి అనేక చట్టాలు వచ్చిన అవి నిరుపయోగంగా ఉన్నాయని అన్నారు. ఈ దేశంలో అనేక రంగాలలో మహిళలు ముందుకులి లిదూసుకుపోతున్నారు కానీ, పాలకులు మాత్రం మహిళలను చిన్నచూపు చూస్తున్నారని పురుషులతో సమానంగా మహిళలను గౌరవించాలని, కోరారు విద్యార్థినీలపై జరుగుతున్న అఘాయిత్యాలని ఆపడం కోసం కఠినమైన చర్యలు తీసుకోవాలని, లేని పక్షంలో భవిష్యత్తులో మరెన్నో ఉద్యమాలు తప్పవని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కో కన్వీనర్‌గా సూర్య ప్రకాశ్,కన్వీనింగ్ కమిటీ సభ్యులు రాజేష్, రాకేష్, నాయకులు మహేష్, వినయ్, ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.

అమరజీవీ రావూజీ ఆశయ సాధనకు కృషి చేయాలి

సీపీఐ(ఎం) అధ్వర్యంలో 19వ వర్ధంతి

నవతెలంగాణ-గార్ల:



అడుగు వర్గాల ప్రజల సమస్యలపై ఉద్యమాలు నిర్వహిస్తూ అసువులు బాసిన అమరజీవి ఇస్లా వత్ రావూజీ ఆశయ సాధన కొరకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని సీపీ ఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందునూరి శ్రీనివాస్ అన్నారు. సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు ఇస్లావత్ రావూజీ 19వ వర్ధంతిని సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో మండలంలోని వెంకటాపురం క్రాస్ రోడ్డు వద్ద రావూజీ స్థూపం వద్ద మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రావూజీ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం కందునూరి ఈశ్వర్ లింగం అధ్యక్షతన జరిగిన వర్ధంతి సభలో శ్రీనివాస్ మాట్లాడుతూ సీపీఐ(కం) సిద్ధాంతం పట్ల ఆకర్షితుడైన గిరిజన నాయకుడు ఇస్లావత్ రావూజీ ఈ ప్రాంతంలో జరిగిన భూపోరాటంలో ముందున్నారని అనేకమంది పేదలకు ఇండ్ల స్థలాలు, భూములు పంచడంలో రావూజీ కృషి ఉందని చెప్పారు. ఈ వర్ధంతి సభలో జిల్లా, మండల నాయకులు కందునూరి కవితా, భూక్య హరి నాయక్, భాగం లోకేశ్వరావు, ఎ.వీరాస్వామీ, బి.ఉపేందర్ రెడ్డి,యం.శాంతి కుమార్, జి.వశ్యా, ఈ.రాము, రామయ్య,వి.మోహన్, ఎస్.వెంకటేశ్వర్లు,సంధ్యా, జి.వీరభద్రం, టి.నాగేశ్వరావు, నాగరాజు, లాయర్ హరి, మల్లిబాబు, రమేష్, రాములు, శంకర్, మంగిలాల్, ప్రజా సంఘాల నాయకులు, రావూజీ కుటుంబ సభ్యులు,గ్రామస్థులు తదితరులు నివాళులు అర్పించారు.

అర్హులైన రైతులందరికీ రుణమాఫీ చేయాలి

సీపీఐ(ఎం)ఆధ్వర్యంలో తహసీల్దార్‌కు వినతి

నవతెలంగాణ- దంతాలపల్లి



మండల కేంద్రంలో రైతులకు రుణమాఫీ చేయాలని సీపీఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం తహసిల్దార్ కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) పార్టీ జిల్లా నాయకులు గునిగంటి మోహన్ మాట్లాడుతూ మండలంలో రుణమాఫీకి అర్హులైన రైతులందరికీ రుణమాఫీ చేయాలని ఇప్పటివరకు అయినటువంటి రైతులు కేవలం 50 శాతం మంది రైతులకు మాత్రమే చేశారని. మిగతా 50 శాతం మంది రైతులకు రుణమాఫీ కాలేదని ప్రభుత్వం తక్షణమే రైతులందరికీ రెండు లక్షల రుణమాఫీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కమిటీ సభ్యులు గోనిగంటి మోహన్, మండల కార్యదర్శి బండి శ్రీనివాస్, రైతు సంఘం మండల కార్యదర్శి కమ్మినేని వెంకటరమణ, నర్సయ్య, రామేశ్వరం, మిడతపెల్లి వెంకన్న, వీరభద్రం, చిత్రారెడ్డి, గోవర్ధన్, బాస్, పుణ్య వెంకటయ్య, మల్లయ్య సుధాకర్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

వీధి కుక్కల బెడదను నియంత్రించాలి

మున్సిపల్ కమీషనర్ కు వినతిపత్రం అందజేత

నవతెలంగాణ-తొర్రూరు



భారతీయ జనతా యువ మోర్చా ఆధ్వర్యంలో స్థానిక మున్సిపాలిటీ కమీషనర్ కు కుక్కల బెడద నియంత్రించాలని మంగళవారం వినతి పత్రం అందజేశారు .జరిగింది.ఈసందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి కాగు నవీన్ మాట్లాడుతూ తొర్రూరు పట్టణంలో రోజురోజుకూ కుక్కల బెడద ఎక్కువైందని, పట్టణంలో ఏ వీధి లో చూసిన ఇరవై నుంచి ముప్పై కుక్కలు గుంపులుగా చేరి ప్రజలను ఇబ్బందులు పెడుతున్నాయనీ, ముఖ్యంగా రాత్రి సమయంలో ఒంటరిగా నడిచి వెళ్ళే వారికి మరియు ద్విచక్ర వాహనాల పై వెళ్ళే వారిని వెంబడిస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి అని ఆవేదన వ్యక్తం చేశారు.కుక్కల బెడద నుంచి తొర్రూరు పట్టణ ప్రజలను కాపాడాలని కోరారు.కుక్కల నియంత్రణ కోసం ఏర్పాటు చేసిన ఎనిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్ ను వెంటనే వినియోగం లోకి తేవాలి అని కోరారు.ఈకార్యక్రమంలో తొర్రూరు అర్బన్ ప్రధాన కార్యదర్శి పైండ్ల రాజేష్, అర్బన్ ఉపాధ్యక్షుడు గట్ల భరత్, అర్బన్ కార్యదర్శులు నడిగడ్డ సందీప్,తాటి జగదీష్, అర్బన్ ఉపాధ్యక్షుడు జాలిగామ శోభన్ తదితరులు పాల్గొన్నారు.

హెల్త్ ఎమర్జెన్సీ ని ప్రకటించాలి

నవతెలంగాణ-నెల్లికుదురు



విష జ్వరాలతో గ్రామీణ ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న నేటి పరిస్థితుల్లో హెల్త్ ఎమర్జెన్సీ ని ప్రకటించాలని సీపీఐ (ఎంఎల్)మాస్ లైన్ ప్రజాప్రందా జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి ప్రజా పందా తొర్రూరు డివిజన్ కార్యదర్శి ముంజంపల్లి వీరన్నలు అన్నారు. మండల కేంద్రంలోని ఆర్ అండ్ బి విశ్రాంతి భవనంలో హైదరాబాద్ లో ఈనెల 22న చలో హైదరాబాద్ పోస్టర్ ఆవిష్కరణ మంగళవారం నిర్వహించారు గ్రామాలలో పారిశుద్ధ్య పనుల నిర్లక్ష్యం వల్ల దోమలు, ఈగలు, కలుషిత త్రాగనీరు తో గ్రామాలలో సీజనల్ వ్యాధులు వస్తున్నాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన మొబైల్ హాస్పిటల్స్ ఏర్పాటు చేసి ప్రతి గ్రామంలో హెల్త్ క్యాంపులు నిర్వహించాలని ఆయన అన్నారు. రైతు రుణమాఫీ ఇంకా 45 శాతం మంది రైతులు రకరకాల కోర్రి కోతలు పెట్టారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ నాయకులు బండపల్లి వెంకటేశ్వర్లు, జక్కుల యాకయ్య పల్లెల పాపారావు మండల నాయకులు ఈర్ల వెంకన్న రమేష్ తో పాటు బాలు రాము కిషన్ తదితరులు పాల్గొన్నారు.

జన వికాస సేవలను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-పెద్దవంగర:



గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు జన వికాస అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకో వాలని పెద్దవంగర సెంటర్ మేనేజర్ వై. రమ, గ్రామ పంచా యతీ కార్యదర్శి నరేష్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. జన వికాస ఆధ్వర్యంలో, మెడికేర్ మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ తొర్రూరు సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరానికి ప్రజల నుండి విశేష స్పందన లభించింది. వైద్యాధికారి నరేష్ వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రమ మాట్లాడుతూ.. వైద్య శిబిరాల్లో ముందస్తు ఆరోగ్య పరీక్షలు చేసుకోవడం వల్ల సకాలంలో వ్యాధి నిర్ధారణ జరుగుతుందని.. తద్వారా సకాలంలో చికిత్స పొందవచ్చన్నారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు సంక్రమించే ప్రమాదం ఉందని, ప్రజలు తమ పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో మెడికేర్ సిబ్బంది కిరణ్, రాధాకృష్ణ, సందీప్, కోఆర్డినేటర్ లు జె. శైలజ, శోభారాణి, కారోబార్ కుమారస్వామి, చిలుక సిద్దు తదితరులు పాల్గొన్నారు.

నేటి భారత్ బంద్ కు సహకరించాలి..

మండల అధ్యక్షుడు గుమ్మడి ప్రభాకర్

నవతెలంగాణ -మరిపెడ

ఎస్సీ వర్గీకరణపై పునః సమీక్ష జరపాలని దేశ వ్యాప్తంగా నేడు చేపట్టనున్న భారత్ బంద్ కు వర్తక, వ్యాపారులు, అన్ని వర్గాల వారు సహకరించాలని మాల మహానాడు మరిపెడ మండల అధ్యక్షుడు గుమ్మడి ప్రభాకర్ కోరారు. మంగళవారం ఆయన మరిపెడ మండల కేంద్రంలోని ఆర్ అండ్ బీ అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ విభజన, క్రిమిలేయర్ మీద సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి నేడు ఎస్సీ, ఎస్టీల్లో విభేదాలు సృష్టించడానికి వర్గీకరణను తెరపైకి తీసుకొచ్చారని ఆరోపించారు. ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా తాము పోరాటాలు చేస్తామని, అందులో భాగంగా ఆగస్టు 21వ తేదీన దేశవ్యాప్త బంద్‌కు పిలుపునిచ్చినట్లు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు బేస్త సంజీవరావు, మండల నాయకులు భూరుగుల వెంకన్న, కే.వెంకటమల్లు, ఎన్. ఉప్పల య్య, మురళి, మోహన్, గోవర్ధన్, బల్లెం రవి, వినయ్, కే.వసంతరావు, మెరుగు సంజీవ, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి రైతుకు రుణమాఫీ వర్తిస్తుంది ఆందోళ వద్దు

మండల వ్యవసాయ అధికారి యాస్మిన్

నవతెలంగాణ-నెల్లికుదురు

రైతు రుణమాఫీ ప్రతి ఒక్కరికి వర్తిస్తుందని కొంతమందికి కొన్ని కారణాలవల్ల రుణమాఫీ కాని వారి కోసం రైతు వేదికలలో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేశామని ప్రత్యేక కౌంటర్లు రుణమాఫీ పొందని రైతు ఫిర్యాదు చేయవచ్చని మండల వ్యవసాయ అధికారి ఆస్మిన్ తెలిపారు మంగళవారం ఆమె మాట్లాడుతూ జీవో నెంబర్ 567 ప్రకారం ప్రతి ఒక్క రైతుకు ప్రభుత్వం ప్రకటించిన గడువులోపు లోన్ తీసుకున్నట్లయితే వారికి వర్తిస్తుందని ఎవరు కూడా అధైర్య పడవద్దు అని అన్నారు కొన్ని సాంకేతిక కారణాల వల్ల కొంతమంది రైతులకు ఆధార్ కార్డు నెంబర్ సరిగా వేయక కొంతమందికి పట్టాదార్ పాస్ పుస్తకం లేక కుటుంబ నిర్ధారణ లేకపోవడంతో కొంతమంది రైతులకు ముందలేకపోవచ్చు అని అన్నారు వారికోసం రైతు వేదికలో ప్రత్యేకంగా కౌంటర్లను ఏర్పాటు చేశామని అన్నారు దీనిని రుణమాఫీ ఉన్న రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

తనకు న్యాయం చేయాలి

తహసిల్దార్ కార్యాలయం ఎదుట పురుగు మందు బాటిల్ తో రైతు హల్ చల్

నవతెలంగాణ-ఇనుగుర్తి



ఏళ్ల తరబడి అధికా రుల చుట్టూ తిరుగు తున్నా తనకు న్యాయం చేయడం లేదని ఆరోపిస్తూ ఓ రైతు పురుగుమందు బాటిల్ పట్టుకొని హల్చల్ చేసిన ఘటన మంగళ వారం ఇనుగుర్తి తహసీ ల్దార్ కార్యాలయం వద్ద తీవ్ర కలకలం రేపింది. వివరాల్లోకి వెళితే మండల ంలోని రాముతండా గ్రామపంచాయతీ పరిధిలోని వీరారెడ్డి పల్లితండాకు చెందిన బాధిత రైతు గుగులోతు పీర్య మాట్లాడుతూ.. తనకు చెందిన సర్వేనెంబర్ 1125 లో1.16 గుంటల భూమిని కొందరు అక్రమంగా పట్టాలు చేసుకున్నారని ఆరోపించారు. తనకు న్యాయం జరిపించాలని కోరుతూ గత 5ఏళ్లుగా హైకోర్టు, కలెక్టర్ కార్యాలయం తహసిల్దార్ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నా అధికారులు స్పందించడం లేదని తెలిపారు. తనకు జీవనాధారమైన ఈ భూమిని లేకపోతే తనకు బతుకే లేదని రోధిస్తూ పురుగుమందు బాటిల్ తో కార్యాలయం ముందు చాలాసేపు హల్ చల్ చేయడంతో కార్యాలయం దగ్గర ఉన్న కొందరు సమర్ధించారు. అయినా ఆయన విరమించకపోవడంతో విషయం తెలుసుకున్న డిప్యూటీ తహసిల్దార్ ఆకుల రవి ఆయన దగ్గరికి చేరుకొని అతని దగ్గర ఉన్న పత్రాలను తీసుకొని రికార్డు పరిశీలించి తమకు న్యాయం చేస్తానని చెప్పడంతో రైతు అక్కడి నుంచి వెళ్లిపోయారు.

నవతెలంగాణ

6

వరంగల్-ములుగు

బుధవారం ఆగస్టు 21, 2024 www.navatelangana.com

బాధిత కుటుంబానికి 'యంగ్ స్టార్' యూత్ చేయూత

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని జమాల్ పురం గ్రామానికి చెందిన దుడ్డు యాకమ్మ కుమారుడు మహేందర్ ఇటీవల మరణించగా బాదిత నిరుపేద కుటుంబానికి మంగళవారం యంగ్ స్టార్ యూత్ చేదోడుగా నిలిచి 50కిలోల బియ్యాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు సాయిరేవంత్, ఉపాధ్యక్షుడు దేవేందర్, కోశాధికారి శేఖర్,కమిటీ సభ్యులు రాజ్‌కుమార్, సాయిరోహిత్, వినయ్, వంశిక్రిష్ణ, రాధాకష్ణ, వరుణ్, నితిన్, ప్రణీత్, ప్రవీణ్, రాకేష్, శివ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుల పరామర్శ

మండలంలోని జమాల్‌పురం గ్రామానికి చెందిన దుడ్డు యాకమ్మ కుమారుడు దుడ్డు మాధవులు ఇటీవల అనారోగ్యం కారణంగా మరణించగా మతుడి కుటుంబానికి జమాల్‌పురం కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు జున్ను కనకయ్య యాదవ్ ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో బూత్ కన్వీనర్ గోదారి యాకయ్య, గ్రామ పార్టీ ఉపాధ్యక్షులు జిల్లా హరీష్, భైరబోయిన సదయ్య, యూత్ అధ్యక్షులు గోదారి రాజు, కొల్లూరి సాంబయ్య, గోదారి సంపత్, కారింగుల అరవింద్, బండి దేవేందర్, బండి సదాయ్య పాల్గొన్నారు.

రజకుల సాంఘిక బహిష్కరణకు నిరసన

నవతెలంగాణ-నల్లబెల్లి

నిజామాబాద్ జిల్లా జక్రంపల్లి రజకులపై సాంఘిక బహిష్కరణ చేసిన వారిపై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని నల్లబెల్లి గ్రామ అధ్యక్షుడు, మండల ప్రధాన కార్యదర్శి రాపాల లక్ష్మీనారాయణ అన్నారు. జాక్రంపల్లి రజకుల సాంఘిక బహిష్కరణ చేయడం వల్ల మండల రజక సంఘం ఆధ్వర్యంలో మంగళవారం బస్టాండ్ సెంటర్లో గల అంబేద్కర్ విగ్రహం వద్ద నల్ల బ్యాడ్జీలను ధరించి నిరసన వ్యక్తం చేశారు. జాక్రంపల్లి గ్రామంలో రజకులను మానసిక క్షోభకు గురిచేసిన వారిపై తక్షణం ప్రభుత్వం చర్యలు తీసుకుని న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కొత్తపల్లి అశోక్, వైనాల జంపయ్య వైనాల వీరస్వామి, రాజేష్, మధు, సంతోష్, రజక కులస్తులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో చోరీ

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని చౌటపల్లి జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో సోమవారం రాత్రి బోర్ కున్నటువంటి సబ్ మెర్సిబుల్ మోటర్ ను గుర్తుతెలియని దుండగులు ఎత్తుకెళ్ళినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రద్యుమ్నయ తెలిపారు.సుమారు మోటార్‌కు రూ.12వేల విలువ ఉంటుందని, స్థానిక పర్వతగిరి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు.పాఠశాలకు ప్రహరీ గోడ లేకపోవడంతో దొంగలకు సులభతరమైందని, స్థానిక ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, ప్రజాప్రతినిధులు, అధికారులు వెంటనే స్పందించి పాఠశాలకు ప్రహరీ గోడ నిర్మాణ పనులు చేపట్టాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

నవతెలంగాణ-చెన్నారావుపేట

బాధిత కుటుంబాలకు కాంగ్రెస్ నాయకులు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. చెన్నారావుపేట, పాపయ్యపేట, కోనాపురం, చెరువుకొమ్ము తండా గ్రామాలలో అనారోగ్యానికి గురైన బాధితులకు నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారంతో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు మంజూరయ్యాయి. ఈ చెక్కులను మంగళవారం కాంగ్రెస్ నాయకులు బాధితులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి మొగిలి వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు నన్నెబోయిన రమేష్ యాదవ్, మార్కెట్ డైరెక్టర్ కోరె కుమారస్వామి, మాజీ ఎంపిటిసి రమాబాయి మైబు సింగ్ రాథోడ్, గ్రామ అధ్యక్షులు కంచ ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

ఈ నెల 22న ప్రభుత్వ తీరుపై నిరసన

రుణమాఫీపై రైతులను మోసగించినందున

తహసీల్దార్ కార్యాలయాల ఎదుట ధర్నా జయప్రదం చేయాలి

మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి

నవతెలంగాణ -నర్సంపేట



రుణమాఫీ పూర్తి స్థాయిలో చేయకుండా రైతులను మోసగించిన కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై బీఆర్ఎస్ ఆధ్వర్యంలో 22న తహసీల్దార్ కార్యాలయాల ఎదుట చేపట్టనున్న ధర్నాలను జయప్రదం చేయాలని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి కోరారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. రూ.31వేల కోట్లు విడుదల చేయకుండా కేవలం 16వేల కోట్లను ఇచ్చి చేతులు దులుపుకొందన్నారు. నియోజకవర్గంలో వేలాది మంది రైతులు మాఫీ కాక తీవ్ర ఆందోళన చెందుతున్నారన్నారు. రైతులను దగా చేసిన కాంగ్రెస్ ప్రభుత్వంపై రైతులు తిరగబడే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు. ఈ ధర్నాలో అత్యధిక రైతులు పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.

'ప్రతాప్'కు ఉత్తమ ఫోటోగ్రాఫర్ అవార్డు

నవతెలంగాణ-కాశిబుగ్గ

ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా సోమవారం కాశిబుగ్గ ప్రాంతానికి చెందిన మెరుగు ప్రతాప్ రాష్ట్రస్థాయి ఉత్తమ ఫోటోగ్రాఫర్ అవార్డు అందుకున్నారు. హైదరాబాదులోని బేగంపేట గ్రీన్ పార్క్ హోటల్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనర్ హనుమంతురావు చేతుల మీదుగా ప్రతాప్ రాష్ట్రస్థాయి ఉత్తమ ఫోటోగ్రాఫర్‌గా అవార్డు అందుకున్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా వుండాలి

నవతెలంగాణ-వాజేడు

సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పల్లె దవాఖాన వైద్యాధికారి గ్యానస అన్నారు. మంగళవారం దోమల నిర్మూలనపై గ్రామాల్లో కరపత్రాలు పంపిణీ చేస్తూ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇంటి చుట్టుపక్కల పిచ్చి మొక్కలను తొలగించాలని,నీరు నిల్వ ఉండకుండా చూడాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది కోటిరెడ్డి, చిన్న వెంకటేశ్వర్లు,సత్య నాగవేణి, చాయ దేవి, రాజేశ్వరి, సబ్ సెంటర్ జగన్నాధపురం ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

సిపిని కలిసిన ఇన్స్‌పెక్టర్ పుల్యాల కిషన్

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

వరంగల్ పోలీసు కమిషనరేట్ పరిధిలో ఇటీవల జరిగిన ఇన్స్‌పెక్టర్ల బదిలీల్లో భాగంగా మడికొండ పోలీసు స్టేషన్ నూతన ఇన్స్‌పెక్టర్ బాధ్యతలు చేపట్టిన పుల్యాల కిషన్ మంగళవారం వరంగల్ పోలీసు కమిషనర్ అంబర్ కిషోర్ ఝాను మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందచేశారు. ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులపై తక్షణమే స్పందిస్తూ నిజాయితీతో విధులు నిర్వహించాలని పోలీసు కమిషనర్ ఇన్స్‌పెక్టర్ కిషన్‌కు సూచించారు.

మానవత్వం చాటుకున్న మట్టెవాడ

నవతెలంగాణ-వరంగల్

రైల్వే ట్రాక్ పక్క గుంతలో గుర్తుతెలియని వ్యక్తి రెండు రోజుల క్రితం నీటిలో పడి ఉన్నాడని డయల్ 100 రాగా బ్లూ కోల్ట్ సీ 2 ఏరియాలో విధులు నిర్వహిస్తున్న మహమ్మద్ హాఫీజ్ పాషా నుండి సిఐ తెలుసుకొని వెంటనే స్పందించి సంఘటన ప్రదేశానికి చేరుకొని నీటి గుంతలో పడి ఉన్న వ్య క్తిని కాపాడారు. ఆ వ్యక్తికి మరల ఒక జీవితం ఇచ్చినారని, మట్టేవాడ పోలీస్ ఇన్స్పెక్టర్, బ్లూ కోల్ట్ కానిస్టేబుల్ హఫీస్ లకు పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

టెక్స్‌టైల్స్ డిప్లమాలో ప్రవేశం కోసం దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా మంజూరు చేయబడిన ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ హైదరాబాద్‌లో మొదటి సంవత్సరం (2024-25)కు గాను 60సీట్లకు చేనేత, టెక్స్‌టైల్స్ టెక్నాలజీ డిప్లొమా కోర్సులో ప్రవేశం కోసం దరఖాస్తులు ఆహ్వానించబడుతున్నాయని చేనేత జౌళిశాఖ సహాయ సంచాలకులు ఎం విజయలక్ష్మి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కోర్సు మూడు సంవత్సరాలు ఉంటుందని, ఆరు సెమిస్టర్లు ఉంటాయని తెలిపారు. ఈ కోర్సులో శిక్షణ పొందే అభ్యర్థులు పదో తరగతి లేదా తత్సమాన పరీక్షలో ఉత్తీర్ణులై ఉండాలని పేర్కొన్నారు. బీసీ జనరల్ అభ్యర్థులు 23ఏండ్ల వయస్సు ఉండాలని, షెడ్యూల్డ్ కులాలు, తెగల వారికి 25ఏండ్ల వరకు అనుమతించబడినట్టు తెలిపారు.

రాబోయే 5రోజుల పాటు భారీ వర్షాలు

ప్రజలు పట్ల అప్రమత్తంగా ఉండాలి

వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి పొంగులేని శ్రీనివాస్‌రెడ్డి

నవతెలంగాణ-ములుగు

రాబోయే ఐదు రోజుల పాటు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని, లోతట్టు ప్రాంతాల ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని, నీటి వనరుల నిర్వహణ సమర్థవంతంగా ఉండాలని రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి సూచించారు.మంగళవారం ఖమ్మం సమీకత జిల్లా కలెక్టరేట్ కార్యాలయం నుంచి రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హైదరాబాద్ సచివాలయం నుంచి రాష్ట్ర సి.ఎస్. శాంతి కుమారి, ఇతర ఉన్నతాధికారులతో కలిసి ఎల్.ఆర్.ఎస్, భారీ వర్షాలు, ధరణి, ఆర్.ఓ.ఆర్. చట్టం పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. జిల్లా కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్ రెవిన్యూ సి. హెచ్. మహేందర్ జి తో కలసి ఈ విడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.

ఘనంగా రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలు

నవతెలంగాణ-వరంగల్



మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్‌గాంధీ జయంతి సందర్భంగా మంగళవారం వరంగల్ పట్టణంలోని రాజీవ్ గాంధీ విగ్రహానికి ఎక్సైజ్, పర్యాటక, సాంస్కతిక శాఖ మంత్రి జూపల్లి కష్ణారావు పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ రాజీవ్‌గాంధీ ప్రధానిగా ఉన్న సమయంలో బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ఎనలేని కృషి చేశారని కొనియాడారు. ప్రస్తుతం దేశ ప్రజలు అనుభవిస్తున్న సాంకేతికకు రాజీవ్ గాంధీ ఆద్యుడని తెలిపారు. ఈ కార్యక్రమంలో పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్‌రెడ్డి, ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య, వరంగల్ (వెస్ట్) ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు, వరంగల్ ఎంపీ కడియం కావ్య, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

పర్వతగిరి : దివంగత మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ దేశానికి చేసిన సేవలు మరువలేనివని కాంగ్రెస్‌పార్టీ వర్ధన్నపేట మండల అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ అన్నారు. రాజీవ్‌గాంధీ జయంతి సందర్భంగా వర్ధన్నపేట మండలంలోని ఇల్లంద మంగళవారం రాజీవ్‌గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పోశాల వెంకన్న, మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎండీ అక్బర్, గిరిజన నాయకుడు మల్లునాయక్, సాయిలు, నిమ్మల బోయిన సదానందం, సట్ల సమ్మయ్య, ఎద్దు శీను, ఎద్దు నరేందం పాల్గొన్నారు.

వర్ధన్నపేట మండలంలోని, కట్య్రాలలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యములో రాజీవ్‌గాంధీ జయంతి సందర్భంగా చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు నరుకుడు వెంకటయ్య మాట్లాడారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ వరంగల్ అధ్యక్షుడు మల్లెపాక సమ్మయ్య, గ్రామ అధ్యక్షులు బండారి సతీష్‌గౌడ్, మహిళా మండల నాయకురాలు తీగల సునీతగౌడ్, ఎస్సీ సెల్ మండల అధ్య ప్రధాన కార్యదర్శి కొండేటి మధూకర్ పాల్గొన్నారు.

భారత దివంగత మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ హయాంలోనే పేదలకు పూర్తి న్యాయం జరిగిందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జాటోతు శ్రీనివాస్ నాయక్ అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాజీవ్ గాంధీ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు.అనంతరం పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పిన్నింటి అనిల్‌రావు, పర్వతగిరి టౌన్ అధ్యక్షులు కూసం రాంచందర్, జిల్లా మహిళా కార్యదర్శి బొట్ల మహేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

నెక్కొండ : నెక్కొండలోని నర్సంపేట రోడ్డులో రాజీవ్‌గాంధీ విగ్రహం స్థలం వద్ద మండల పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్ కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి ఆయన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు హరిప్రసాద్, మార్కెట్ చైర్మన్ రావుల హరీష్‌రెడ్డి, బక్కి అశోక్‌లు హరిప్రసాద్ కేక్ తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. రామాలయ కమిటీ చైర్మన్ సుధాకర్‌రెడ్డి, చల్లా శ్రీపాల్‌రెడ్డి, ఆవుల శ్రీనివాస్, బర్ల వీరభద్రయ్య, సింగం ప్రశాంత్, రాచకొండరఘు, కొల్లిసుబ్బారెడ్డి, సాయిక్రిష్ణ, అఫ్జల్ పాల్గొన్నారు.

మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టాలి

టీపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి

కడారి భోగేశ్వర్

కాశిబుగ్గ అంబేద్కర్ విగ్రహం వద్ద

కొవ్వత్తులతో నిరసన

నవతెలంగాణ-కాశిబుగ్గ



దేశంలో మహిళలపై జరుగుతున్న దాడులు, అత్యాచారాలు, హత్యలను అరికట్టాలని టిపిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కడారి భోగేశ్వర్ డిమాండ్ చేశారు. కలకత్తాలోని ఆర్జీ కార్ వైద్య కళాశాలలో జూనియర్ డాక్టర్ పై జరిగిన దుర్ఘటనకు నిరసనగా మంగళవారం టీపీటీఎఫ్ వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కాశీబుగ్గలోని అంబేద్కర్ విగ్రహం వద్ద కొవ్వొత్తులతో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈసందర్భంగా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన భోగేశ్వర్ మాట్లాడుతూ దేశంలో నిత్యం మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు అత్యలను నివారించేందుకు ప్రభుత్వాలు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. మహిళలపై హింసను ప్రేరేపిస్తున్న డ్రగ్స్ గంజాయి మద్యం పోర్న్ మీడియా వంటి వాటిని నిషేధించి వాటిపై ఉక్కు పాదం మోపాలన్నారు. జూనియర్ డాక్టర్ ను హత్య చేసిన నిందితులను చట్ట ప్రకారం శిక్షించాలన్నారు. గాయపడిన మానవ హదయం రోడ్డెక్కి రోదిస్తుంటే ప్రభుత్వాలు మాత్రం నిందితుల్ని ఎలా కాపాడాలో వ్యూహాలు పన్నుతున్నట్లు కనిపిస్తుందన్నారు. ప్రభుత్వాలు ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడే కాకుండా చిత్తశుద్ధితో శాశ్వత రక్షణ మార్గాలపై దష్టి పెట్టాలన్నారు. కార్యక్రమంలో టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వెంకటేశ్వర్లు, పూజారి మనోజ్ నాయకులు ఉట్నూరి అశోక్, స్వామి,వెంకట్, పూర్ణ చందర్, కనక స్వామి, విమల పాల్గొన్నారు.

నిందితులను ఉరితీయాలి : ఎమ్మార్పీఎస్

కలకత్తాలో జూనియర్ డాక్టర్‌పై అత్యాచారం హత్య చేసిన నిందితులను ఉరితీయాలని ఎమ్మార్పీఎస్ వరంగల్ జిల్లా ఇన్చార్జి నామిండ్ల క్లెమెంట్ డిమాండ్ చేశారు. మంగళవారం కాశీబుగ్గలోని ఓ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో క్లెమెంట్ మాట్లాడుతూ దేశంలో ప్రజల ప్రాణాలను కాపాడే డాక్టర్ల మాన ప్రాణాలకు రక్షణ లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో ఒక ప్రక్క 78వ స్వాతంత్ర దినోత్సవాలు జరుపుకుంటుండగా మరో ప్రక్క 9 నెలల పసికందు నుండి 90సంవత్సరాల వద్దురాలిని సైతం కామాంధులు వదలడం లేదన్నారు. వైద్యులకు సరైన వసతులు భద్రత కల్పించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రతి హాస్పటల్లో పోలీస్ చెక్ పోస్ట్ ఏర్పాటుతోపాటు ప్రైవేట్ సెక్యూరిటీ ద్వారా వైద్యులకు తగిన భద్రత కల్పించి కలకత్తా లాంటి సంఘటనలు పునరావతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

కెనాల్ కాలువను ఆక్రమించిన వారిపై చర్యలు చేపట్టాలి

కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు

పిన్నింటి అనిల్ రావు

నవతెలంగాణ-పర్వతగిరి



పర్వతగిరి మండల కేంద్రంలోని ఎస్సారెస్పీ కెనాల్ కాలువను ఆక్రమించిన వారిపై సంబంధిత మంత్రులు, ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు పూర్తి స్థాయిలో విచారణ చేపట్టి చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్ రావు ప్రభుత్వాన్ని కోరారు.మండల కేంద్రంలో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. మండల కేంద్రంలోని పెద్ద చెరువు నుండి కల్లెడ గ్రామంలో వున్న భూములలో పంటలు పండించడానికి ఆ గ్రామంలో ఉన్న ఊరు చెరువుకి నీరు అందించే దిశగా సుమారు 40ఏండ్ల క్రితం ఏర్పాటు చేసిన కెనాల్ కాలువను గ్రామ పెద్దలుగా చలామణి అయ్యే ఓ పెద్ద మనిషి, కొంతమంది భూ అక్రమదారులు కలిసి కబ్జా చేసి రైతులకు నష్టం కలిగేవిధంగా చేశారని ఆరోపించారు. గత పది సంవత్సరాల కాలంలో మాజీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి అండ దండలతో రెవెన్యూ, ఇతరత్రా అధికారులను వలలో వేసుకొని అనేక విధాలుగా భూములను లాక్కొని, ఎస్సారెస్పీ కాలవను సుమారుగా ఎనిమిది వందల మీటర్లు కాలువను సైతం కబ్జా చేసి లేఅవుట్లుగా మార్చి గజాల చొప్పున భూములను అమ్ముకుని లబ్ధి పొందుతున్నారని ఆరోపించారు. లేఅవుట్ పర్మిషన్ ఇచ్చిన అధికారి పైన కూడా కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. రైతులకు నీరు అందించే కెనాల్ కాలువలతో పాటు ప్రభుత్వ భూములను నిజాయితీ పరులుగా చెప్పుకునే మాజీ ఎమ్మెల్యేలు మాజీ మంత్రి మొదటగా భూములను అక్రమార్కులకు పట్టా చేయించి తన పేరుమీద రిజిస్ట్రేషన్ చేసుకున్న దాఖలు కూడా ఉన్నాయని తీవ్రంగా విమర్శించారు. మాజీ ఎమ్మెల్యేల అండదండలతో అవినీతికి పాల్పడిన వ్యక్తులను కఠినంగా శిక్షించాలని సంబంధిత దేవాదాయ శాఖ మంత్రికి ఆధారాలు పంపినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ నాయక్, నాయకులు పాల్గొన్నారు.

సేవాలాల్ సేన ఉద్యోగుల సంఘం జిల్లా కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-ములుగు



ములుగు జిల్లా కేంద్రంలో సేవాలాల్ సేన ములుగు జిల్లా ఉద్యోగస్తుల కమిటీని మంగళవారం ఎన్నుకోన్నారు.ములుగు పట్టణానికి చెందిన ఇద్దరు ఉద్యోగస్తులను సేవాలాల్ సేన ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులుగా పోరిక సునీల్ కుమార్,ప్రధాన కార్యదర్శిగా కుమార్ పాద్య లను ఎన్నుకోగా రాష్ట్ర అధ్యక్షులు అంగోత్ రాంబాబు నియామకపత్రం అందించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు రాంబాబు మాట్లాడుతూ సేవాలాల్ మహారాజ్ ఆశయం కోసం సమానత్వం, సమన్యాయం, స్వయంపాలన అనే నినాదంతో గిరిజనులకు భారత రాజ్యాంగం కల్పించిన హక్కుల, లంబాడీ బంజారా సాంప్రదాయ సంస్కతి పరిరక్షణే ధ్యేయంగా సామాజిక, రాజకీయ పరివర్తకులుగా బహుజనుల మార్గదర్శకులు శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ ఆశయం కోసం జాతి ఉన్నతి కోసం పాటుపడాలని జాతి కోసం ఎవరైతే కష్టపడతారో తిరిగి జాతి కూడా మనకు తోడు ఉంటుందని రాష్ట్ర అధ్యక్షులు రాంబాబు తెలిపారు. అనంతరం ములుగు జిల్లా అధ్యక్షులు సునీల్ కుమార్ మాట్లాడుతూ సేవాలాల్ మహారాజ్ ఆశయాలకు అనుగుణంగా ముందుకు వెళుతూ గిరిజన ఉద్యోగులకు ఎక్కడ కూడా ఎలాంటి సమస్యలు వచ్చినా పరిష్కరించే దిశగా కషి చేస్తామని, హక్కుల సాధనకై మా సంఘం యొక్క కషి ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. కార్యక్రమంలో సేవాలాల్ సేన తెలంగాణ రాష్ట్ర ఉద్యోగుల సంఘం అధ్యక్షులు లక్ష్మణ్ నాయక్,గౌరవ అధ్యక్షులు ప్రేమ్ చందర్ నాయక్, ఉపాధ్యక్షులు పోరిక రాహుల్ నాయక్, రాష్ట్ర కార్యదర్శి భూక్య జంపన్న, విద్యార్థి సేన రాష్ట్ర అధ్యక్షులు సంతోష్‌నాయక్, సేవాలాల్ సేన ములుగు జిల్లా అధ్యక్షులు జరుపుల పవన్ నాయక్, చంటి పాద్య రమేష్, శ్రీనివాస్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

నేరాల అదుపులో విద్యార్థుల పాత్ర కీలకం

షీటీమ్ హెడ్ కానిస్టేబుల్ బి.సూర్యనారాయణ

నవతెలంగాణ-వరంగల్



నేరాల అదుపులో విద్యార్థులు కీలకపాత్ర పోషించాలని షీటీం హెడ్‌కానిస్టేబుల్ బి సూర్య నారాయణ అన్నారు. వరంగల్ ఎల్లంబజార్‌లో రిషి హైస్కూల్లో విద్యార్థులకు షీటీం ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేరాలు, అఘాయిత్యాలు పెరుగుతున్న నేటి కాలంలో నేరాల అదుపులో విద్యార్థులు కీలకపాత్ర పోషించాలని, జాగ్రత్తతో మెలగడం వల్ల నేరాలను అదుపు చేయవచ్చన్నారు. విద్యార్థులు ఈవ్ టీజింగ్, గుడ్ టచ్ బ్యాడ్ టచ్‌పై అవగాహన పెంచుకోవాలని సూచించారు. ముఖ్యంగా అమ్మాయిలు ఫేస్‌బుక్, ఇన్ స్టాగ్రామ్ లాంటి సోషల్ మీడియాలో వ్యక్తిగత ఫోటోలు, వివరాలు పంచుకోవడంలో జాగ్రత్త వహించాలని, సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. సైబర్ నేరాలు జరిగితే టోల్ ఫ్రీ1930కు ఫిర్యాదు చేయాలి.ఎవరైనా మహిళలపై అనుచితంగా, అసభ్యంగా ప్రవ ర్తించినట్లైతే ధైర్యంగా షీ టీమ్ వారికి సమాచారం ఇవ్వాలని,మా షీ టీమ్ మొబైల్ నంబర్స్ సిపి వాట్సాప్ నంబర్ 8712685257, సీఐ వాట్సాప్ నెంబర్ 8712685142, ఎస్ఐ వాట్సాప్ నెంబర్ 8712685270కి ఫిర్యాదు చేసిన వివరాలను గోప్యంగా ఉంచి నేరస్థులకు కౌన్సిలింగ్ ఇచ్చి చర్య తీసుకుంటామని అన్నారు. కార్యక్రమంలో ప్రిన్సి పాల్ రాజు, కరెస్పాండంట్ రేవతి, టీచర్స్ శ్రీజ, తేజస్వి, నాగేశ్వర్ రావు, తేజ, రాజేష్, రాజ్ వీర్, మొజాం, ఇంద్ర, షీ టీమ్ నుండి హెడ్ కానిస్టేబుల్ ,జె.మహేందర్,బి. సూర్యనారాయణ ,కానిస్టేబుల్ వంశీకష్ణ తదితరులు పాల్గొన్నారు.



రాజీవ్‌గాంధీ 80వ జయంతి

నవతెలంగాణ-ములుగు

ములుగు జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎండీ చంద్ పాషా ఆధ్వర్యంలో మంగళవారం దివంగత ప్రధాని స్వర్గీయ రాజీవ్‌గాంధీ 80వ జయంతి వేడుకలకు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడకుల అశోక్ విచ్చేసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ దేశం కోసం ప్రణాలిచ్చిన కుటుంబం ఒక్క గాంధీ కుటుంబం మాత్రమే అని రాజీవ్‌కి ఘనంగా నివాళ్లు అర్పించారు. కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గొల్లపల్లి రాజేందర్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బానోత్ రవి చందర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బైరెడ్డి భగవాన్ రెడ్డి,జెడ్పీటీసీ నామకారం చంద్ గాంధీ, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ లు నల్లెల భరత్, బండి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ జిల్లా కోశాధికారిగా గంగిశెట్టి రాజ్‌కుమార్

నవతెలంగాణ-ములుగు



ములుగు జిల్లా కేంద్రానికి చెందిన గంగిశెట్టి రాజకుమార్‌ను బీజేపీ జిల్లా కోశాధికారిగా జిల్లా పార్టీ అధ్యక్షులు సిరికొండ బలరాం మంగళవారం నియమించారు. రాజ్‌కుమార్ శిశు మందిర్ పాఠశాలలో విద్యభాసం ప్రారంభమై, కళాశాల రోజుల్లో, సికేఎం కళాశాలలో కూడా ఏబీవీపీలో పని చేశారు. ఆర్ఎస్ఎస్ కార్యక్రామాల్లో కూడా చురుకుగా పాల్గొంటూ కరోనాకాలంలో సేవా కార్యక్రామాల్లో ముందున్నారు.బీజేపీలో గతంలో వాణిజ్య సెల్ కన్వీనర్‌గా కూడా పని చేశారు. ఈ సందర్భంగా గంగిశెట్టి రాజ్ కుమార్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ బాధ్యత ఇచ్చిన జిల్లా అధ్యక్షులు సిరికొండ బలరాంకు, రాష్ట్ర, జిల్లా నాయకులకు కతజ్ఞతలు తెలుపుతూ రాబోయే రోజుల్లో పార్టీ పటిష్టత కోసం కష్ట పడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపు కోసం ఒక సైనికుడిలా కష్ట పడుతానని తెలిపారు.

షార్ట్‌సర్క్యూట్‌తో ఇంటికి మంటలు

రెండు లక్షల ఆస్తి నష్టం

నవతెలంగాణ-మంగపేట



షార్ట్ సర్క్యూట్‌తో ఇంటికి మంటలు అంటుకొని సుమారు రెండు లక్షల ఆస్తి నష్టం వాటిల్లిన సంఘటన మంగళవారం మండలంలోని బోరు నరసాపురం గ్రామంలో చోటు చేసుకుంది. బాధితుడు నిమ్మగడ్డ శ్రీనివాస్ తెలిపిన సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. మంగళవారం ఉదయం అకస్మాత్తుగా జరిగిన విద్యుత్తు షార్ట్ సర్క్యూట్తో తమ ఇంటి వరండా ప్రాంతంలో భారీగా మంటలు చెలరేగి ఇంట్లోకి మంటలు వ్యాపించాయని తెలిపాడు. షార్ట్ సర్క్యూట్‌తో ఇంట్లో ఉన్న వంట పాత్రలు మంచాలు, వాషింగ్ మిషన్ బట్టలు ఇంటికి చేసిన వైరింగ్ పూర్తిస్థాయిలో కాలిపోయి సుమారు రెండు లక్షల ఆస్తి నష్టం వాటిల్లినట్లు తెలిపాడు. కాగా సంఘటనా స్థలాన్ని స్థానిక ఆర్ఐ శ్రీనివాస్ పరిశీలించారు.



దామెరవాయిలో ఇంటింటా ఆంటీ లార్వా సర్వే

నవతెలంగాణ-తాడ్వాయి

మండలంలోని కాటాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల దామరవాయిలో వైద్యాధికారి డాక్టర్ రంజిత్ ఆధ్వర్యంలో ఏఎన్ఎంలు, హెల్త్ అసిస్టెంట్లు, వైద్య సిబ్బంది టీం మంగళవారం ప్రతి ఇల్లు ఇల్లు తిరిగి యాంటీ లార్వా సర్వే, జ్వరం సర్వే కూడా నిర్వహించారు. డెంగ్యూ దోమల ఉత్పత్తిని అరికట్టేందుకు కూలర్లు, ఫ్రిడ్జ్ ట్రేలు, కుండలు, ఖాళీ టైర్లు, బాక్సులు, లార్వా కలిగి ఉన్న కంటైనర్లను తొలగించారు. నీరు నిల్వ ఉన్న ప్రదేశాల్లో, మురికి కాల్వల్లో దోమల మందు పిచికారి చేశారు. సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎంఎల్‌హెచ్‌పి, ఎండీ ఆస్పియా మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. వ్యక్తిగత శుభ్రత, పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు. కాచి చల్లార్చిన నీటిని తాగాలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఇ ఓ సమ్మయ్య, రాంబాబు, ఏఎన్ఎంలు రాజేశ్వరి, చంద్రకళ, హెల్త్ అసిస్టెంట్లు ముత్తయ్య ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బాధితుడికి రూ.10లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి

కల్లు గీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి రాష్ట్ర కమిటీ సభ్యులు బుర్ర శ్రీనివాస్

నవతెలంగాణ-గోవిందరావుపేట

హసన్‌పర్తి మండలం జయగిరి గ్రామానికి చెందిన జనగాని సదానందంగౌడ్ తన విధి నిర్వహణలో భాగంగా ఈనెల 19న తాటి చెట్టు ఎక్కి కల్లు తీస్తుండగా ప్రమాదావశాత్తు కాలు జారీ కింద పడగ అక్కడిక్కడే మతి చెందాడు. అయితే మంగళవారం గోవిందరావుపేటలో కల్లు గీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి రాష్ట్ర కమిటీ సభ్యులు బుర్ర శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ తక్షణమే ప్రభుత్వం స్పందించి సదానందంగౌడ్ కుటుంబానికి రూ.10లక్షలు ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
7
జనగామ
బుధవారం ఆగస్టు 21, 2024
www.navatelangana.com

పనులు నాణ్యతతో చేపట్టాలి

అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్



నవతెలంగాణ-జనగామ

పాటశాలల అభివృద్ధికి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ద్వారా చేపడుతున్న పనులు నాణ్యతతో ఉండాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ అన్నారు. మంగళవారం జనగామ జిల్లా జనగామ మండలం లోని ఓబుల్ కేశ్వపూర్ గ్రామపంచాయతీ లోని జిల్లా పరిషత్ హై స్కూల్ ల్లో చేపడుతున్న అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ పనులను సంబంధిత అధికారులతో సందర్శించి పర్యవేక్షించారు. అనంతరం పెద్ద రామచర్ల గ్రామంలోనూ , మున్సిపాలిటీ పరిధిలో ఉన్న అంబేద్కర్ నగర్ అంగన్వాడీ కేంద్రాలకు వేస్తున్న పెయింటింగ్ పనులను పరిశీలించారు. చిత్రాలు ఆకర్షణీయంగా కనిపించాలని, ఆకట్టుకునేలా చిత్రీకరణ చేపట్టి పనులు త్వరితగతిన పూర్తి చేయించాలని అధికారులను ఆదేశించారు. అదనపు కలెక్టర్ వెంట జిల్లా విద్యాశాఖ అధికారి రాము, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిణి జయంతి, సిడిపిఓ రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

రుణమాఫీలో అయోమయం : బీఆర్ఎస్వీ



నవతెలంగాణ-శాయంపేట

కాంగ్రెస్ ప్రభుత్వం 2 లక్షల రుణమాఫీ చేస్తామని ఆర్భాటంగా ప్రకటించి, కొంతమంది రైతులకే రుణమాఫీ చేయడంతో, రుణమాఫీ కానీ రైతులందరూ బ్యాంకుల చుట్టూ ప్రదక్షణాలు చేస్తున్నారని, రుణమాఫీ పథకం అయోమయంగా మారిందని బి ఆర్ ఎస్ వి రాష్ట్ర నాయకులు కొమ్ముల శివ ప్రభుత్వాన్ని విమర్శించారు. మండల కేంద్రంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీ పథకాల అమలులో పూర్తిగా విఫలమైందని, ప్రజలను మభ్యపెడుతూ కాలం వెళ్ళదీస్తుందని మండిపడ్డారు. అధికారం చేపట్టి ఎనిమిది నెలలు అవుతున్న ఇప్పటివరకు కొంతమంది రైతులకు మాత్రమే రుణమాఫీ జరిగిందని, ఇందిరమ్మ ఇండ్ల ఊసే లేదని, కళ్యాణ లక్ష్మి పథకంలో తులం బంగారం ఏమైందని, గహలక్ష్మి పథకంలో మహిళలకు నెలకు 2500 పంపిణీ ఎక్కడ ప్రారంభించారని ప్రశ్నించారు. ధరణి పోర్టల్ ను భూమాతగా మార్చినప్పటికీ భూ సమస్యల పరిష్కారం మాత్రం జరగలేదన్నారు. గురుకులాలను పట్టించుకున్న పాపాన పోలేదని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మాజీ సర్పంచ్ అరికిళ్ళ ప్రసాద్, నాయకులు కూతాటి రమేష్, పెంబర్తి భరత్, అరికిళ్ల వెంకట్ పాల్గొన్నారు.

ఘనంగా రాజీవ్‌గాంధీ జయంతి



నవతెలంగాణ-శాయంపేట

మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం రాజీవ్ గాంధీ 80 వ జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఐటి అభివద్ధి కోసం ఆయన చేసిన సేవలను కొనియాడారు. మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ విగ్రహం పెడుతుంటే బిఆర్ఎస్ నాయకులు చిల్లర రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు చిందం రవి, మైనాల కుమారస్వామి, చిట్టిరెడ్డి రాజిరెడ్డి, వలి హైదర్, మారేపల్లి రవీందర్, రఫీ, మార్కండేయ, ప్రపంచ రెడ్డి, రాజు, కట్టయ్య, వీరన్న, చిరంజీవి పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికుడి మృతికి నివాళి



నవతెలంగాణ-ఐనవోలు

కొండపర్తిలోగత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ కేశబోయిన వెంకటస్వామి (47) తాపీ మేస్త్రీ మృతి చెందాడు. మంగళవారం బీఎన్‌కేఎస్ రాష్ట్ర కార్యదర్శి హనుమకొండ జిల్లా ఇంఛార్జి పంకెర్ల కుమారస్వామి యాదవ్, హనుమకొండ జిల్లా అధ్యక్షులు మూలవీర నర్సింహులు, జిల్లా ప్రచార కార్యదర్శి,జేరిపోతుల బిక్షపతి, గ్రామ అధ్యక్షుడు నీరటి కుమారస్వామి హాజరై పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించి కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నీరటి అనిల్ కుమార్, దుబాసి రాజు, సంగినేని సారయ్య, ఇండ్ల రవి, గొడుగు రాజు, మునిగాల సాయిలు, సంగినేని వెంకటస్వామి, ముప్పిడి సాంబయ్య, నాయిని చేరాలు వల్లెపు సమ్మయ్య, వల్లెపు గణపతి, ఎమ్మార్పీఎస్ బొక్కల నారాయణ, వర్ధన్నపేట నియోజకవర్గ ఇంచార్జీ, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, సుమన్, గ్రామ మాజీ సర్పంచ్ శీను గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

బండనాగారంలో కోతుల బీభత్సం

నవతెలంగాణ-బచ్చన్నపేట



బచ్చన్నపేట మండలంలోని బండనాగారం యుపిఎస్ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయురాలుగా విధులు నిర్వహిస్తున్న సుజాత, పాఠశాలలో ఆవరణలో, ఉండగా ఒక్కసారిగా కోతుల గుంపు వచ్చి దాడి చేయడంతో, సుజాత టీచర్ కింద పడడంతో చేయి విరిగింది, సదరు ఉపాధ్యాయులు హాస్పిటల్ కు తరలించారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు ఇజ్జగిరి సిద్దయ్య మాట్లాడుతూ స్కూలు ఆవరణలో కోతుల బెడద ఎక్కువైందని విద్యార్థులను టీచర్లను భయభ్రాంతులకు గురి చేస్తున్నాయని అన్నారు, స్కూలు ఆవరణలో కూడా చెట్లు విపరీతంగా పెరగడం కూడా ఒక కారణమని తెలిపారు.

అత్యాచారానికి పాల్పడిన నిందితులను శిక్షించాలి

నవతెలంగాణ-స్టేషన్ ఘనపూర్



కలకత్తాలో వైద్యురాలిపై అత్యాచారానికి పాల్పడిన నిందితులను శిక్షించాలని కరాటే అసోసియేషన్ నాయకులు పెసర సారయ్య అన్నారు. మంగళవారం కరాటే అసోసియేషన్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీనిర్వహించారు. అనంతరం సారయ్య మాట్లాడుతూ ఇలాంటి దుర్ఘటనలు పునరావృతం కాకుండా ఉండాలంటే దుండగులను నడిరోడ్డుపై ఉరితీయాలని డిమాండ్ చేశారు. మహిళలపై అఘాయిత్యాలురోజురోజుకి పెచ్చరిల్లిపోతున్నాయని, ప్రభుత్వాలు మహిళల రక్షణ కోసం కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో కరాటే మాస్టర్లు పెసరు సారయ్య, వంగ శ్రీనివాస్, పొదల రాజేష్, శివ, మహమ్మద్ జావిద్, రజాక్, నాగరాజు, డా. కర్ణాకర్ రెడ్డి, హేమంత్ రాజ్, చింత జగదీశ్, రహ్మతుల్లా, కొలనుపాక శరత్, వినయ్, కుమార్, మోహన్, హైమ, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలు











నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

భారతరత్న, మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలను మంగళవారం స్థానిక కాంగ్రెస్ జిల్లా కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. డిసిసి అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి ఆదేశానుసారం నిర్వహించిన ఈ వేడుకల్లో పార్టీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు బడికె ఇందిర, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బనుక శివరాజ్ యాదవ్ తదితర నాయకులు మాట్లాడుతూ భారత దేశంలో శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని, ఐటి రంగాన్ని ఎంతో విస్తృతంగా ప్రపంచంలోనే అగ్ర భాగాన భారతదేశం ఉన్నదంటే దానికి కారణం రాజీవ్ గాంధీ అని కొనియాడారు. రాజీవ్ గాంధీ హయాంలో ప్రవేశపెట్టిన ఆర్థిక సంస్కరణలు, సామాజిక సంస్కరణ ద్వారానే ఈరోజు దేశం ఆర్థికంగా ఉన్నతమైన స్థితిలో ఉందన్నారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కలిసి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నర్సింగరావు, పట్టణ అధ్యక్షుడు బుచ్చిరెడ్డి, మండలాధ్య క్షుడు నరసింహారెడ్డి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వంగాల కళ్యాణి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ గాదేపాక రామచంద్రం, మహిళాపట్టణ అధ్యక్షురాలు జక్కుల అనిత వేణుమాధవ్, పిఎసిఎస్ డైరెక్టర్ వంగాల మల్లారెడ్డి, ఎంపీటీసీ మెరుగు బాలరాజు గౌడ్, బడికె కృష్ణస్వామి, కట్ట కృష్ణ, మాజీ ఎంపీటీసీ తుపాకుల రాములు తదితరులు పాల్గొన్నారు.

మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో ...

ఆలిండియా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అల్కలాంబ పిలుపు మేరకు, రాష్ట్ర మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీత రావు, జిల్లా అధ్యక్షులు శ్రీ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆదేశానుసారం జనగామ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి బడికే ఇందిర ఆధ్వర్యంలో భారత దేశ మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను మంగళవారం స్థానిక డిసిసి కార్యాలయంలో ప్రత్యేకంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. భారతదేశానికి చిన్న వయస్సులోనే ప్రధాని అయ్యి ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకు వచ్చి బడుగు బలహీనవర్గాలకు పెద్ద పీట వేసిన మహనీయులని కొనియాడారు. కంప్యూటర్ , సెల్ ఫోన్లు , టెలికం, ఐటీ రంగాలలో భారత దేశాన్ని అభివద్ధి పథంలో నడిపించిన నేత అని, ఈరోజు మనం ఈ స్థాయి లో ఉన్నాం అంటే అది ఆయన ఘనతే అన్నారు. తను దేశం కోసం ప్రాణాన్ని త్యాగం చేసిన గొప్ప నాయకుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పిన్నింటి కావ్య శ్రీ రెడ్డి, జిల్లా జనరల్ సెక్రటరి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వంగాళ కల్యాణి, పట్టణ మహిళా అధ్యక్షురాలు జక్కుల అనిత, 4 వ వార్డు కౌన్సిలర్ మంత్రి సుమలత, రఘునాథపల్లి మండల అధ్యాక్షురాలు ఉష, లింఘల ఘనపూరు మండల అధ్యక్షురాలు శ్రీలత రెడ్డి ,మైనార్టీ అధ్యక్షురాలు మున్నిబేగం, వివిధ వార్డుల అధ్యక్షురాలు నవనీత , ధనలక్ష్మి ,అల్ల అనిత, రేణుక ,శ్రీలత ,సీనియర్ నాయకురాలు అండాలు ,సక్కుబాయి, వివిధ మండలాల్లోని గ్రామ శాఖ అధ్యక్షులు మహిళ నాయకురాళ్ల అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పాలకుర్తి : భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ స్ఫూర్తితో తెలంగాణలో సీఎం రేవంత్ రెడ్డి నేతత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వ పాలన కొనసాగుతుందని నిబ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ అన్నారు. ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 70వ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని మంగళవారం మండల కేంద్రంలో గల రాజీవ్‌గాంధీ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి గౌడ్, కొడకండ్ల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు లతో కలిసి పూలమాలవేసి నివాళులు అర్పించిన అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. మండల కేంద్రంలో గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ భారతదేశాన్ని ఐటి రంగంలో అభివృద్ధి చేసిన ఘనత రాజీవ్ గాంధీకి దక్కిందన్నారు. టెలి కమ్యూనికేషన్, ఐటి రంగాల్లో పెనుమార్పులను తీసుకువచ్చారని తెలిపారు. సమాచార విప్లవ పితామహుడిగా రాజీవ్ గాంధీ పేరు సంపాదించుకున్నాడని తెలిపారు. రాజీవ్ గాంధీ స్ఫూర్తితో రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగురవేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో గుగ్గిళ్ళ ఆదినారాయణ, నాయకులు భైరవ్ భార్గవ్, జలగం కుమార్, గంగు కష్ణమూర్తి, చిలువేరు కృష్ణమూర్తి, గోనె మహేందర్ రెడ్డి, మాజీ ఎంపీపీలు కారుపోతుల శ్రీనివాస్ గౌడ్, గడ్డం యాకసోమయ్య బొమ్మగాని భాస్కర్ గౌడ్, నలమాస రమేష్ గౌడ్, బైకాని ఐలేష్ యాదవ్, మాదాసు హరీష్ గౌడ్, లావుడియా భాస్కర్ నాయక్, బండిపెల్లి మనమ్మ, గాదెపాక భాస్కర్, బానోతు కిషన్ నాయక్, ఏలూరి యాకన్న, వెంకటయ్య బానోతు రమేష్ నాయక్, తాళ్ల సోమనారాయణ, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

లింగాలఘణపురం : మండలం లోని నేలపోగుల గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా రాజీవ్ గాంధి జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. భారతరత్న ,మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా సాంస్కృతిక సేన రాష్ట్ర కార్యదర్శి నేలపోగుల మాజీ ఎంపీటీసీ డాక్టర్ గుగ్గిల్ల నర్సయ్య నేలపోగుల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాజీవ్ గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా నాయకులు మాట్లడుతూ భారతదేశంలో శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని ఐటీ రంగాన్ని ఎంతో విస్తృతంగా ప్రపంచంలోనే అగ్రభాగాన భారతదేశం ఉన్నది అంటే దానికి కారణం రాజీవ్ గాంధీ గారు అని కొనియాడారు. వారి యొక్క సేవలు భారతదేశానికి ఎంతో ప్రాధాన్యత కలిగినటువంటి సమయమని వారు చేసినటువంటి ఆర్థిక సంస్కరణలు సామాజిక సంస్కరణలు ద్వారానే ఈరోజు భారతదేశ ఆర్థికంగా ఉన్నతమైన స్థితిలో ఉందని అన్నారు. వారి ఆశయసాధన కోసం మేమందరం కూడా కలిసి ముందుకు సాగుతామని ఈ సందర్భంగా వారు తెలిపారు.

కొడకండ్ల : స్వర్గీయ మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను పురస్కరించుకొని మంగళవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఇంచార్జి ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు పట్టణ అధ్యక్షుడు రవీందర్ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి కేక్ కట్ చేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ ప్రధానమంత్రి హయాంలో బడుగు బలహీన వర్గాల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ఇంప్లిమెంటేషన్ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదే అన్నారు. అనంతరం ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బిక్షపతి మైనార్టీ సెల్ అధ్యక్షులు అబ్దుల్లా మండల మహిళా అధ్యక్షురాలు శ్రీ వర్ధ సోషల్ మీడియా కోఆర్డినేటర్ బత్తుల వెంకన్న వివిధ గ్రామాలకు చెందిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బచ్చన్నపేట : మండల కేంద్రంలో పార్టీ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం, వద్ద జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి, మండల అధ్యక్షుడు నూకల బాలిరెడ్డి ఆదేశాల మేరకు కార్యకర్తలు,నాయకుల మధ్య స్వర్గీయ రాజీవ్ గాంధీ 80 జయంతి వేడుకలను ఘనంగా జరిపారు.రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం వారు మాట్లాడుతూ భారతదేశానికి ప్రధానిగా ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకొచ్చి, బడుగు బలహీన వర్గాలకు పెద్ద పీట వేయడం జరిగిందన్నారు.

సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఇందిరమ్మ రాజ్యం సాధించుకుంటామని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత పథకాలను అమలు చేసి ఇది ప్రజల ప్రభుత్వం రైతన్న ప్రభుత్వమని అన్నారు. ఈ సందర్భంగా ఏఎంసీ మాజీ చైర్మన్ మాసపేట రవీందర్ రెడ్డి,, మండల సీనియర్ నాయకులు ఎండి మసూద్, అల్వాల రాధా ఎల్లయ్య,మండల యువ నాయకుడు జిల్లా సందీప్ నారాయణరెడ్డి,చెరుకూరి శ్రీనివాస్ , దాచేపల్లి నర్సింగరావు, సీనియర్ నాయకులు వేముల వెంకట్ గౌడ్ ,అంబాల ఆగయ్య, గుర్రపు బాలరాజు, సందెల రాము, కొండ హరికృష్ణ, వేముల భద్రయ్య ,జంగిలి స్వామి గార్లపాటి మహిపాల్ రెడ్డి, జ్యోతి భాస్కర్ ,కోక్కల కొండ బాబు, వేముల వెంకటేష్ ,ఆరేళ్ల భాస్కర్ , కనకరాజు ,చింతల కరుణాకర్, మహిళా కార్యకర్తలు బొమ్మెర్ల వేణు వందన ,బుర్ర బాలమని, నీల కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

రుణమాఫీ కాలేదని సింగరాజుపల్లిలో రోడ్డెక్కిన రైతన్నలు

మద్దతు తెలిపిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

నవతెలంగాణ-దేవరుప్పుల



వ్యవసాయ రుణం మాఫీ కాలేదని మండలంలోని సింగరాజుపల్లి గ్రామంలోని ఎబిజివిబి వద్ద రైతులు చేపట్టిన ధర్నాకి మద్దతుగా మాజీ మంత్రి, బిఆర్ఎస్ పార్టీ పాలకుర్తి నియోజక వర్గ ఇంచార్జీ ఎర్రబెల్లి దయాకర్ రావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ రుణమాఫీ ఎగ్గొట్టి రైతులతో ఈ ప్రభుత్వం చెలగాటం ఆడుతుందని, మొదటగా రైతు రుణమాఫీకి 49,500 కోట్లు అవసరం అని చెప్పి,మళ్లీ మాట మార్చి కేబినెట్లో 31వేల కోట్లు సరిపోతాయని చెప్పి,మళ్లీ మాట మార్చి బడ్జెట్లో కేటాయించింది. కేవలం 26 వేల కోట్లు మాత్రమేనని ఇందులో కూడా మూడు విడతల వారీగా చివరగా చేసిన రుణమాఫీ కేవలం 17 వేల కోట్లు మాత్రమేనని,ఈ విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం మాటిమాటికి మాటమార్చి రైతులను మోసం చేస్తుందన్నారు. రుణమాఫీ కాక ఆందోళనలో ఉన్న లక్షలాది మంది రైతులకు తాము తమ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని, ఆరు కాలం కష్టపడి పండించిన రైతుకు ఈ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి రైతుల పట్ల చిన్నచూపు చూస్తూనే ఉం దని,పాలకుర్తి నియోజకవర్గంలో కనీసం పంట పండించుకు నేందుకు రైతులకు సాగునీరు కూడా అందించలేని దుస్థితిలో ఈ ప్రభుత్వం ఉందని,వెంటనే ప్రభుత్వం దిగివచ్చి పూర్తిగా రుణమాఫీ చేసి అలాగే రైతులకు సాగు నీరు అంది ఇవ్వాలని,కనీసం 40 శాతం కూడా రుణమాఫీ కాకముందే రుణమాఫీ అయిపోయిందని సంబరాలు చేసుకోవడం చూస్తుంటే ఈ ప్రభుత్వం రైతులపట్ల ఎంత దూర్మార్గ ధోరణిలో ఉందో తెలుస్తుందని అన్నారు .

రాష్ట్ర వ్యాప్తంగా రుణమాఫీ కావాల్సిన రైతులు 47 లక్షల మంది ఉంటే కేవలం 22 లక్షల మందికి మాత్రమే రుణమాఫీ చేసి రుణమాఫీ అయిపోయిందని చెప్పటం హాస్యాస్పద్దంగా ఉందని,రైతు రుణమాఫీకి ఈ ప్రభుత్వం చేసింది గోరంతా అయితే ప్రకటనలకు ఖర్చు చేసింది కొండంతని,ప్రతీ ఒక్క రైతుకి న్యాయం అయ్యేవరకు ఈ పోరాటం ఆగదని, ప్రతీ ఒక్కరైతుకి రుణమాఫీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు, మహిళా రైతులు పాల్గొన్నారు.

కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలి

నవతెలంగాణ-బచ్చన్నపేట



గ్రామాల్లో పారిశుధ్య పనులు మొదలుకుని అన్నిరకాల అభివృద్ధి కార్యక్రమాల్లో కీలకంగా పనిచేస్తున్న పంచాయతీ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని పంచాయతీ కార్మికుల జెఎసి జిల్లా నాయకుడు కొమురవెల్లి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంచాయతీ కార్మికులకు ఇచ్చిన అన్నిర కాల హామీలను గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని ఆరోపించారు. అవే విషయాలను తన ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధి కారంలోకి వచ్చిన నేపథ్యంలో కార్మికులకు న్యాయం చేయాలన్నారు. రూ.19,500లు కనీస వేతనం, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం, ప్రమాద, సహజ మరణ భీమా సౌకర్యం కల్పించాలన్నారు. మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేసి ఉద్యోగులను వివిధ కేటగిరీలుగా విభజిం చాలన్నారు., 30శాతం పీఆర్సీని అమలు చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్మిక నాయకులు తాళ్ల ప్రభాకర్,ఎండి అన్వర్,నాగయ్య, బాబు,రాజు,అశోక్,కిష్టయ్య,ఎల్లవ్వ,లలిత, శామల,నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

బస్సుల వైబ్రేషన్‌తో వణుకుతున్న ప్రయాణికులు

నవతెలంగాణ-బచ్చన్నపేట



తెలంగాణ రాష్ట్రంలో ఉచిత ప్రయాణ సౌకర్యం వల్ల ప్రయాణ ప్రాంగణాలు రద్దీ పెరిగింది. బస్సుల్లో జనం కిక్కిరిసి ప్రయాణిస్తున్నారు. దీంతో ఆర్టీసీ ఆదాయం గణనీయంగా పెరిగింది. ఆరుగ్యారంటీల్లో భాగంగా ప్రభుత్వం మహాలక్ష్మి పథకం తీసుకురావడం వల్లనే ఇందుకు ప్రధాన కారణం. గత డిసెంబర్లో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ముందుగా మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించడంతో ఆర్టీసీకి జోరుగా కలిసి వచ్చిన విషయం. రాష్ట్రంలోని అత్యధికులు ఆర్టీసీ బస్సులోనే ప్రయాణం సాగిస్తున్నారు.మహాలక్ష్మి పథకానికి సంబంధించిన ప్రయాణికుల వివరాల నమోదును జీరో టికెట్ ద్వారా సాఫ్ట్‌వేర్‌లో సైతం పొందుపరిచారు. ఈ పథకానికి అవసరమయ్యే చార్జీలకు అయ్యా మొత్తాన్ని ప్రభుత్వమే రీయింబర్స్ మాదిరిగా భరిస్తుంది.

మండల కేంద్రంలోని బస్టాండుకు ముఖ్యంగా జనగామ డిపో నుండి సిద్దిపేట వరకు వెళ్లే బస్సులు అత్యధికం గా నడుస్తుంటాయి. ఉచిత ప్రయాణంతో జనగామ డిపోలోని బస్సులకు అత్యధిక ఆదాయం సమకూరుస్తున్నట్లు డిపో అధికారులు వెల్లడిస్తున్నారు. ఇదిలా ఉంటే ప్రభుత్వం మారకముందే కూకట్‌పల్లి డిపో నుండి సుమారుగా 8 ట్రిప్పులు రోజువారిగా బచ్చనపేటకు వస్తూ వెళుతుండేటివి బచ్చన్నపేట మండల పరిధిలోని ప్రయాణికులు నిత్యం హైదరాబాద్‌కు పనుల నిమిత్తం అత్యధికంగా వెళుతుంటారు. ఈ బస్సుల సౌకర్యంతో ఇక్కడి ప్రయాణాకులకు ఎంతో సుల భతరం అవడంతో జనగామ కు వెళ్లి అక్కడి నుండి హైదరాబాద్ కు వెళ్లే ప్రయాణికులు బచ్చన్నపేటలోని ఏక్కుతూ ప్రయాణాలు సాగి స్తున్నారు.

కూకట్‌పల్లి కి వెళ్లే బస్సుల్లో అత్యధిక వైబ్రేషన్..

అయితే కూకట్పల్లి నుండి బచ్చన్నపేటకు నిత్యం 8 ట్రిప్పులు కొనసాగిస్తున్న ఆర్టీసీ బస్సులు సిటీ ఎక్స్ప్రెస్ లు కావడంతో వైబ్రేషన్ తో ప్రయాణికులు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు. ప్రయాణికులు ఇవేమి బస్సులు రా నాయనా అని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.సిటీలో కాలం చెల్లిన బస్సులన్నీ బచ్చన్నపేటకు వేసి ఓవైపు అత్యధిక ఆదాయం పొందుతున్న ఆర్టీసీ అధికారులకు ఇవేమీ కనబడుతున్నట్లుగా లేదు అని ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా వైబ్రేషన్ వచ్చే బస్సులను నిలిపివేసి కొత్త బస్సులను నడపాల్సిందిగా ప్రయాణికులు కోరుతున్నారు.

నవతెలంగాణ
8
మహబూబాబాద్
బుధవారం ఆగస్టు 21, 2024 www.navatelangana.com

మెగా రక్తదాన శిబిరం

నవతెలంగాణ-కేసముద్రంరూరల్

కేసముద్రం మండల కేంద్రం లోని స్థానిక హరిహర గార్డెన్ లో లయన్స్ క్లబ్ ఆఫ్ కే సముద్రం , రెడ్ క్రాస్ సొసైటీ వారి ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు మామిడి అశోక్ అధ్యక్షతన లయన్స్ క్లబ్ సభ్యుడు మడిపెద్ది వెంకటేష్ జన్మదినం సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయనైనది. ఈ కార్యక్రమాన్ని ముఖ్యఅతిథిగా సిఐ సర్వయ్య , ఎమ్మార్వో దామోదర్ , ఎస్సై మురళీధర్ రాజు, విచ్చేసి ప్రారంభించారు . 50 యూనిట్ల వరకు బ్లడ్ డొనేషన్ చేయడం జరిగింది. బ్లడ్ డొనేషన్ చేసిన దాతలు అందరికి ముఖ్య అతిథులందరూ అభినందించి సర్టిఫికెట్ ప్రధానం చేశారు.రక్తదాన శిబిరం ఏర్పాటుచేసిన బర్త్ డే బాయ్ మడిపెద్ది వెంకటేష్ ని అభినందించారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సంస్థ జిల్లా ట్రెజరర్ మాధవ పెద్ది వెంకటరెడ్డి రిటైర్డ్ తహసిల్దార్, వెంకన్న మహబూబాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి ,డాక్టర్ హితిష్ కుమార్ , టెక్నీషియన్ కిరణ్ , సుమన్ రెడ్డి సిబ్బంది అరుణ , సరిత , నౌసిన్ ,రాజ్ కుమార్ , క్లబ్బు సెక్రటరీ రావుల నవీన్ రెడ్డి , ట్రెజరర్ లక్కాకుల సత్యనారాయణ, ఫాస్ట్ జెడ్ సి చిర్ర యాకంతం గౌడ్ , ఎర్నం శ్రీరాములు , ఊకంటి యాకుబ్ రెడ్డి ,సభ్యులు శ్రీ కరివేదుల కష్టారెడ్డి ,మారం సమ్మిరెడ్డి ,చింత కర్ణాకర్, బెజ్జం ప్రేమ్ కుమార్ ,పరంకుశం శ్రీహరి ,తంగళ్ళపల్లి భాస్కర్ బోగోజు నాగేశ్వర చారి , రుద్ర శ్రీకాంత్ ,దాసరి అశోక్ కుమార్, సట్ల శివ, భరత్ చీదర ఆనంద్ ,గంజి వీరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కరాటే లో మెడల్స్ సాధించిన విద్యార్థులు

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ లోని హెూలీ వర్డ్స్ హై స్కూల్ విద్యార్థిను లకు భువనగిరిలో జరిగిన నాలుగో జాతీయ కరాటే ఓపెన్ ఛాంపియన్షిప్లో మెడల్స్ సాధించినట్లు కరస్పాండెంట్ ఎస్తేరు జయశ్రీ ఒక ప్రకటనలో తెలిపారు పాఠశాల విద్యార్థులు ఎస్. కె. మదిహ ఫిర్దోస్ (7 వ తరగతి), ఎస్. కె. మిన్హా ఫిర్దోస్ నాలుగో తరగతికి గోల్డ్ మరియు సిల్వర్ మెడల్స్ సాధించినట్లు తెలిపారు . ఈ సందర్భంగా పాఠశాల కరెస్పాండంట్ ఎస్తేరు జయశ్రీ, ప్రిన్సిపాల్ ఉదయశ్రీ, డైరెక్టర్ అనుదీప్, వైస్- ప్రిన్సిపాల్ సాహితి విద్యార్థినులను అభినందించారు. ఇలా ప్రతి విద్యార్థి టాలెంట్స్ ను గుర్తించి సాధన చేసి దేశానికి కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని పాఠశాల డైరెక్టర్ అనుదీప్ విద్యార్థులను ప్రోత్సహించారు. కార్యక్రమములో పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయ బందం పాల్గొన్నారు.

బీఆర్ఎస్ శ్రేణులు ధైర్యంగా ఉండాలి

73 వ జన్మదిన వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్

నవతెలంగాణ -మరిపెడ

డోర్నకల్ నియోజకవర్గంలో బి.ఆర్.ఎస్ శ్రేణులు ధైర్యంతో ఉండాలని మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ అన్నారు. మంగళవారం ఉగ్గంపల్లి తన స్వగృహంలో 73వ జన్మదిన వేడుకలు కార్యకర్తల నడుమ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ కేకును మాజీ ఎంపీ , బి ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి మాలోత్ కవిత,తో కలిసి కేక్ కట్ చేశారు. నియోజకవర్గంలోని నాయకులు కార్యకర్తలు మాజీ ప్రజాప్రతినిధులు భారీ స్థాయిలో కదిలి వచ్చి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కార్యకర్తలను ఉద్దేశించి రెడ్యానాయక్ మాట్లాడుతూకాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరిస్తుందని రానున్న రోజులు మనవే అని ఇప్పటికైనా బిఆర్ఎస్ శ్రేణులు అభిమానులు ఆధర్య పడకుండా ఉండాలని, కాంగ్రెస్ ప్రభుత్వం గత ఎన్నికల్లో ప్రజలకి చేసిన వాగ్దానాలను ప్రజలకు వివరిస్తూ ప్రజల పక్షాన నిలవాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షురాలు,మాజీ ఎంపీ మాలోత్ కవిత, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు, జిల్లా నాయకులు రామడుగు అచ్యుతరావు, మున్సిపల్ చైర్ పర్సన్ గూగులోత్ సింధూర రవి, మాజీ ఎంపీపీ గుగులోత్ అరుణ రాంబాబు, మాజీ జెడ్పిటిసి తేజావత్ శారద రవీందర్ నాయక్, మాజీ రైస్ మిల్లర్ల సంఘం అసోసియేషన్ అధ్యక్షులు డిఎస్ రవిచంద్ర, మాజీ ఎంపీపీ గూగులోత్ వెంకన్న, ఎండి అయూబ్ ,వార్డు కౌన్సిలర్లు బాదావత్ శ్రీనివాస్, రేఖ లలిత వెంకటేశ్వర్లు, పానుగోత్ సుజాత వెంకన్న, బోడ పద్మ, ఊరుకొండ శ్రీనివాస్, కిషన్ నాయక్, ఎడెల్లి పరుశరాములు, హతి రామ్ నాయక్, కౌసల్య గణేష్, ఉపేంద్ర, భయ్యా బిక్షం, కోఆప్షన్ సభ్యులు మక్సుదు, ఉప్పల నాగేశ్వరరావు, ఖైరానా బేగం హుస్సేన్, నాయకులు శ్వేతా ముఖేష్ ,కేలోత్ వస్రం, బాలాజీ నాయక్, శ్రీనివాస్, వివిధ మండలాలకు చెందిన నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

దంతాలపల్లి:

డోర్నకల్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే డి ఎస్ రెడ్యా నాయక్ జన్మదిన సందర్భంగా దంతాలపల్లి మండల టిఆర్ఎస్ శ్రేణులు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్వగ్రామమైన చిన్నగూడూరు మండలం ఉగ్గంపల్లి గ్రామంలో తనను కలిసి పుష్పగుచ్ఛం అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ధర్మారపు వేణు, మాజీ జెడ్పి వైస్ చైర్మన్ నూకల వెంకటేశ్వర రెడ్డి, మండల నాయకులు ఒల్లాద్రి మల్లారెడ్డి, కిషోర్, మద్దిరాల వీరస్వామి, సోషల్ మీడియా మండల అధ్యక్షులు చిల్ల రామకష్ణ, తండా రాములు, వెంకన్న ,రామ్మూర్తి, చిరగని సుధాకర్, దుబ్బాకుల అవిలయ్య, సత్తయ్య, గుండ గాని యాకయ్య, రమణారెడ్డి, భరత్ కుమార్, మల్లం ప్రవీణ్, పాక ధర్మయ్య, కష్ణ, వెంకన్న, ఉప్పలయ్య, తదితరులు పాల్గొన్నారు.

విశ్రాంత ఉపాధ్యాయుడి ధాతృత్వం.

నవతెలంగాణ-కేసముద్రం రూరల్:



కే సముద్రం మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కల్వల స్కూల్లో మంగళవారం విశ్రాంతి ఉపాధ్యాయుడు రూ. 20,000/- రూపాయలు విలువ గల కుర్చీలు, పాఠశాలకు అందజేసి వారి దాతత్వాన్ని, చాటుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బండారు నరేందర్ మాట్లాడుతూ వెంకటేశ్వర్లు స్కూల్ అసిస్టెంట్ హిందీ ఉపాధ్యాయుడిగా ఈ మధ్యనే పదవి విరమణ పొందారు.విదులు నిర్వహించిన పాఠశాలను గుర్తుపెట్టుకొని పాఠశాలకు ఫర్నిచర్ దానం చేయడం గొప్ప మనసు కు నిదర్శనం అని, కొనియాడారు, ,మిగతా ఉపాధ్యాయులు , విద్యార్థిని,విద్యార్థులు వీరిని ఆదర్శంగా తీసుకోవాలని ఆకాంక్షించారు., దీనిని స్పూర్తిగా తీసుకొని విద్యార్థిని, విద్యార్థులు చక్కగా చదువుకోని, సేవభావమును అలవర్చుకోవాలని కోరారు. వీరు ఈ స్కూల్లో సుమారు ఆరు సంవత్సరాలుగా విద్యార్థులకు, విద్యను వారి సేవలు కొనసాగించడం జరిగింది. ఆ కతజ్ఞతతో పాఠశాలకు సేవ చేయడం ఆనందాన్నిచ్చిందని. వారు పేర్కొన్నారు. కాగా ఉపాధ్యాయులు వారిని శాలువతో సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో, . ఏకాంబ్రం . సదానందం, సత్యనారాయణ, యాకాబ్రం, బాలశౌరెడ్డి, నాగేందర్, బిక్షపతి, రాజేంద్ర చారి, రాము, శ్రీనివాస్, రాములు, నాగరాజు,జుబేర్ అలీ, పిడి కొప్పుల శంకర్, సిఆర్పి ఉదయ్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

ఎర్రబెల్లి గూడెంలో ఉచిత వైద్య శిబిరం.. మందులు పంపిణీ

నవతెలంగాణ-నెల్లికుదురు

ఈ సీజనల్ వ్యాధులతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్న తరుణంలో మండలంలోని ఎర్రబెల్లి గూడెం గ్రామంలో బాలవికాస జనవికాస మెయిన్ కోఆర్డినేటర్ ఏం రామ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని లక్ష్మీ నరసింహ హనుమకొండ వారి సహకారంతో నిర్వహించినట్లు బాలవికాస మెయిన్ కోఆర్డినేటర్ ఎం రామ తెలిపారు మంగళవారం ఎర్రబెల్లి గూడెంలో శ్రీ వైద్య నిపుణులు డాక్టర్ నికిత్ ప్రజలకు వైద్య పరీక్షలు రెండు వందల మందికి నిర్వహించి మందులను అందించే కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు ఈ కార్యక్రమంలో బాలవికాస కోఆర్డినేటర్ సరిత ఆస్పత్రి సిబ్బంది కష్ణవేణి ప్రసన్న రాజేష్ తదితరులు పాల్గొన్నారు

క్యాంపు నిర్వహించడం పట్ల హర్ష వ్యక్తం

ఎర్రబెల్లి గూడెం గ్రామంలో ఈ ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించి పేద ప్రజలకు మందులను ఉచితంగా అందించడం పట్ల గ్రామస్తులు హర్ష వ్యక్తం తెలియజేశారని అన్నారు ఈ సందర్భంగా హర్ష వ్యక్తం ప్రకటించిన గ్రామ ప్రజలకు ధన్యవాదాలు కానీ బాలవికాస మెయిన్ కోఆర్డినేటర్ ఎం రమ తెలిపినట్టు తెలిపారు.

మహిళల భద్రత సైబర్ క్రైమ్ ట్రాఫికింగ్ మత్తు పదార్థాలపై అవగాహన సదస్సు

తొర్రూర్ డీఎస్పీ సురేష్

నవతెలంగాణ-నెల్లికుదురు



మహిళల భద్రత, సైబర్ క్రైమ్, ట్రాఫిక్, మరియు మత్తు పదార్థాల,పై పూర్తిస్థాయిలో అవగాహన సదస్సును నిర్వహించినట్లు తొర్రూరు డిఎస్పి సురేష్ తెలిపారు మహబూబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేక ఆదేశానుసారంగా అడిషనల్ ఎస్పీ చెన్నయ్య ఆధ్వర్యంలో, ఆదర్శ పాఠశాల బాలికల ఉన్నత పాఠశాల, మోడల్ స్కూల్,జూనియర్ కాలేజ్ జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాల విద్యార్థులకు సీఐ జగదీష్ తో కలిసి మంగళవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా షీ టీం అవగాహన కార్యక్రమం నందు తొర్రూర్ డిఎస్పీ సురేష్ సర్ , సైబర్ క్రైమ్ సీఐ జగదీష్ , నెల్లికుదురు %ాఱ% చిర రమేష్ బాబు , షీ టీం ఎస్సై సునంద నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో షీ టీం గురించి వివరిస్తూ విద్యార్థులందరూ సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలని అపరిచిత వ్యక్తులతో ఫోన్ కాల్స్ గాని వాట్సాప్ కాల్ గాని మాట్లాడవద్దని అపరిచిత వ్యక్తులు కానీ అపరిచిత గ్రూపుల నుండి వచ్చినటువంటి ఆన్ కాన్ లింకులను ప్రెస్ చేయవద్దని వివరిస్తూ ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడు వెంటనే 1930 అనే టోల్ ఫ్రీ నెంబర్ కి కాల్ చేసి సమస్యను పరిష్కరించుకోవాలని తెలిపారు, ఈ అవగాహన కార్యక్రమంలో భాగంగా అమ్మాయిలు వివిధ గ్రామాల నుండి వస్తుంటారు. ఎవరిని గుడ్డిగా నమ్మొద్దని తమ వ్యక్తిగత విషయాలను వ్యక్తిగత ఫోటోలని సోషల్ మీడియాలో గాని, ఇతరులకు గాని షేర్ చేయొద్దని.. అట్టి ఫోటోలను అడ్డుపెట్టుకొని బ్లాక్ మెయిల్ చేసే అవకాశం ఉంటుంది, కావున తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ఒకవేళ ఎవరైనా అలా బ్లాక్మెయిల్ చేసినట్లయితే పరువు పోతుందని భయపడకుండా షీ టీమ్ ని సంప్రదించాలని... షీ టీం కి కంప్లైంట్ చేసినట్లయితే కంప్లైంట్ యొక్క వివరాలు గోప్యం గా ఉంచబడతాయని, బాధితురాలు షీ టీమ్ ఆఫీస్ కి రాలేని పక్షంలో షీ టీం సభ్యులే వారి దగ్గరికి వెళ్తారని కావున ఎలాంటి భయం లేకుండా కంప్లైంట్ చేయాలని, షీ టీమ్ వాట్స్ అప్ నంబర్స్ 8712656935, 7901142009 కి తెలియచేసిన చో తగిన చర్య తీసుకుంటామని అన్నారు ఈ కార్యక్రమంలో షీ టీం సిబ్బంది ఏఎస్ఐ ఆనందం డబ్ల్యూ ఈ సి పార్వతి సిబ్బంది సుప్రజా జయశ్రీ రేణుక తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలు







నవతెలంగాణ-మరిపెడ

భారత దేశ అభివృద్ధిలో, దేశంలో ఐటీ రంగం ఏర్పాటు చేసి ప్రపంచ దేశాల నుంచి పెట్టుబడులు రప్పించడంలో మాజీ ప్రధాని, దివంగత నేత రాజీవ్ గాంధీ కషి ఎనలేనిదని మరిపెడ పట్టణ అధ్యక్షుడు షేక్ తాజోద్దీన్ అన్నారు. మంగళవారం రాజీవ్ గాంధీ 80వ జయంతిని పురస్కరించుకుని మునిసిపల్ కేంద్రంలోని మహబూబాబాద్ క్రాస్ రోడ్డులో ఉన్న రాజీవ్ గాంధీ విగ్రహానికి తాజోద్దీన్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు పూల మాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా దేశానికి ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. . ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోత్ రవినాయక్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు రజినికాంత్, జిల్లా నాయకులు కొంపెల్లి సురేందర్ రెడ్డి, టౌన్ యూత్ ప్రెసిడెంట్ కుడితి నర్సింహా రెడ్డి, మండల నాయకులు బోర గంగయ్య, కారంపూడి ఉపేందర్, అలువాల ఉపేందర్, బంక ప్రమోద్, దేవరశెట్టి లక్ష్మినారాయణ, యూత్ నాయకుడు బానోత్ మహేష్, సాయి ముదిరాజ్, బోర నవీన్ యాదవ్, జాటోత్ రమేష్, ఇస్లావత్ సుధాకర్, వెంకటసాయి, రావుల రవి, దేవరశెట్టి కష్ణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

పెద్దవంగర:

దేశం కోసం ప్రాణాలర్పించిన మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ ఆశయాలను యువత కొనసాగించాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్, తొర్రూరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు హమ్య నాయక్ అన్నారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ శ్రేణులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. . కార్యక్రమంలో ఎమ్మెల్యే వ్యక్తిగత సహాయకులు విజేందర్ రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు రంగు మురళి గౌడ్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాజేష్ నాయక్, మండల యూత్ అధ్యక్షుడు బీసు హరికష్ణ, మండల సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ ఎరుకల సమ్మయ్య గౌడ్, సీనియర్ నాయకులు సంకెపెల్లి రవీందర్ రెడ్డి, బానోత్ వెంకన్న, ఊట్ల వీరారెడ్డి, బానోత్ రాంచరణ్, మోర్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.

నవ తెలంగాణ-బయ్యారం:

మండల కేంద్రంలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా రాజీవ్ గాంధీ విగ్రహంకు పూల మాలలు వేసి నివాళులర్పించి పండ్లు, స్వీట్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కంబాల ముసలయ్య, యూత్ కాంగ్రెస్ నాయకులు తమ్మిశెట్టి వెంకటపతి, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నెల్లికుదురు:

భారతరత్న భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 80వ జయంతి వేడుకను ఘనంగా నిర్వహించినట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్ తెలిపాడు మండల కేంద్రంలోని పార్టీ కార్యకర్తలతో కలిసి మంగళవారం ఘనంగా నిర్వహించే కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజీవ్ గాంధీ కుటుంబం దేశానికి ఎంతో సేవ చేసిందని అన్నారు దేశం కోసం ప్రాణాలు అర్పించిన గొప్ప నాయకుడని అన్నారు కంప్యూటర్ యుగాన్ని తెచ్చింది కూడా ఇందిరాగాంధీ అని గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వలబోజు వెంకటేశ్వర్ తొర్రూర్ వ్యవసాయ మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ జిలకర యాలాద్రి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కుమ్మరి కుంట్ల మౌనేందర్ పట్టణ అధ్యక్షులు రత్నపురం యాకయ్య మాజీ ఎంపీటీసీ మంగి మల్లయ్య గుగులోతు రవి వర్రె అశోక్ ఇసంపల్లి వెంకటేష్ పయ్యావుల బిక్షం గుగులోతు లాల్ సింగ్ బొల్లెపల్లి సతీష్ ఇస్లావత్ శంకర్ గూగులోతు బిక్షం నాయక్ గూగుల్ చంద్రు నాయక్ మద్దెల సమ్మయ్య ఆకుల నరసయ్య మామిడాల లోకేష్ డాక్టర్ ఆవుల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ఇనుగుర్తి:

మండల కేంద్రంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 80వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పార్టీ కార్యాలయంలో రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కురెళ్ళి సతీష్ మాట్లాడుతూ రాజీవ్ గాంధీ ప్రధానిగా ఉన్నప్పుడు పేదరిక నిర్మూలన, కమ్యూనికేషన్, టెక్నాలజీ రంగాలకు గట్టి పునాదులు వేశారని గుర్తు చేశారు. . కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్ బైరు అశోక్ గౌడ్, టౌన్ అధ్యక్షుడు గంజి రాజేందర్ రెడ్డి, ముదిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, బానోత్ బాల్ కిషన్, బానోత్ వీరన్న, దేవులపల్లి వెంకన్న, రామన్న రెడ్డి, సలీం పాషా, బండి వెంకన్న,కలేరు శివాజీ, కుంచాల రమేష్, నాగేళ్లి సుధీర్, కొట్టం చరణ్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

నెల్లికుదురు:

స్వర్గీయ రాజీవ్ గాంధీ 80 జయంతి వేడుకను ఘనంగా నిర్వహించినట్లు కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కాసం లక్ష్మారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు బాలాజీ నాయక్ కాంగ్రెస్ పార్టీ స్టేట్ కోఆర్డినేటర్ పెరుమాండ్ల గుట్టయ్య గౌడ్ తెలిపారు మండల కేంద్రంలోని రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి కార్యక్రమాన్ని మంగళవారం కార్యకర్తలతో కలిసి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు దాసరి ప్రకాష్, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శిమద్ది రాజేష్, మాజీ సర్పంచ్ నరేష్, ప్రకాష్, అశోక్ సాయి, లచ్చిరాం తదితరులు పాల్గొన్నారు.

కేసముద్రం రూరల్:

కసముద్రం మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గాంధీ సెంటర్లో దివంగత నేత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళుల ర్పించారు. ఈకార్యక్రమంలో పిసిసి సభ్యులు దశ్రు నాయక్, పట్టణ అధ్యక్షులు రావుల మురళి, బండారు దయాకర్,యూత్ కాంగ్రెస్ నియోజవర్గ ఉపాధ్యక్షులు అల్లం గణేష్,మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు ఎండి రఫీ ఖాన్, ఎండి అయుబ్ ఖాన్, వేముల శ్రీనివాస్ రెడ్డి,ఎండీ తాజ్ఒద్దీన్, గ్రామ పార్టీ అధ్యక్షుడు పోలేపల్లి వెంకట్ రెడ్డి, ఎండి రషీద్ ఖాన్, ఎండి నవాజ్, కమల్, చెడు పెళ్లి ఎలేందర్,బనిశెట్టి వెంకటేష్, కనుకుల రాంబాబు, రామచందర్, బోడ విక్కి, ఎండీ నయీమ్, పిల్లి రమేష్, గొట్టం రమేష్,మహేష్, ఎండీ నూరోద్దీన్, ముజ్జు, సమీర్, హరికష్ణ, అరుణ్, అభి, సముద్రాల మహేష్,కళాధర్, పవన్, విష్ణు, రఫీ, తదితరులు పాల్గొన్నారు...



పివైయల్ రాష్ట్ర శిక్షణ తరగతులను జయప్రదం చేయాలి

నవతెలంగాణ-గార్ల:

ఈ నెల 22,23 తేదీ లలో మండల కేంద్రంలో నిర్వహించనున్న పివైఎల్ రాష్ట్ర రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలనిప్రగతిశీల యువజన సంఘం(పివైయల్) రాష్ట్ర కమిటీ సభ్యులు సిహెచ్ గణేష్ పిలుపునిచ్చారు.పివైఎల్ రాజకీయ శిక్షణ తరగతులను విజయవంతం చేయాలని కోరుతూ మండల కేంద్రం లో మంగళవారం నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో గణేష్ మాట్లాడుతూ యువ తరం నేడు ఎదుర్కొంటున్న నిరుద్యోగ, ఉపాధి మార్గం తదితర సమస్యల పరిష్కారం కోసం యువతరం అధ్యయనం, చైతన్యం కావడం కోసం ఈ రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ సమావేశంలో నాయకులు మనోహర్,ఉపేందర్ తదితరులు ఉన్నారు.

ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

నవతెలంగాణ-గార్ల:

భారత మాజీ ప్రధాని,దివంగత నేత రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు ధనియాకుల రామారావు ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక నెహ్రూ సెంటర్‌లో రాజీవ్ గాంధీ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈకార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మమతా బెనర్జీ రాజీనామా చేయాలి

నవతెలంగాణ-మహబూబాబాద్



వైద్య విద్యార్థిని పై అత్యాచారం హత్యకు బాధ్యత వహిస్తూ పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ రాజీనామా చేయాలని కళాశాల ప్రిన్సిపాల్ సందీప్ గోష్ హత్య కేసు నమోదు చేయాలని గిరిజన సామాజిక చైతన్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు గుగులోతు కిషన్ నాయక్ డిమాండ్ చేశారు వైద్య విద్యార్థిని హత్యకు నిరసనగా మంగళవారం మానుకోటలో అంబేద్కర్ సెంటర్లో నిరసన వ్యక్తం చేసి మాట్లాడారు కేసును తప్పుదోవ పట్టించేందుకు ప్రభుత్వ ప్రయత్నాలు చేస్తుందని అన్నారు ఘటన జరిగి వారం నూరు దాటుతున్న నిందితులను గుర్తించకపోవడం శోచనీయమన్నారు మౌనిత హత్యకు బాధితులైన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు దుద్దెల రామ్మూర్తి గుగ్గిళ్ళ బీరయ్య గుగులోకి బీమా న్యాయవాది మోహన్ నాయక్ మహేందర్ బిక్షపతి బీమా మంగీలాల్ వెంకన్న ఖాదర్బాషా నేతాజీ శ్రీనివాస్ రెడ్డి వెంకన్న పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-పెద్దవంగర:



మండలంలోని రెడ్డికుంట తండాకు చెందిన బానోత్ రంగమ్మ (78) వద్ధాప్యం తో మంగళవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య పార్టీ నాయకులతో కలిసి మృతురాలి పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. కార్యకర్తల కుటుంబాలకు అన్ని విధాల అండగా ఉంటామని చెప్పారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి శ్రీరామ్ సంజయ్, సీనియర్ నాయకులు శ్రీరామ్ సుధీర్, నాయకులు పసులేటి వెంకట్రామయ్య, ఆంగోత్ సిత్య నాయక్, బానోత్ సోమన్న నాయక్, రెడ్డబోయిన గంగాధర్, మాజీ సర్పంచ్ దంతాలపల్లి సాయిలు, గిరగాని రవి, బానోత్ రాకేష్ తదితరులు ఉన్నారు.

వరకట్నం కేసులో ఆరుగురికి 3 సంవత్సరాలు జైలు శిక్ష జరిమానా

నవతెలంగాణ - మరిపెడ

వరకట్నం కేసులో ఆరుగురికి మూడు సంవత్సరాలు జైలు శిక్షతో పాటు జరిమానా విధించినట్లు మరిపెడ ఎస్సై బొలగాని సతీష్ గౌడ్ తెలిపారు. మంగళవారం ఆయన తెలిపిన వివరాల ప్రకారం..భూపాలపల్లి గ్రామానికి చెందిన మల్లెల రాజశేఖర్, తన తల్లి, తండ్రి ,అన్నచెల్లి, బావలకుతొర్రూరు జూనియర్ సివిల్ జడ్జి మట్ట సరిత 3 సంవత్సరములు జైలు శిక్షతో పాటు జరిమానా విధించారని మరిపెడ ఎస్సై బొలగాని సతీష్ గౌడ్ తెలిపినారు.2022వ సంవత్సరంలో సీతారాంపురంకు చెందిన ప్రవళికకు భూపాలపల్లికి చెందిన మల్లేరు రాజశేఖర్ తో వివాహం జరిగింది అనంతరం అదనపు కట్నం తీసుకు రమ్మని కుటుంబమంతా వేదించగా 2022లో మల్లెల ప్రవళిక అట్టి విషయంపై మరిపెడ పోలీస్ స్టేషన్ లో దరఖాస్తు ఇవ్వగా అప్పటి ఎస్సై ఆర్ భిక్షపతి కేసు నమోదు చేశారు. కేసు విచారణ అనంతరం కోర్ట్ లో చార్జ్ షీట్ దాఖలు చేశారు, కోర్ట్ లో సాక్ష్యాదారాలను ప్రవేశపెట్టగా పబ్లిక్ ప్రాసిక్యూటర్ డీ గణేష్ ,ఆనంద్ , స్వప్నలు వాదించారు. ఈ కేసు పూర్వాపరాలు పరిశీలించిన తొర్రూరు జూనియర్ సివిల్ జడ్జి మట్ట సరిత మల్లెల రాజశేఖర్, అతని కుటుంబ సభ్యులకుమూడు సంవత్సరములు జైలు శిక్షతో పాటు ఒక్కొక్కరికి 10,000 జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారని ఎస్సై తెలిపారు. కోర్ట్ కానిస్టేబుల్ రామ్ నారాయణ ను తొర్రూరు డీఎస్పీ సురేష్, సీఐ రాజు కుమార్ గౌడ్, ఎస్ఐ బి సతీష్ అభినందించారు.

దొంగతనం కేసులో ఒకరికి 3 సంవత్సరాలు జైలు శిక్ష

మంగోలి గూడెం గ్రామానికి చెందిన బానోతు బాలాజీ తండ్రి హచ్య కు తొర్రూరు జూనియర్ సివిల్ జడ్జి మట్ట సరిత 3 సంవత్సరములు జైలు శిక్షతో పాటు జరిమానా విధించారని మరిపెడ ఎస్సై బోలగాని సతీష్ గౌడ్ తెలిపినారు. మంగళవారం ఆయన తెలిపిన వివరాల ప్రకారం 2014వ సంవత్సరంలో మంగోళి గూడెంకు చెందిన పెళ్లి నారాయణ తండ్రి శంకరయ్య తన ఇంటికి తాళం వేసి బంధువుల ఇంటికి వెళ్లగా ఇంట్లో ఎవరు లేని సమయంలో తాళం పగలగొట్టి ఇంట్లో ఉన్న బంగారు ఆభరణాలు 60 వేలు డబ్బు దొంగిలించగా ఎవరో దొంగిలించారని అట్టి విషయంపై మరిపెడ పోలీస్ స్టేషన్ లో దరఖాస్తు ఇవ్వగా అప్పటి సీఐ కరుణ సాగర్ రెడ్డి కేసు నమోదు చేశారు. కేసు విచారణ అనంతరం కోర్ట్ లో చార్జ్ షీట్ దాఖలు చేశారు, కోర్ట్ లో సాక్ష్యాదారాలను ప్రవేశపెట్టగా పబ్లిక్ ప్రాసిక్యూటర్ డీ గణేష్ ఆనంద్ ,స్వప్న లు వాదించారు. ఈ కేసు పూర్వాపరాలు పరిశీలించిన తొర్రూరు జూనియర్ సివిల్ జడ్జి మట్ట సరిత బానోతు బాలాజీ కిమూడు సంవత్సరములు జైలు శిక్షతో పాటు 1000 జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు. కాగ కోర్ట్ కానిస్టేబుల్ రామ్ నారాయణ ను తొర్రూరు డీఎస్పీ సురేష్, సీఐ రాజు కుమార్ గౌడ్, ఎస్ఐ బి సతీష్ ను అభినందించారు.

అంతర్ జిల్లా దొంగల ముఠా అరెస్ట్



నవతెలంగాణ-మహబూబాబాద్

డోర్నకల్ సీఐ ఎస్ఐ ఆదేశాల మేరకు సిబ్బంది సైదులు , సూర్యనారాయణ లతో మంగళవారం ఉదయం బాబు జగజీవన్ రాం బొమ్మ వద్ద వాహనాల తనిఖీ చేస్తుండగా ఒక అశోక్ లేలాండ్ ట్రాలీ వాహనం పోలీసు వారిని చూసి పారిపోవడానికి ప్రయత్నించగా పోలీసులు వారిని పట్టుకుని విచారించగా వారి యొక్క వాహనంలో రెండు మోటార్లు రెండు స్కూటీలు కలిగి ఉన్నట్లు తెలిపారు తదుపరి విచారణలో వారు గత నాలుగు నెలల నుండి వివిధ ప్రాంతాలలో కరెంట్ మోటార్ లు, ఇనుప వస్తువులు దొంగతనాలు చేస్తున్నట్లు తెలుపగా పోలీసు వారు వారి వద్ద నుండి ముందుగా 2 మోటర్ లు,2 స్కూటీ బైక్ లు,అశోక్ లెలాండ్ ట్రాలీ ,70000 /-నగదు ను స్వాదినపర్చుకుని తర్వాత నిందితుడు తేజవత్ జవహర్లాల్ ఇంటి వద్ద ఇంటివద్ద 17 మోటార్ల మొత్తం 19 మోటార్ లో స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు

నిందితుల వివరాలు..

వీరబోయిన ముత్యాలు కొట్టే గణేష్ తేజావత్ సదర్ లాల్. మొగిలి నాగరాజు ఇస్లావత్ సిద్ధూ రవి, తేజావత్ జోహార్ లాల్ ఉన్నారు వీరి లో మొగిలి నాగరాజు పై ఖమ్మం 3 టౌన్ పిఎస్ లో కేసు నమోదైనది, తేజవత్ సోదరులాల్ పై కొనిజర్ల పిఎస్ లో కేసు నమోదు ఉన్నది, వీరబోయిన ముత్యాలు పై ఖమ్మం రూరల్ పిఎస్ లో ఒక కేసు నమోదు అయినది అని తెలిపారు ఫెరారీలో మరో ఇద్దరూ శ్రీను, శివ ఉన్నట్టు తెలిపారు. పైన తెలుపబడిన నిందితులు సులువుగా డబ్బులు సంపాదించిన ఉద్దేశంతో ఒక గ్యాంగ్ గా తయారై గత 4 నెలల నుండి మెహబూబాబాద్ జిల్లాతో పాటు ఖమ్మం జిల్లా నందు మొత్తం 19 మోటర్లు దొంగలించినారు అన్నారు మరియు టన్నున్నర ఐరన్ రాడ్లను కూడాదొంగతనం చేసినారు అన్నారు. ప్రధాన నిందితురాలు ముత్యాలు మోటారు దొంగతనం చేయాలని తన స్నేహితురాలైన నాగలక్ష్మి యొక్క అశోక్ లేలాండ్ ట్రాలీ వెహికల్ ను కిరాయికి తీసుకొని పైన నిందితులతో కలిసి మొత్తం 19 మోటార్లను దొంగలించినారు అన్నారు అటు మోటార్లనుఖమ్మం పువ్వాడ ఉదయ్ నగర్ కాలనీలో నివాసం ఉంటున్న తేజవత జవహర్లాల్ ఇంటి వద్ద దాచి ఉంచి, 10 రోజుల క్రితం దొంగలిన్నిన మోటర్లను ఆరోజు ఎవరో వెంటపడుతున్నట్లు అనిపించి డోర్నకల్ మండలం లోని సమ్మక్క సారక్క దేవాలయం పక్కన చెట్ల కుదరలో దాచిపెట్టి ఈరోజు వాటిని తీసుకొని వెళ్ళుటకు రాగా పోలీసులు పట్టుకున్నట్లు తెలిపారు.

లారీ డ్రైవర్ కు రెండు సంవత్సరాలు జైలు శిక్ష రూ.పదివేల జరిమానా

నవతెలంగాణ-తొర్రూరు/తొర్రూర్‌రూరల్

ఆటోని డీ కొట్టి నలుగురి మరణానికి కారణమైన లారీ డ్రైవర్ కు రెండు సంవత్సరాల జైలు శిక్ష మరియు పదివేల రూపాయల జరిమాన విధిస్తూ తొర్రూరు జూనియర్ సివిల్ జడ్జి మట్టా సరిత మంగళవారం తీర్పునిచ్చారు. కందుల. గోదావరిఖని ప్రశాంతి నగర్ కు చెందిన కందుల రమేష్ రమేష్ (49) అను అతనికి తొర్రూర్ జూనియర్ సివిల్ జడ్జి మట్ట.సరిత రెండు సంవత్సరాల జైలు శిక్ష మరియు 10 వేల రూపాయల జారిమానా విధిస్తూ తీర్పునిచ్చారు. తొర్రూరు ఎస్సై జి.ఉపేందర్ తెలిపిన వివరాల ప్రకారం 2013 సంవత్సరంలో మాటేడు మెయిన్ రోడ్డు పోలేపల్లి క్రాస్ రోడ్డు వద్ద అతి వేగంగా లారీ నడిపిస్తూ ఆటోని ఢీకొట్టగా ఆటోలో ప్రయాణిస్తున్న ప్రయాణికులలో నలుగురు అక్కడికక్కడే మరణించగా మరి కొంతమందికి తీవ్ర గాయాల పాలయ్యారు అని తెలిపారు. సదరు లారీ డ్రైవర్ పై బ్రాహ్మణ కొత్తపల్లి చెందిన నలమాస మహేష్ దరఖాస్తు ఇవ్వగా అప్పటి ఎస్ఐ సిహెచ్ .కర్ణాకర్ రావు మరియు ఆర్. వెంకటేశ్వర్లు కేసు నమోదు చేశారని తెలిపారు. అప్పటి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్ రాజు కేసు దర్యాప్తు చేసే కోర్టులో చార్జ్షీట్ ఫైల్ చేశారని, కోర్టు కేసు విచారణ సమయంలో సాక్షులను ప్రవేశపెట్టగా పబ్లిక్ ప్రాసిక్యూటర్ డి .గణేష్ ఆనంద్ కేసు వాదించారని, కేసు పూర్వపరాలను పరిశీలించిన తొర్రూర్ జూనియర్ సివిల్ జడ్జి మట్ట సరిత సదరు లారీ డ్రైవర్ కు రెండు సంవత్సరాల జైలు శిక్ష మరియు 10 వేల రూపాయల జారిమానా విధిస్తూ ఇచ్చినట్లు ఎస్సై జి ఉపేందర్ తెలిపారు. కోర్టులో సాక్షాదారాలను సకాలంలో ప్రవేశపెట్టిన కోర్ట్ కానిస్టేబుల్ జెల్ల.సతీష్ ను తొర్రూర్ డిఎస్పి సురేష్, సర్కిల్ ఇన్స్పెక్టర్ కే .జగదీష్, ఎస్సై జీ. ఉపేందర్ అభినందించారు.